సంపుటము II
నెం. 3

22 జనవరి, 1990,
సోమవారం,
(శక. సం. 1911,
మాఘం-2)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక

| | | | పేజీ. నెం. |
|---|---|---|---|
| | ప్రకటనలు: | | |
| | (1) జనవరి 22, 23 తేదీలలో ప్రశ్నోత్తరాలు తాత్కాలికంగా నిలిపి వేయుట గురించి. | .. | 251 |
| | (2) సభా కార్యక్రమ సలహా సమితి నిర్ణయాలు. | .. | 251 |
| | (3) 'డెమొక్రటిక్ పీపుల్స్ ఫ్రంట్'గా ఇండిపెండెంట్ సభ్యులు ఏర్పడుట గురించి. | .. | 251 |
| 2. | సంతాప ప్రతిపాదనలు: | | |
| | (1) శాసనసభ మాజీసభ్యులు శ్రీ పి. తిమ్మారెడ్డి మృతిపట్ల సంతాపము. | .. | 252 |
| | (2) శాసనసభ మాజీసభ్యులు శ్రీ కమ్మిలి అప్పారావు మృతిపట్ల సంతాపము. | .. | 253 |
| 3. | సభా కార్యక్రమము | .. | 253 |
| 4. | రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: | | |
| | (1) రాష్ట్రంలో విద్యుత్ కోతను గురించి. | .. | 259 |

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే శాసనసభ ముద్రణాలయమును, హైదరాబాదునందు ముద్రించబడినది, 1991.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ పి. రామచంద్రా రెడ్డి |
| ఉపసభాపతి | : | శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల వర్గ పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీమతి ఎస్. ఉమాదేవి వెంకటస్వామిరెడ్డి |
| | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| | : | శ్రీ కె. కళావెంకటరావు |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ జి. యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| ఉపకార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : | శ్రీ ఎ.వి.కె.ఎల్.ఎన్.వి. రాఘవ శర్మ |
| | : | శ్రీ [illegible] తి. భాస్కరరావు |
| | : | శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : | శ్రీ బి.వి. రామారావు |
| | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |

పేజి నెం.

(2) జిల్లా ఎంపిక సంఘాలచే ఉపాధ్యాయుల ఎంపికను గూర్చి. .. 277

(3) రాష్ట్రంలో విద్యుత్ కోతను గురించి. .. 278

5. సభా కార్యక్రమము .. 285

6. రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:

రాష్ట్రంలో విద్యుత్ కోతను గురించి. .. 285

7. సభా సమక్షములో వుంచిన పత్రములు .. 286

8. రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:

రాష్ట్రంలో విద్యుత్ కోతను గురించి. .. 286

9. ప్రభుత్వ తీర్మానము

"పార్లమెంటు సభ్యులు ఆమోదించిన రూపములో 1989, రాజ్యాంగ (అరవై రెండవ సవరణ) బిల్లు ద్వారా చేయతలపెట్టినట్లు, రాజ్యాంగంలోని 368వ పరిచ్ఛేదపు (2) ఖండపు ప్రతిబంధంలోని (డి) ఖండపు పరిధిలోకి వచ్చు, భారత రాజ్యాంగమునకు సవరణను ఈ సభ ధృవీకరిస్తున్నది." .. 288

– (ఆమోదించబడినది)

(తరువాయి 4వ పేరులో)

పేజి·నెం·

౧౦· చట్టబద్ధ తీర్మానము:

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన పరిషత్తును .. 302
ఏర్పాటు చేయాలని, భారత రాజ్యాంగపు
169 పరిచ్ఛేద మండలి 1వ ఖండం క్రింద
అవసరమైన శాసనాన్ని చేయాలని తద్వారా
శాసన నిర్దేశాలకు పార్లమెంటు అవసరమని
భావించినట్టి అనుబంధ పరిణామ, పర్యవసాన
నిర్దేశాల అమలుకు వీలు కల్పిస్తూ రాజ్యాంగానికి
అవసరమైన సవరణను చేయాలని ఈ శాసనసభ
తీర్మానిస్తున్నది"

– (ఆమోదించబడినది)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

తొమ్మిదవ శాసనసభ

(మొదటి సమావేశము : ఏడవ రోజు)

---

సోమవారము, జనవరి 22, 1990

---

(సభ ఉదయం 9-00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రకటనలు.

(1) జనవరి 22, 23 తేదీలలో ప్రశ్నోత్తరాలు తాత్కాలికముగా నిలిపి వేయుట గురించి.

Mr. Speaker:- I am to announce to the House that since the time available to the Government for furnishing answers to the questions have not yet been elapsed still, I am suspending the question hour on 22nd and 23rd January, 1990.

(2) సభా కార్యక్రమ సలహా సమితి నిర్ణయములు.

Mr. Speaker:- I am to announce to the House that the Business Advisory Committee at its meeting held on 20th January, 1990 has taken the following decisions regarding transaction of Business in the House on 22nd and 23rd January, 1990.

| | | |
|---|---|---|
| 22-1-1990 (Monday) | 1. | Government Resolution ratifying the Constitution (Sixty-Second Amendment) Bill, 1989. |
| | 2. | Statutory Resolution for creation of Andhra Pradesh Legislative Council. |
| | 3. | Discussion on the White Paper on the Economy and Finances of the State of Andhra Pradesh. |
| 23-1-1990 (Tuesday) | | Continuation of discussion on the White Paper on the Economy and Finances of the State of Andhra Pradesh. |

(3) 'డెమొక్రటిక్ పీపుల్స్ ఫ్రంట్'గా ఇండిపెండెంట్ సభ్యులు ఏర్పడుట గురించి.

re: Forming of Independent Members into a Group called Democratic People's Front.

---

* An asterisk before the name indicates confirmation by the Member.



J. No. 30-1

Mr. Speaker:- I am to announce to the House that I have received a communication from the following ten Independent Members informing that they have formed into a Group called Democratic Peoples' Front to function in the House.

| | | |
|---|---|---|
| 1. | Sri V. Jagapathi Rao | CONVENOR |
| 2. | Sri J.K. Reddy | Floor Leader |
| 3. | Sri M. Narasimhulu | Deputy Leader |
| 4. | Sri K. Yerrannaidu | Deputy Leader |
| 5. | Sri C.K. Jayachandra Reddy | Deputy Leader |
| 6. | Sri K. Sai Reddy | |
| 7. | Sri G. Shyam Sundar Sivaji | |
| 8. | Sri. J. Ratnakar Rao | |
| 9. | Sri P. Purushotham Rao | |
| 10. | Sri K. Prabhakar Reddy | |

I treat them as a group to function is this House in view of the precedents earlier in the House but not as a political party.

## సంతాప ప్రతిపాదనలు.

### (1) శాసన సభ మాజీ శాసన సభ్యులు శ్రీ పి. తిమ్మారెడ్డి మృతిపట్ల సంతాపము

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ .పి. తిమ్మారెడ్డిగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, రైతు జన భాంధవుడు రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు శ్రీ టంగుటూరి ప్రకాశం, శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ కాసుల బ్రహ్మానందరెడ్డిగార్ల మంత్రి వర్గాలలో వ్యవసాయ మంత్రిగా పని చేశారు. ఈయన రైతుల సమస్యల పరిష్కారానికి జీవితాంతం కృషి చేశారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 25 నెలలపాటు జైలులో ఉన్నారు. ఈయన కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారు. ఈయన 1952-లో మొట్టమొదటిసారి పీలేరు నియోజకవర్గం నుండి తరువాత 1955, 64 మరియు 67 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో వాయిల్పాడు నియోజకవర్గం నుండి శాసన సభకు ఎన్నికయినారు. వీరు కొంతకాలంగా అస్వస్థులుగా ఉండి [illegible] 12వ తేదీన [illegible]నారు. వీరి వయస్సు 75 సంవత్సరములు.

(2) శాసన సభా మాజీ సభ్యులు శ్రీ కమ్మెలి అప్పారావు మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ కమ్మిలి అప్పారావుగారి మరణం పట్ల ఈ సభ వారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు."

శ్రీ కమ్మిలి అప్పారావుగారు కైకలూరు శాసన సభ నియోజకవర్గం నుండి 1955 మరియు 1962 లలో జరిగిన ఎన్నికలలో శాసన సభ్యుడిగా ఎన్నికయారు. ఆయన శాసన పరిషత్ సభ్యుడుగా కూడా వున్నారు. ఆయన మృదు స్వభావులు, సహృదయులు. ఆయన జనవరి 16వ తేదీన మరణించారు.

వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిముషములు లేచినిలబడి మౌనము పాటించినది)

## సభాకార్యక్రమము

శ్రీ కె. విద్యాదరరావు (చింతలపూడి):- అధ్యక్షా, ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు శాసన సభాసమావేశాలు జరిగే సమయంలో శాసన సభ బయట పాలసీ నిర్ణయాలు, నిన్న రాయలసీమ శాసన సభ్యులతో సమావేశమైనప్పుడు ప్రకటించారు -----

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీసు ఇచ్చినారు. నేను పరిశీలించి నా నిర్ణయం చెబుతాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలి (సుజాతానగర్):- అధ్యక్షా, మన అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు మళ్ళీ తిరిగి రీజనల్ కమిటీలను పునరుద్ధరిస్తామని బయట ప్రకటనలు చేశారు. ముఖ్యమంత్రిగారు ఇటువంటివి ముందుగా సభలో ప్రకటించ కుండా.....

మిస్టర్ స్పీకర్:- దీనికి సంబంధించి నాకు నోటీసు వచ్చినది, ఇప్పుడు నా దృష్టికి తెచ్చినారు కాబట్టి నేను వాటిని పరిశీలించి నా నిర్ణయం ప్రకటిస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా, శాసన సభ సమావేశాలలో ఉన్నప్పుడు ఇటువంటి విధాన నిర్ణయాలను బయట చేయడం ఎంతవరకు సబబు? ఇదివరలో ప్రాంతీయ భావాలవల్ల ఎన్నో గందరగోళాలు వస్తే వాటిని శాసన సభ ద్వారా ప్రయత్నాలు చేసి సమైక్యతను కాపాడడం జరిగింది. -----

మిస్టర్ స్పీకర్:- నాకు అన్ని నోటీసులు వచ్చినవి. నా నిర్ణయం 11 గంటలకు చెబుతాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, శాసన సభ నడుస్తున్న కాలంలో ప్రభుత్వానికి చెందిన మంత్రి రోశయ్యగారు ఎల్లారెడ్డిపేటలో గిరిజనులపై

అత్యాచారము జరగనే లేదని స్టేటుమెంటు ఇచ్చినారు. ఒక ప్రక్కన తమ ప్రభుత్వానికి చెందిన అధికారులే 376 క్రింద కేసులు నమోదు చేసుకుంటున్నారు. అటువంటప్పుడు.....

మిస్టర్ స్పీకర్ – మీరు నోటీసు ఇవ్వండి పరిశీలిస్తాను.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:– మీకు వైడ్ పవర్స్ ఉన్నాయి. దీనినే మీరు నోటీసుగా భావించవచ్చు. మీకు చాల పవర్సు ఉన్నాయి

మిస్టర్ స్పీకర్:– నేను పరిశీలిస్తాను

(అంతరాయము)

౧౦ శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):– గౌరవ సభ్యులు విద్యాసాగరరావుగారు చెప్పినట్లు, పోలీసువాళ్ళు కేసు రిజిష్టర్ చేసి దర్యాప్తులో వున్నప్పుడు...

మిస్టర్ స్పీకర్:– ఆ డిటెయిల్స్‌లోకి పోకండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:– కేసు దర్యాప్తులో వున్నప్పుడు అదేమీ జరగలేదని మంత్రిగారు చెపితే ఇన్‌డైరెక్ట్‌గా పోలీసువాళ్ళను కేస్ క్లోజ్ చేయమని చెప్పినట్లుగా వుంటుంది. అది చాలా సీరియస్ విషయం. ప్రభుత్వంలో వుండే బాధ్యతాయుతమైన మనిషి అట్లా చెప్పడం సమంజసం కాదు న్యాయం, అన్యాయం గురించి విచారణ అక్కరలేకుండా కేస్ క్లోజ్ చేయమని ఇన్‌డైరెక్ట్‌గా పోలీసువారికి చెప్పినట్లు అవుతుంది.

మిస్టర్ స్పీకర్:– తాము చెపుతున్నది కేవలం పేపర్ స్టేట్‌మెంట్ ఆధారంగానే అవుతే దానిని వేరిఫై చేయవలసివుంటుంది. దానిని వేరిఫై చేసి అలా అన్నారో లేదో చెపుతాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అలా అనకపోతే అనలేదని మంత్రిగారు చెప్పవచ్చుకదా?

మిస్టర్ స్పీకర్:– మనకు ఉపయోగం ఎప్పుడు అవుతుంది అంటే ఒక సబ్జక్టును రెయిజ్ చేసిన తరువాత కొంత సమయం ఇస్తే వారినుండి సరైన సమాధానం రాబట్టు కోవచ్చు. అప్పుడే ఉపయోగం. ఇప్పటికిప్పుడే చెప్పమంటే సరైన సమాధానం రాదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– మంత్రిగారు ఇక్కడే వున్నారు కాబట్టి వారు అలా అన్నారో లేదో చాలా సులువుగా చెప్పవచ్చుకదా.

మిస్టర్ స్పీకర్:– మీరు సభ దృష్టికి తెచ్చారు. అది చూడబడుతుంది.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, మేము గత రెండు, మూడు రోజులుగా పత్రికలలో చూస్తున్నాం. మీరు ఇచ్చిన ప్రకటన కూడా చూశాం. ఇదివరకు ఈ శాసన సభ తీసుకొన్న నిర్ణయం మీద మళ్లీ సుప్రీం కోర్టువారు మాజీ స్పీకర్‌గారికి నోటీసు ఇవ్వడం [illegible]రింది. దాని తరువాత మీ ప్రకటన ఏమిటంటే నోటీసు వచ్చిన తరువాత పరిశీలిస్తామని. అసలు శాసన సభలో ఒక నిర్ణయం తీసుకొన్న తరువాత, శాసన సభకు

వున్న అధికారాన్ని సుప్రీం కోర్టు అతిక్రమించడం మంచిది కాదని ఇక్కడ పెడితే మళ్ళీ సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని మాజీ స్పీకర్‌గారికి నోటీసు ఇవ్వడం అనేది ఈ హౌస్‌నే కించపరచడం అవుతుంది.

మిస్టర్ స్పీకర్:– అది నా నోటీసుకు రాలేదు, కేవలం పత్రికలో మాత్రం చూశాను. I will look into it. We have taken cognigence of it.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాదు):– అధ్యక్షా, ఇక్కడ సీటింగ్ అరేంజ్‌మెంట్స్ అల్ఫాబెటికల్ ఆర్డర్‌లో వున్నాయా లేక మాజీ మంత్రుల సీనియారిటీ ప్రకారం వుందో అర్థం కావడంలేదు. అల్ఫాబెటికల్ సిస్టంను బట్టి చూసినా నాకు ఇక్కడ సీటు ఎలా వచ్చిందో తెలియడంలేదు. అందులోకూడా పొరపాటు కనపడుతున్నది.

మిస్టర్ స్పీకర్:– బ్రిటిష్ పార్లమెంట్ పద్ధతి, మన పార్లమెంట్ పద్ధతి చూస్తే సీనియారిటీ ప్రకారం సీట్ ఎడ్జస్ట్‌మెంట్ వుంది. గతంలో ఎక్స్–మినిస్టర్లను వెనక సీట్లో కూర్చుండబెట్టేవారు. ఇప్పుడేమో సీనియారిటీ ఇన్ ది హౌజ్ ప్రకారం పెట్టాము. మళ్ళీ అందులో కాంపిటేషన్ వుంటే–5 ఏళ్ళు చేసినవారు ముగ్గురు వుంటే వాళ్ళను మళ్ళీ అల్ఫాబెటికల్‌గా డివైడ్ చేశాము. ఈ పద్ధతిలో ఏమైనా డీవియేషన్ వుంటే కరెక్టు చేస్తాము. కాని పాలసీ ఏమిటంటే సీనియారిటీ ప్రకారం వుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– నేను మూడుసార్లు అసెంబ్లీ మెంబర్‌గా ఎలక్టు అయ్యాను, మినిస్టరుగా కూడా వున్నాను.

మిస్టర్ స్పీకర్:– పొరపాటు వుంటే రెక్టిఫై చేస్తాము. కాని పాలసీ ఏమిటంటే హౌజ్‌లో సీనియారిటీ ప్రకారం సీట్లు కేటాయింపు చేశాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– మీరు ఒక పాలసీ ప్రకారం చేసినా అందులో కూడా పొరపాటు కనపడుతోంది.

మిస్టర్ స్పీకర్:– ఇంగ్లండ్ పార్లమెంటులో మరియు లోక్‌సభలో సీనియారిటీ ప్రకారం అరేంజ్‌మెంట్ వుంది. నేను తెప్పించుకొని చదివాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– ఇక మరొక విషయం ఏమిటంటే 1986 లో సంజీవరెడ్డి నగర్ పోలీస్ స్టేషన్ లాకప్ డెత్ జరిగితే దానిపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేశారు. ఎంక్వయిరీ కమిషన్ రిపోర్టు కూడా వచ్చింది.

మిస్టర్ స్పీకర్:– రిపోర్టు రెడీ అవుతే మీరు ఒక నోటీస్ ఇస్తే దానిని టేబుల్‌పై పెట్టిస్తాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– రిపోర్టు టేబుల్‌పై పెట్టారు. కాని వారిపై ప్రభుత్వం చర్య తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్.- మీరు ఒక నోటీసు ఇస్తే బాగుంటుంది. దాన్ని మేము వ్రాస్తాం.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):- అధ్యక్షా, మన రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన ముఖ్యమైన విషయం చెపుతాను. ఇరిగేషన్ శాఖ ఇంజనీర్-ఇన్-ఛీఫ్‌గారు 15-8-1988న ఒక ఉత్తరం వ్రాశారు. ఆ లెటర్ నెంబర్ ఆర్.సి.డబ్ల్యు.ఆర్/48/88. అందులో ఏమి వ్రాశారంటే రాజారావుగారి కమిటీ దాదాపు 244 టి.ఎం.సి. ల సర్‌ప్లస్ వాటర్ వుందని చెప్పింది...

మిస్టర్ స్పీకర్:- ఈ విషయమై చర్చించడానికి మీరు నోటీసు ఇవ్వండి. ఇది 'జీరో అవర్' కాదు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- 'జీరో అవర్' లేదు కాని తమరు దయతో పర్మిషన్ ఇచ్చారు, ఒక్క నిమిషం వినండి. ఆ లెటర్‌లో వారు ఏమి అడిగారంటే-

Copy of Lr.No. 4833/84.
Subject......

మిస్టర్ స్పీకర్:- అది చదువుతుంటే ఎట్లా?

Please give a notice. When there is no Zero Hour, how it comes here?

Please resume your seat. It is a point to be raised in the Zero Hour. Please give a proper notice. Please co-operate with me.

---

శ్రీ యం. రఘుమారెడ్డి (నల్లగొండ):- అధ్యక్షా, నిన్న వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ సమస్యలను చర్చించడానికి ఒక మీటింగ్ జరిగింది. ఆ మీటింగ్‌లో ఏమి నిర్ణయాలు తీసుకొన్నారు? ఒక్క రాయలసీమ అభివృద్ధికొరకేనా లేక అన్ని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కొరకు ఈ ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తోందా తెలుసుకోదలచుకున్నాను.

Mr. Speaker:- I have received a notice from your party. I will look into that at 11-00 a.m.

శ్రీ యం. రఘుమారెడ్డి:- ఇక రెండవ విషయం ఏమిటంటే ఎల్లారెడ్డి పేటలో జరిగిన సంఘటన విషయంలో తెలుగుదేశం పార్టీవారు వెళ్ళి వాళ్ళ కాళ్ళు మొక్కి ఈ విధంగా జరిగిందని చెప్పించారని రోశయ్యగారు చెప్పడం జరిగింది.

Mr. Speaker:- Your statement is based on the newspaper statement. Is it not?

శ్రీ యం రఘుమారెడ్డి:- తెలుగుదేశం పార్టీవారు పెళ్లి కాళ్ళు మొక్కి సాక్ష్యులను మార్పించినట్లు మంత్రిగారు చెప్పారు.

Mr. Speaker:- Please give a notice, I will look into that.

(Interruptions)

(Sri K. Vidyadhar Rao, Sri N. Chandrababu Naidu, Sri Gali Muddu Krishnama Naidu, Sri D. Sivarama Raju rose from their seats)

(Interruptions)

శ్రీ యం. రఘుమారెడ్డి:- బాధ్యతగల ఒక మంత్రివర్యులు హైదరాబాదులో కూర్చుని వాస్తవాలు తెలియకుండా తెలుగుదేశం ప్రతినిధులపై ఆరోపణచేశారు.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- (శ్రీ డి. శివరామరాజును ఉద్దేశించి):- కూర్చోండి ఒకేసారి ఇద్దరు మాట్లాడితే రికార్డులోకిపోదు. ఒకరి తరువాత ఒకరు మాట్లాడితే రికార్డులోకి పోతుంది. Please resume your seat. I have asked you to sit down. This is not the way. I have called another Hon'ble Member. Don't threaten me. I will not allow you. There must be some discipline. One of your collegues is on his legs and he has not completed. ఉద్రేకం రోజూ వస్తే లాభంలేదు. ఎన్నడో ఒకసారి వస్తే దాని విలువ వుంటుంది. దయచేసి కోఆపరేట్ చేయండి.

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):- అధ్యక్షా, ప్రభుత్వం అంటే కేవలం నోరు లేని జీవులను బెదరించి పాలనచేసే వ్యవస్థకాదు.

(అధికార పక్ష సభ్యులనుంచి అరుపులు)

Mr. Speaker:- I request the Members to keep silence. Every Member will get his chance to speak.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఇక్కడ వున్న సభ్యులందరికీ ఆడపడుచులు వున్నారు తోబుట్టువులు వున్నారు. ముగ్గురు ఆడపడుచులకు అవమానం జరిగింది అన్న తరువాత, ప్రభుత్వం దాని విషయంలో సి.బి.సి.ఐ.డి ఎంక్వయిరీ వేయడానికి, అక్కడ వున్న అధికారులను ఇంమిడియేటుగా సస్పెండ్ చేయడానికి ఒప్పుకున్న తరువాత, ఒక ప్రముఖమైన మంత్రివర్యులు ఏదో చెప్పారు తెలుగుదేశం పార్టీ గురించి చెప్పారు మాకు దీనిలో ఏమి సంబంధం? తెలుగుదేశం పార్టీ ఎందుకు పెళ్లింపి వారి కాళ్ళు పట్టుకొని వారిచే

తిరుగుబాటు చేయించవలసిన అవసరం ఏమివచ్చింది? ఇలా బాధ్యతారహితంగా మాట్లాడడం రాజకీయాలకే అవమానం, వారి న్యాయకత్వానికి చిన్నతనం అని మనవిచేస్తున్నాను.

20 మిస్టర్ స్పీకర్:- పద్ధతి ప్రకారం నోటీసు ఇవ్వండి? తప్పకుండా సేట్మెంటు ఇప్పిస్తాము.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఎవరికైనా, పేదవారికి నోరు లేనివారికి అవమానం జరిగితే, వారికి విశ్వాసం మనం కల్పించాలి. వారి సమస్యలు తీసుకుంటున్నాము ...

మిస్టర్ స్పీకర్:- పేపర్‌లో స్టేట్‌మెంటు వస్తే అది నిజం కావచ్చు, కాకపోవచ్చు. దానికి క్లారిఫికేషన్ కావాలి. మీరు ఏదైనా నోటీసు ఇస్తే ——

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు సభలో ఉన్నారు క్లారిఫికేషన్ ఇవ్వవచ్చు...

శ్రీ ఎన్.టి రామారావు:- మానభంగం జరిగిందన్న తరువాత కూడా అలా అనడం బాగులేదు. మంత్రివర్యులు ప్రజాస్వామ్యంలో ఉన్నారంటే, అది ప్రజాస్వామ్యానికే సిగ్గు చేటు; దీని విషయంలో వివరణ ఇవ్వాలి.

శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య):- ది ఎస్టాబ్లిష్డ్ ప్రొసీజర్ ఇన్‌దిస్ హౌసు అండ్ ఇన్ అదర్ హౌసు ఇన్‌ది కంట్రీ ఈజ్ వెల్‌నోన్. దేర్ షుడ్ బి నొ గెశ్చర్స్ — మొన్న గెశ్చర్స్ పనికి రావన్నారు. మొన్న నేను చేయి చూపించినందుకు 'నా వంక చేయి చూపించారు అన్నారు' ఇప్పుడు తమరిని అడుగుతున్నాను? గౌరవ ప్రతి పక్ష నాయకులు నావైపు చేయి చూపిస్తూ మాట్లాడడం సబబా అని అడుగుతున్నాను?

శ్రీ ఎన్.టి. రామారావు:- వారే స్టేట్‌మెంట్ ఇచ్చారు ... కాబట్టి, చేయి చూపినా ఒకటే, పేరు చెప్పినా ఒక్కటే...

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కోపరేట్ విత్‌మి ... దేర్ యీజ్ నొ జీరో అవర్ ....... దయచేసి వినండి? .... నోటీసు ఇవ్వండి చూస్తాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, యెల్లారెడ్డిపేటలో జరిగిన ఘటన తీవ్రమైనది — బాధాకరమైనది. ఎవరుఎవరి కాళ్ళుపట్టుకున్నారనేది .....

మిస్టర్ స్పీకర్:- నోటీసు ఇవ్వండి .....

శ్రీ ఎన్ రాఘవరెడ్డి:- నోటీసు ఇచ్చామండి .....

మిస్టర్ స్పీకర్:- నోటీసును చూసి ఆర్డర్స్ పాస్ చేస్తాను

శ్రీ పి. నాగేశ్వరరావు:- విజయవాడలో ఆర్టీసి బస్సులను జాతీయం చేశారు. ఒక డెలిగేషన్ వచ్చింది. 1:7 నిష్పత్తిలో వర్కుమెన్‌ను పెట్టాలని కోరుతున్నారు. ముఖ్య మంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి, సభకు తెలియచేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- నేను చూస్తాను. నన్ను బిజినెస్ చేయనీయకుండా ... ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. దేర్ యీజ్ నొ జీరో అవర్ ... ఐహావ్ గివెన్ ఛాన్స్ టు ఈచ్ పార్టీ లీడర్స్. దేర్ యీజ్ నొ బిజినెస్ గోయింగ్ ఆన్ .....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పేపర్లో వచ్చిన వార్తలను నమ్మవద్దు అంటున్నారు. కాంట్రాడిక్టు చేయలేదు కాబట్టి నమ్ముతున్నాము. ఇట్ యీజ్ ఎ వేరీ సీరియస్ థింగ్. దేర్ ఆర్ ప్రిసిడెంట్స్ ఇన్‌ది హౌసు. మంత్రివర్యులకు డైరెక్టు చేసి సమాధానాలు ఇప్పించినటువంటి సందర్భాలున్నాయి... మీరు ఎన్నోసార్లు ఇప్పించారు. గత అసెంబ్లీలో మంత్రుల వద్ద సమాధానాలు రాబట్టుకున్నారు.

మిస్టర్ స్పీకర్:- నాకు ఏమీ అధికారం లేదు. నార్మల్ బిజినెస్ ప్రక్కకు పెట్టి, అన్‌లిమిటెడ్ క్వశ్చన్ అడగడానికి అవకాశం ఇచ్చే అధికారం నాకు లేదు. కోపరేట్ చేయండి? బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ ప్రోగ్రామ్ ప్రకారం 304 రూలు క్రింద చాలా ఇంపార్టెంటు ఇష్యూస్ ఉన్నాయి. ఇంక మీకు పర్మిషన్ ఇవ్వను - దయచేసి కూర్చోండి ... Suppose if you want to take up another business you better to pass a resolution to set aside the business on Agenda and to take up what you want.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనది...

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- హి వాంటెడ్ టు...

మిస్టర్ స్పీకర్:- ఇట్‌విల్ నాట్ గొ ఆన్ రికార్డు...

## రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు : రాష్ట్రంలో విద్యుత్ కోత గురించి.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, ఒకప్పుడు ఇతర రాష్ట్రాలకు కూడా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయగలిగేటటువంటి పరిస్థితిలో ఉండేవారము. ఈ రోజు భారీ కర్మాగారాలు - హైటెన్షన్ పవర్‌ను వాడుకునే పరిశ్రమలు విద్యుచ్ఛక్తి కోతకు గుర అవుతున్నాయి. కోత విధించడం జరిగింది. ఈ తెలుగునాడు చీకటి వెల్లువలు రైతులకు, చిన్న పారిశ్రామికులకు కూడా పడతాయని యీ రోజు ప్రజానీకం ఎంతో భయాందోళనలో ఉన్నారు. ఈ పరిస్థితికి కారణం ఒకసారి ఆలోచించాలి. అటు కార్మికులకు ఉపాధి కోల్పోయేటట్లు చేయడం మరి పారిశ్రామిక రంగం కుంటుపడడం, వ్యవసాయికంగా రైతులకు ఎంతో ఇబ్బంది కలిగించే పరిస్థితికి మనం యీ దినం దిగజారిపోయాము నేను

ఒకసారి ఆలోచిస్తే, యీ రంగానికి గత ప్రభుత్వం ఎంతనిర్లక్ష్యం చేసిందో తెలుస్తున్నది. యీ రంగానికి కావలసిన నిధులు కేటాయించక పోవడం వల్ల విద్యుచ్ఛక్తి కోతను విధించి యీ రాష్ట్రాన్ని చీకటిమయం చేయడం గత ప్రభుత్వమే కారణమని చెప్పకతప్పదు. ఒక్కసారి పరిశీలిస్తే – ఇంతకు ముందు యీ రంగానికి కేటాయిస్తున్న నిధులు చూస్తే మూడవ పంచవర్ష ప్రణాళికలో రు. 41.8 శాతం, 4వ ప్రణాళికలో 42.5, ఐదవ ప్రణాళికలో 38.0 శాతం ఉంది. తరువాత యీ కేటాయింపు 25 శాతానికంటే కూడా తక్కువకు దిగిపోయింది.

.30 నిధులను కేటాయించడం ఈ మాదిరిగా వుంటే, కేటాయించిన దానిలో కూడా నిధులను ఖర్చు చేయకపోవడం వల్ల కూడా ఈ రంగం చాలా ఆందోళనకర పరిస్థితిలో పడి పోయింది. 1982–83 సంవత్సరం నుండి వున్న లెక్కలను పరిశీలించినట్లయితే రూ. 173 కోట్లు వార్షిక ప్రణాళికలో ప్రకటించి, రూ. 140 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. రూ. 1983–84 లో రూ. 146 కోట్లు ప్రకటించి, అందులో రూ. 143 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 1984–85లో రూ. 200 కోట్లు ప్రకటించి, రూ. 163 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 1985–86లో రూ. 180 కోట్లు ప్రకటించి రూ. 160 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 1986–87లో రూ. 188 కోట్లు ప్రకటించి, రూ. 180 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే ప్రకటించేది ఒకటి, ఖర్చు చేసేది మరొకటి అన్నమాట. ఈ రకంగా ఈ రంగాన్ని చాలా నిర్వీర్యం చేశారు అధ్యక్షా. థర్మల్ స్టేషన్స్‌ను అన్నింటినీ యింప్రూవ్ చేసుకొని థర్మల్ విద్యుచ్ఛక్తిని కనుక మనం, మన రాష్ట్రం ఎక్కువ చేసుకొని వుంటే, ఈ విద్యుత కొరత ఈ దినం దాపురించి వుండేది కాదు. ఆ రంగాన్ని కూడా, దానికి తగిన ప్రాధాన్యత యివ్వకుండా వుండడం వల్ల ఈనాడు ఈ పరిస్థితి ఎదురయింది. మనం కేవలం హైడల్ పవర్ మీద డిపెండ్ కావడం వల్ల, ఈ హైడల్ పవర్ అనేది వర్షాలను బట్టి, ఋతుపవన పరిస్థితిని బట్టి వుండడం వల్ల, వర్షాలు ఫేజనల్ కావడం వల్ల, అనేక కారణాల వల్ల విద్యుత్ కొరత ఏర్పడుతోంది. వర్షాలు సక్రమంగా రాకపోవడం వల్ల రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గడం వల్ల, హైడల్ పవర్ ఉత్పత్తి కాక హై టెన్షన్ పవర్ వాడకందార్లకు కోతను విధించడం జరిగింది. ఇదే పరిస్థితి చిన్న పారిశ్రామికుల మీద, రైతుల మీద గృహాలకు యిచ్చే విద్యుచ్ఛక్తి మీద కూడా వస్తుందేమోనని ప్రజలు భయాందోళనలతో వున్నారు. కనుక ఈ రంగం విషయంలో తీసుకునే చర్యలను గురించి మంత్రిగారిని వివరించవలసిందిగా కోరుతున్నాను. గృహ పరిశ్రమలకు, చిన్నతరహా పరిశ్రమలకు, రైతులకు విద్యుచ్ఛక్తి కోత విధించకుండా రైతులను, పారిశ్రామికులను, కార్మికులను ఆదుకోవలసిందిగా నేను మీ ద్వారా, మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈనాడు రాష్ట్రం ఈ విద్యుత్ సమస్యను ఎంతో తీవ్రంగా ఎదుర్కొంటున్నది. మైసూరారెడ్డిగారు ఈ విషయం గురించి చెబుతారని అనుకుంటే, ఆ విషయం పక్కనపెట్టి, ఏదో గత ప్రభుత్వం చేసిందంటూ చెప్పారు. ఏ ప్రభుత్వం ఏమి చేసినప్పటికీ, ఈనాడు వున్న పరిస్థితిని గమనించవలసి వుంటుంది. వ్యవసాయదారులు నాట్లు వేసుకున్నారు. హైడల్ విద్యుత్, థర్మల్ విద్యుత్, ఏది వుండనేది

ప్రశ్న కాదు. విద్యుత్ పరిస్థితిని గురించి నాట్లు వేసుకొనక పూర్వమే రైతులకు చెప్పవలసింది. ఆకస్మికంగా ఇప్పుడు చెప్పడంవల్ల రైతులు కష్టనష్టాలను ఎదుర్కొనవలసి వస్తోంది. బహుశ మైసూరారెడ్డిగారికి వ్యవసాయానికి కరెంట్ కోత లేకపోవచ్చు. నల్గొండజిల్లా విషయంలో చూస్తే, ప్రతి శుక్రవారం జిల్లా అంతటా కరెంట్‌కోత ఉంటుంది జిల్లా అంతటా, రోజంతా కోత వుంటుంది. అంతే కాకుండా, ప్రతిరోజూ మూడు, లేదా నాలుగు గంటలు కరెంట్ వుండదని చెబుతున్నారు. మూడు, నాలుగు గంటలు వుండదని ముందు అంటున్నారు. తీరా చూస్తే ఆరు, ఏడు గంటలు ప్రతిరోజూ కరెంట్ పోతోంది. ఇదంతా ఏమిటి అని మేము ఇంజనీర్లను అడిగితే వారు ఏమి చెబుతున్నారంటే 'మాకు పోవర్ లోడ్ ట్రాన్స్‌మిషన్ సిస్టం వుంది. అందువల్ల యిబ్బంది ఏర్పడుతోంది. రోజుకు మూడు గంటలు ఆపు చేసి, కరెంట్ యిచ్చేవరకు ఆ టైమ్ పడుతోంది' అని అంటున్నారు. అధ్యక్షా, సభలో ఎవరూ మా మాటలు వినడం లేదు. మాది అరణ్యరోదనం మాదిరిగా వుంది. వారిలో వారే మాట్లాడుకుంటున్నారు. ఏవరన్నా వింటే కదా మాట్లాడేది. వినవలసిన మంత్రిగారే మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:— దయచేసి ఒక్క మాట వినండి. హౌస్‌లో మాట్లాడేబదులు చర్చించ వలసినవి ఏవయినా వుంటే లాబీలోకి పొండి. నిశ్శబ్దంగా వుంటే బాగుంటుంది. ఇక్కడ సీట్ సిస్టం బాగా లేదు కనుక ఏవయినా పనులుంటే లాబీకి వెళ్లి మాట్లాడండి.

శ్రీ యన్. రాఘవరెడ్డి:— వ్యవసాయానికి కోత వుండదనుకుంటే దానికి కూడా కోత పెట్టారు. శుక్రవారం మా నల్గొండ జిల్లా మొత్తానికే కరెంట్ వుండదు. అదేవిధంగా వివిధ జిల్లాలకు వివిధ రోజుల్లో కోత పెట్టారు. వారానికి ఒక జిల్లాకు మొత్తానికి కోత ఏమిటో నాకు అర్థం కాలేదు. మీరు ముందుగా రైతాంగానికి చెప్పకుండా, వారు పెట్టుబడి పెట్టి నాట్లు వేసుకున్న తరువాత చెబితే ఎట్లా? నేను ప్రభుత్వానికి ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. వ్యవసాయం మాత్రమే కాదు. మంచి నీటి విషయంలో కూడా జనం కరెంట్ పై ఆధారపడి వున్నారు. కొన్ని చోట్ల ఓపెన్ వెల్స్‌లో నీరు లేదు. బావుల్లో నీరు లేక ప్రజానీకం బోర్‌వెల్స్ నుండి మంచినీరు తెచ్చుకోవలసి వస్తున్నది. కరెంట్ లేకపోతే బోర్‌వెల్స్ పనిచేయక, మంచినీరు కూడా లేని పరిస్థితి కొన్ని గ్రామాల్లో వుంది. తమ బ్రతుకులు పూర్తిగా పరాధీనం అయినట్లుగా భావించి రైతులు బాధపడవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ యిబ్బందులు ఒక వైపున వుండగా, రెండవ వైపు విద్యార్థులకు పరీక్షలు దగ్గరకు వస్తున్నాయి. మార్చి, ఏప్రిల్ మాసాలలో పరీక్షలు వుండగా, యింక రెండు నెలల వ్యవధి మాత్రమే వుంది. గ్రామీణ ప్రాంతాలు లైటుకు, మంచినీటికి నోచుకోని పరిస్థితి, వ్యవసాయానికి కోత, వీటివల్ల నష్టపడుతున్నారు. ఓవర్ లోడ్ విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. నల్గొండ జిల్లాలో, నల్గొండ లోని 220 కె.వి.సబ్ స్టేషన్‌లో 91 మెగావాట్ల విద్యుత్ కంజమ్షన్ వుండగా, కేవలం 80 మెగావాట్ల, కెపాసిటీ మాత్రమే దానికి వుంది. కరెంట్ పోయి, తిరిగి వచ్చినప్పుడు రైతులంతా ఒకేసారి తమ పంప్ సెట్లను ఒత్తడం వల్ల (ఆన్ చేయడం వల్ల) మరలా లోడ్ ఎక్కువ అవుతోంది. కరెంట్ ట్రిప్ అవుతూ వుంటుంది. చిన్న చిన్న సబ్ స్టేషన్స్ అన్నింటి విషయంలోనూ యిదే విధంగా ఓవర్ లోడ్ వుంది. ట్రాన్స్‌ఫార్మర్స్ కూడా వోవర్‌లోడ్ వున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్స్

వోవర్‌లోడ్ వున్నప్పుడు రొటేషన్ సిస్టం పెట్టుకుంటే బాగుంటుంది. కానీ కరెంట్ ఎల్లప్పుడూ యిస్తే ఈ రొటేషన్ సిస్టం సాధ్యం అవుతుంది. ఎల్లప్పుడూ వుంచకుండా, కొన్ని గంటల పాటు కోత విధిస్తున్నప్పుడు రొటేషన్ సిస్టం సాధ్యం కాదు. నేను మంత్రి వర్యులు రోశయ్యగారికి ఒక విషయం మనవి చేయదలచుకున్నాను. మీరు కోత పెట్ట దలచుకుంటే ఆయా జిల్లాల అధికారులు, రైతాంగం, ముఖ్యులను పిలిచి వారిని సమావేశ పరచండి. కోత ఏ విధంగా పెడుతున్నారో మీరు చెబితే, మేము సలహా యివ్వడానికి అవకాశం వుంటుంది. ఓవర్‌లోడ్ పరిస్థితుల్లో మీరు జిల్లాకు ఎంత యిస్తున్నారో, ఎంత తగ్గిస్తున్నారో, పరిస్థితులను వివరిస్తే, మాకు సలహా యివ్వడానికి అవకాశం వుంటుంది. మీరు ఆకస్మికంగా పై స్థాయిలో నిర్ణయాలు తీసుకొని, వెంటనే అమలు చేస్తున్నారు. విద్యుత్ బోర్డు వారు రాత్రికి రాత్రి నిర్ణయం తీసుకొని, శుక్రవారం నాడు, తెల్లారేసరి కల్లా అమలు మొదలు పెట్టారు. సాయంత్రం నిర్ణయం తీసుకొని, తెల్లవారాక ఎవరికీ చెప్పకుండా కరెంట్ బంద్ చేయడం జరిగింది ఇదెక్కడి న్యాయం? ఇది ఏమి పద్ధతి? గ్రామీణ ప్రాంతాలను విద్యుదీకరించే విషయంలో కూడా విద్యుత్ బోర్డు పాక్షిక వైఖరితో వుంది. ఆర్.ఇ.సి. డబ్బు యిస్తున్నా, తెచ్చుకునే పరిస్థితి లేదు అనే ధోరణిలో వుంది. వోవర్ లోడ్‌ను అధిగమించే విషయంలో విద్యుత్ బోర్డు వారు ఆర్.ఇ.సి.కి స్కీమ్సును పంపుతే, వారు కొంత యివ్వడానికి అవకాశం వుంటుంది. కానీ వీరు స్కీమ్సు పంపడానికి సిద్ధంగా లేరు. అన్నీ ఆపు చేయించి కూర్చున్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలో ఒక ఉదాహరణ చెబుతాను. ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతూ వుంటాయి. వోవర్‌లోడ్ కారణంగా ఎన్నో ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. బాగు చేయించడానికి, ట్రాన్స్‌పోర్టు ఛార్జెస్ రైతులే పెట్టుకోవాలట. జిల్లాకు ఒక చోట దీన్ని కాంట్రాక్టర్లకు యిచ్చారు. అక్కడ కాకుండా మరెక్కడా బాగు చేయించే పద్ధతి లేదు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే, మొదట ఆఫీసర్స్‌కు చెప్పి ఆ ఆఫీసర్ వచ్చి వూడతీసిన తరువాత, మోసుకువచ్చి యిక్కడ పెట్టి, బాగు చేశాక మరలా తీసుకుపోయి అక్కడ పెట్టుకోవలసిన బాధ్యత అంతా రైతు నెత్తిన పెడుతున్నారు. ఇది ఎంతో యిబ్బందికరంగా వుంది. ఒకసారి పొలం ఎండిపోయిన తరువాత తిరిగి పనికి
·40 రాదు. ఇప్పుడు ప్రధానంగా పరిశ్రమలు అయితే ఈ వేళ ఇక్కడ ఆగిపోతాయి మరల ఎల్లుండి మొదలుపెడతాయి. వారికి ఈ మూడు రోజులు నడవని నష్టం తప్ప ఇదివరకు నష్టం కాదు. వ్యవసాయం అట్లా కాదు. ఈ రెండు రోజులు పోయింది అంటే ఇంతవరకు పెట్టినది మొత్తం సర్వనాశనం అయినట్లే. వారి పెట్టుబడి సర్వం పోతుంది. వాడు తిండి లేని వాడుగా మారతాడు. దయచేసి ఇది గమనించమని రోశయ్యగారికి మనవి చేస్తూ వారు ఏమి చెపుతారో వినదలచుకొన్నాము.

శ్రీ ఎమ్. ఓంకార్:– అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన సమస్య. 33 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన ఫలితమా లేక ఏడు సంవత్సరాల తెలుగు దేశం ప్రభుత్వం వారి పాలన ఫలితమా అనేది చర్చించడానికి ఇది సందర్భం కాదు. ఆ తరువాత ఇంకో సమయంలో చర్చించుకోవచ్చు. కానీ ఒక విపత్కర పరిస్థితి ఈ పవర్ కట్ వల్ల వచ్చింది. అన్ని సెక్షన్స్ వారు బాధపడుతున్నారు గౌరవసభ్యులు ఇందాకే వివరించారు. నేను మరల ఆ వివరాలకి ఎక్కువగా పోవలసిన పనిలేదు. రైతాంగాము సర్వనాశనం అయిపోయే పరిస్థితి వస్తున్నది. పరిశ్రమలలో నిరుద్యోగం ప్రబలడం, ఉత్పత్తి తగ్గడం–ఇలాంటి

విపత్కర పరిస్థితులు ఏర్పడబోతున్నాయి. ఇలాంటి స్థితిని నివారించడానికి తక్షణం ఎక్కడి నుంచయినా అవసరమైనంత కరంట్‌ను సంపాదించాలి - ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసయినా లేక ఏదో విధంగా తీసుకొని వచ్చి ఇప్పుడు ఉన్న విపత్కర పరిస్థితి నుంచి బయట పడే దానిని ఆదుకోవాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. మరొక ముఖ్యవిషయం ఏమిటంటే - ఇళ్లకు ఇచ్చేటప్పుడు గాని లేక గ్రామాన్ని ఎలక్ట్రిఫై చేసేటప్పుడు ఇదివరకు ఉన్న ప్రభుత్వం మధ్యలో ఒక ఆంక్ష విధించింది. లైన్ ఛార్జెస్, సర్వీస్ ఛార్జెస్ భరించి నట్లయితే కరెంట్ ఇస్తామన్నారు. మేమంతా శాసనసభలో చెప్పినప్పుడు అప్పటి ముఖ్య మంత్రిగారు లైన్ ఛార్జెస్, సర్వీస్ ఛార్జెస్ బోర్డు వారే ఖర్చు పెడతారని అన్నారు. హామీ ఇచ్చారు కాని అది అమలులోకి రాలేదు. ఈలోగా కొత్త గవర్నమెంట్ వచ్చిన తరువాత మొన్న జనవరి ఒకటవ తేదీ నుంచి ఒక కొత్త పరిస్థితి ఏర్పడింది. అంతకుముందు ఉన్నదానికన్నా ఇప్పుడు ఏమీ చేస్తున్నారు అంటే - డొమెస్టిక్ మీటర్ అని ఉంటుంది. ఈ డొమెస్టిక్ మీటర్‌కు ఇదివరకు రు. 59 ఉండేది. డి.డిలు కట్టనేయండి. 'ఎ' ఫారమ్ నింపనేయండి మిగతావాటికి అన్నిటికి కలుపుకొని రు. 59 ఉంటే అటువంటిది ఈ రోజున రు. 600 పైన అవుతోంది. అందులో రు. 300 ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్, రోడ్డు క్రాస్ చేయవలసి వస్తే ప్రతి మీటర్ దూరానికి రు. 11 చొప్పున వేసి దాదాపు రు. 600 డొమెస్టిక్ మీటర్‌కు అంటే లైన్ ఛార్జెస్, సర్వీస్ ఛార్జెస్ భరించాలన్న నిబంధన అలాగే ఉంది. దానికితోడు డొమెస్టిక్ మీటర్స్ మీద ఈ రకంగా రు. 600 పడేటట్లు వేస్తున్నారు. దయచేసి ఈ మొత్తం భారాన్ని తొలగించేటట్లు చూడాలని దీని విషయములో స్పష్టమైన ఆదేశం ఇవ్వాలని అది అమలుజరిగేటట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ విద్యుత్ కోత అనేది - ఈ హెచ్.టి. లైన్స్, ఎల్.టి లైన్స్ - రెండింటి పైన కూడా విధించడం జరిగింది. ఇండస్ట్రీస్‌కి విధించినటు వంటి విద్యుత్ కోతవల్ల బహుశా కొంతవరకు ఇండస్ట్రియలిస్ట్సుకి నష్టం వస్తే వస్తుంది ఏమో కాని రైతాంగము మాత్రం పూర్తిగా వారికి రావలసినటువంటి యావత్తు పంటను కోల్పోయి ఆర్థికంగాదెబ్బతిని మళ్లీ భవిష్యత్తులోకూడా బాగుపడే అవకాశంలేకుండా పోతుం దన్న విషయాన్ని తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ముఖ్యంగా రైతాంగానికి ఈ ప్రాజక్టుల క్రింద కాని, పెద్ద చెరువుల క్రింద కాని నీరు వదిలేటప్పుడు ఎండా కాలములో త్రైబంది అని చేస్తారు తెలంగాణా ప్రాంతములో - మీకు కూడా తెలుసు. చెరువుల క్రింద ఉండేటటువంటి నీటిని ఆధారం చేసుకొని ఎంత భూమికి నీరు అందించగలుగుతాము అనే విషయాన్ని ముందుగానే చెపితే రైతాంగాము ఆ చెరువు క్రింద వీలైనంతవరకు త్రైబంది చేసినంతవరకు భూమి సాగు చేసుకోవడం జరుగుతుంది. కాని ఇప్పుడు పవర్ కట్ అంటే బావులలో ఉండేటటువంటి నీటిని రైతాంగానికి పవర్ ద్వారా అందించవలసిన అవసరం ఉంది. దానిపైన ఎప్పుడూ కూడా కోత అనేది లేదు. దాని పైన నిబంధన లేదు. 24 గంటలు నీళ్ళు దొరికినా మరి రైతు ఎంత భూమి సాగు చేసుకోగలుగుతాడో అంతవరకు చేసుకొనే అవకాశం ఉంది. దానిని పురస్కరించుకొని ఎండా కాలములో తన బావి క్రింద ఉండేటటు వంటి నీటిని అంచనా వేసుకొని ఎంత భూమిని సాగు చేసుకోడానికి అవకాశం ఉందో అంత భూమిని సాగు చేస్తున్నాము. ఒక్కసారి ప్రభుత్వం అంతా సాగు చేసుకున్న తరువాత, వరినాట్లు వేసుకొన్న తరువాత మేము కోత విధిస్తున్నాముఅని చెబితే రైతు పాడలిపోయాడని

తమకు మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా తెలంగాణా ప్రాంతములో కొన్ని జిల్లాలలో వర్షాలు పడవు. ఆంధ్ర ప్రాంతములో వర్షాలు ఎక్కువ అయితే తెలంగానా ప్రాంతములోని చెరువులలో నీళ్ళు లేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. అలాగే వాటర్ టేబుల్ లోపలికి పోతున్న జిల్లాలు ఉన్నాయి. బావులలో వాటర్ తగ్గిపోతూ ఉంది. ఆ ఉన్నంత వాటర్‌ను ఉపయోగించుకొనే దానికి ఈ పవర్ కట్ వల్ల వీలులేకుండా పోతే ప్రభుత్వం దీని గురించి ఆలోచించవలసిన అవసరం లేదా అని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. నూతనంగా అధికారాన్ని చేపట్టారు వస్తూ వస్తూనే చెడ్డ పేరు తెచ్చుకోబోతున్నారు, ఇది ఏమిటో ఆలోచించడం లేదు. ఏదైనా సహాయం చేస్తామన్నారు, వారు ఓట్లు వేశారు. మరి రామారావుగారి ప్రభుత్వం గురించే మైసూరారెడ్డిగారు చెపుతారు. ఈ అయిదేళ్ళు ఇక్కడి నుంచి తిట్టారు, ఇంకా తనివితీరలేదా అని అడుగుతున్నాను. రైతాంగాము నష్టపోకుండా ఇప్పుడు చేసే మేలేమిటి, ఏవిధంగా ఆదుకోగలుగుతాము, కాపాడగలుగుతాము అది ఏమైనా చెప్పే అవసరం ఉందా? అది లేకుండా వస్తూ వస్తూనే ఇలా చేస్తే చెడ్డ పేరు వస్తుంది, ఇది మహాభయంకరమైన విషయం, ఆలోచించవలసిన విషయమని మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా నేను కోరేది ఏమిటంటే – అవసరమైతే పట్టణాలలోని హెచ్.టి. లైన్స్ తగ్గించి రైతుకు మాత్రం కోత విధించకుండా వారు పండించుకొనే పంటకు నీరు అందించే అవకాశం కల్పిస్తే తప్ప వేరే మార్గం లేదు కాబట్టి ప్రభుత్వం తప్పకుండా ఇవన్నీ ఆలోచించి అవసరమైతే ప్రతిపక్షాలలో ఉండేటటువంటి నాయకులను అందరినీ కూడా పిలిచి ఏ విధంగా ఈ సమస్యను పరిష్కారం చేయాలనే దానికి చర్చలు జరిపి ఒక నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని ప్రభుత్వానికి తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:– అధ్యక్షా, పవర్ షార్టేజ్ ఉంది, రైతులు బాధ పడుతున్నారు, గ్రామాలలో ఉండే రైతాంగానికి ఇబ్బంది ఉంది అంటే పాత ప్రభుత్వం ఏదో చేసింది కాబట్టి – ఎలకేషన్స్ ఖర్చు పెట్టలేదని మిత్రులు చెప్పడం ఎంతవరకు సమంజసమో, ఈ ప్రభుత్వానికి రైతుల పైన ఎంత ప్రేమ ఉందో అన్నది వారి స్టేట్ మెంట్‌ను బట్టే తెలుస్తోందని ముందుగా మనవి చేస్తున్నాను. ఏడవ పంచవర్ష ప్రణాళికలో ఏదైతే అప్రూవ్డ్ ఎలకేషన్ ఉందో అది ఖర్చు పెట్టామని కావాలంటే వారినే ఆ సంఖ్యలు చూసుకోమని మనవి చేస్తున్నాను. అప్రూవ్డ్ లేఅవుట్ మొత్తం ఖర్చుపెట్టామని మనవి చేస్తున్నాను. ఏడవ పంచవర్ష ప్రణాళిక అప్రూవల్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఉన్నప్పుడు మాత్రమే జరిగిందన్న విషయం తెలుసుకోవాలని మనవి చేస్తున్నాను. దానిలో మా ప్రభుత్వం ఏమీ చేయలేదని మనవి చేస్తున్నాను. ఇక ప్రొడక్షన్‌కి వస్తే 2715 మెగావాట్స్ అప్పుడు ఉంటే తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక 5042 మెగావాట్స్ అయిందని ఈ సందర్భముగా గుర్తు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఎవరో మీమీద ఛార్జ్ వేశారని దానికి రిప్లయి అక్కరలేదు.

(ఇంటరప్షన్స్)

బడ్జెక్టు మీదే చెప్పండి. కాంగ్రెస్ పార్టీ సభ్యుడు ఏదో అన్నాడు అనుకుంటే మీకు రిప్లయి ఇవ్వవలసిన బాధ్యత లేదు

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- పవర్ కట్‌కి కారణం ఏమిటి అనేది చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎన్.టి. రామారావు:- ప్రజలకు తెలియవలసిన విషయం ఇది. కేవలం గత ప్రభుత్వం మీద అభాండాలు వేసి ఇప్పుడు వీరు తమ అసమర్ధతను కప్పిపుచ్చుకొనే దానికి అసలు గత ప్రభుత్వం ఏమి చేసిందన్నది ప్రజలకు గుర్తుచేయడం అవసరం.

మిస్టర్ స్పీకర్:- ఒక గౌరవసభ్యుడు అన్నదానికి మినిస్టర్‌గారు రిప్లయి ఇస్తారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- పవర్ జనరేషన్ 40 శాతం గత ప్రభుత్వములో ఉన్న దానిని 83 నుంచి .....

Mr. Speaker:- Please do not go into details - you cannot go to the statics in the matter like this.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- రెవెన్యూ రు. 335 కోట్లు ఉంటే రు. 833 కోట్లకు వచ్చిందన్న సంగతి వారు గుర్తుంచుకోవాలని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- I once again request you to come to your point. Whatever comes under 304, you mention it and at the appropriate time you can reply it, but not now.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- పవర్ కట్ అనే మాట చెప్పారు కాబట్టి చెపుతున్నాను. ముద్దనూరు ప్రాజక్టుకి ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు నుంచి లోన్ తీసుకువచ్చి చేయాలన్న ఉద్దేశం తెలుగు దేశం ప్రభుత్వం చేసిందని మనవిచేస్తున్నాను. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా చేయడానికి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు ఏదో వ్రాశారని పేపర్స్‌లో చూశాము. అది కూడా తెలుగు దేశం ప్రభుత్వం ఉన్నప్పుడే ఇన్‌షియేషన్ చేసిందని నేను వారి దృష్టికి తెస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- 304 క్రింద ఏమిటో చెప్పండి.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- ఇప్పుడు ఉన్న పరిస్థితిని అర్థం చేసుకొని రెమిడీస్ చెప్పవలసిన బాధ్యత కలిగిన అధికారపక్ష సభ్యుడు కేవలం అంతా గత ప్రభుత్వం మీద ఛార్జి వేసినప్పుడు రిప్లయి చెప్పవలసిన బాధ్యత సిద్ధాంతం ప్రకారం మామీద ఉంది. మేము రైతులకు పవర్ కట్ వేయలేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు దయచేసి వినండి. మీ మైండ్‌లో ఉన్న విషయం ఏమిటంటే ఒక గౌరవ సభ్యుడు అన్నారని రిప్లయి ఇస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

Sri P. Ashok Gajapathiraju (Vijayanagaram):- Sir, You expunge what that Hon'ble Member has stated.

Mr. Speaker:- Let me tell you that if the Minister says like that, you will get a clarification. We have to close this by 11.0' clock please.

(Interruptions)

(Pointing out Mr. P. Ashok Gajapathi Raju) I heard you. No question of expunging will arise, please sit down.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- నేను ఆ వివరాలలోకి పోకుండా - అవతల వారిని ఎలా చేయడం జరిగింది కాబట్టి నేను ఆ వివరాలకు ...

మిస్టర్ స్పీకర్:- మినిస్టరుగారు చెప్పేది విన్నతరువాత ఏమైనా ఉంటే అడగండి.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- ఈ రబీలో దాదాపు 6 లక్షల ఎకరాల పంట భూమి ఉంది. దాదాపు 30,35 లక్షల టన్నుల పంట రావాలని అంచనా వేసుకున్నాము. రైతాంగం నాట్లు వేసిన తరువాత, ఇన్‌పుట్సు పెట్టిన తరువాత - అన్ని కార్యక్రమాలు చేసిన తరువాత ఇప్పుడు పవర్ కట్ అని రైతాంగాన్ని బాధ పెట్టడం, హింసించడం ఈ ప్రభుత్వానికి న్యాయమా అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వానికి రబీ ప్రొడక్షను అక్కర లేదా? ఈ రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం లేదా అని అడుగుతున్నాను. ఎన్.టి.పి.సి. నుంచి మనకు రావలసిన కోటా సరిగా రావడం లేదనే విషయం వారు తెలుసుకోవాలి. ఈ దురదృష్టం ఎందుకు వచ్చింది?

మిస్టర్ స్పీకర్:- మినిస్టరుగారు స్టేట్‌మెంట్ తరువాత మీరు క్లారిఫికేషన్సు అడిగితే బాగుంటుంది.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి:- అధ్యక్షా, ఇది రైతులకు సంబంధించిన ఇష్యూ. కల్పాకంలో ఫస్ట్ ఫేజ్‌లో తమిళనాడు వారికి 100% తీసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించింది. రెండవ ఫేజులో 50% తీసుకునే అవకాశం కల్పించింది. కాని మనకు రామగుండంలో 27% మాత్రమే తీసుకొనడానికి అవకాశం ఇచ్చారు. తమిళనాడుకు అవకాశం కలిగించిన విధంగా రామగుండంలో మనకు అవకాశం కల్పిస్తే మనకు ఈ పవర్

షార్టేజి ఉండదు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఇప్పుడే శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పారు. ఇప్పుడు మనకు 3 వేల మెగావాట్ల విద్యుచ్ఛక్తి మాత్రమే ప్రొడ్యూస్ అవుతున్నదని చెప్పారు. మధ్యప్రదేశ్ నుండి మనకు రావలసినది రావడం లేదని కూడా చెప్పారు. రోజుకు 6 లక్షల మిలియన్ యూనిట్లు రావలసినది పాయింటు నాలుగు మిలియన్లు మాత్రమే వస్తున్నదని చెప్పారు.

Mr. Speaker:- You are doing the job of the Minister. I am extremely sorry. You emphasise on the crisis and the importance of the subject.

శ్రీ ఎమ్. రఘుమా రెడ్డి:- అధ్యక్షా, నల్గొండలోను, మిగిలినచోట్ల రోజుకు 5 గంటలు చొప్పున పవర్ కట్ విధిస్తున్నారు. మూడు ఫేజీలలో ఒక ఫేజు ఎంగేజ్ చేస్తున్నారు ప్రతిసారీ. దానివల్ల మోటార్లు నడవడం లేదు, కాలిపోతున్నాయి. ఉన్న ట్రాన్స్‌పార్మర్లు సరిగా పని చేయడం లేదు. 100% ట్రాన్స్‌ఫార్మర్లు లేవు, 70% ట్రాన్స్ ఫార్మర్లు పని చేస్తున్నాయనీ అన్నారు. 220 కెవి కి బదులు అక్కడ 200 కెవి కి వచ్చి మొత్తం గ్రిడ్ అవుతున్నది, లో ఓల్టేజి వస్తున్నది. ఈ ప్రాబ్లమ్స్ అన్నీ ఏవిధంగా సాల్వ్ చేస్తున్నారు? కరంటును ఇతర రాష్ట్రాలనుంచి తెప్పిస్తున్నారా? ఇక్కడి రైతాంగాన్ని ఏవిధంగా ఆదుకొంటున్నారు? శ్రీ రోశయ్యగారు రైతు సమస్యలు తెలిసినవారు. ఇదివరకు ఇండస్ట్రీస్‌కు హెచ్.టి. లైను మాత్రమే కట్ చేసేవారు. ఇప్పుడు రైతులమీద కూడా పవర్ కట్ చేస్తున్నారు. అందుచేత ఆ రైతులను ఆదుకోవడానికి, ఈ ప్రొడక్షను పెంచడానికి ఏమి చేస్తున్నారు? వృత్తిమీద జీవించేవారిని, ఈ రైతులను ఆదుకోవడానికి ఏమి చేస్తున్నారు? ప్రభుత్వం యొక్క ప్లాన్ ఆఫ్ యాక్షను ఏమిటి? మోటార్లు కాలిపోవడం, వైర్లు కాలిపోవడం మొదలైన ఇబ్బందులను ఎలాగ సాల్వు చేస్తారో మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలోని రైతాంగానికి ప్రభుత్వం వ్యతిరేక చర్యలు ఏమి చేసినా వారు సహించరని, రైతాంగ ఉద్యమం వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ మహ్మద్ రజబ్ అలీ:- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో విద్యుత్ కొరత నివారించడానికి సమగ్రమైన ఆలోచన మన హౌసులో రావలసిన అవసరం ఉందని ఈ 304 నోటీసు ఇవ్వడం దానిమీద గవర్నమెంటు తీసుకున్నటువంటి చర్యలు గురించి చెప్పడం జరుగుతున్నది. మన రాష్ట్రంలో అతివృష్టి, అనావృష్టినాడు కూడా కరంటు కొరత వస్తున్నది. కరంటు ప్రొడ్యూస్ కావడంలో వచ్చినటువంటి అవకతవకలను బేరీజు వేసుకొనడం జరుగుతున్నది. ఈ రాష్ట్రంలో అపారమైన వాటర్ ఉంది కరంటు ఉత్పత్తికోసం. అలాగే బొగ్గు ఉంది. ఇవన్నీ ఉన్నప్పటికీ పవర్ కట్‌ను విధించడం జరుగుతున్నది. రైతాంగం మీద, పరిశ్రమలమీద, ఇతర రకాల కూడా పవర్ కట్ విధించడం జరుగుతున్నది. దీనిమీద ఎప్పుడైనా 5 నిముషాలు మాట్లాడడం, దానిమీద ప్రభుత్వం సమాధానాలు చెప్పడం జరుగుతున్నది కాని అసలు దాని కార్యక్రమం జరగడం లేదు. సాంకేతిక విద్యా విజ్ఞానులను కూర్చోబెట్టి విద్యుచ్ఛక్తి ఎక్కువ ఉత్పత్తిచేయుటకు మార్గాలను అన్వేషించడం

లేదు. మనకు అనేక ప్రాంతాలలో ఉన్నటువంటి నీటిని సేద్యపు నీటివనరులకు ఇచ్చి, కరంటుకు కొరత లేకుండా, నిత్యావసరాలకు కొరత లేకుండా విపత్కరంగా ఉన్న ఈ సమస్య నుంచి మనం బైటకు వేయడానికి కావలసిన నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇంతతొందరగా 5 లేక 10 నిమిషములు చర్చ జరగడంవల్ల తగు ఆన్సరు వస్తుందని నేను ఆశించడం లేదు. దీనికోసం 2 లేక 3 గంటలు డిస్కషనుకు అవకాశం ఇవ్వండి. వెనుకబడిన ప్రాంతాలలో, మిక్కిలి దుర్భిక్షాలకు గురౌతున్నటువంటి ప్రాంతాలలో ఈ సమస్యకు న్యాయం కలిగించి, ఈ ప్రభుత్వం ఇది చేసిందనే విశ్వాసాన్ని కలిగించకుండా కొరత గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చాము, ప్రశ్న వేయించాము, శ్రీ రోశయ్యగారు సమాధానం చెప్పారు అని సరిపెట్టుకుంటే లాభం లేదు. ఇప్పుడు అనవలసిన మాటలు చాలా ఉంటాయి. 7 సంవత్సరాలనుంచి కాంగ్రెస్‌వారు అధికారంలో లేరు, ఇప్పుడు వచ్చి కూర్చున్నారు. ఇప్పుడు దీనికి కావలసిన రూపాయలు తెచ్చి ఈ విషయాన్ని చేయమని చెప్పడంలో పొలిటికల్ విమర్శకు పనికి వస్తుంది కాని కనస్ట్రక్టివ్ యాస్పెక్టును కవర్ చేయదు. ఇది జీవన్మరణ సమస్య. ఇది లేకపోతే పొలాలలోకి నీరు రాదు. నీరు రాకపోతే రైతు పెట్టిన పెట్టుబడులు రికవరీ కావు, దేశానికి ఉత్పత్తి రాదు. దానివల్ల దుర్భిక్షానికి గురి కావడం, భిక్షపాత్ర తీసుకొని ప్రజానీకాన్ని పొమ్మని చెప్పడానికి వీలౌతుంది తప్ప ఏమీ కాదు. అధ్యక్షా, తమకు ఈ విషయాలన్నీ తెలుసు. ఇది ఒక క్యాన్సరులాగ ఈ రాష్ట్రంలో కోత ఉండడం అనేది అసలు ఏమాత్రం క్షంతవ్యం కాదు, న్యాయం కాదు. ఇప్పుడైనా ఒక నిర్ణయం తీసుకోండి. దీనికి తమరు రూలింగు ఇవ్వాలి. ఇప్పుడు మంత్రిగారు చెప్పే జవాబుతో నేను సరిపుచ్చుకోదలచుకోలేదు; మా పార్టీ సరిపుచ్చుకోలేదు. ఏమైనా న్యాయం చేయండి. కరంటుకు ఇతర విషయాలతోబాటు ఈక్వాలిటీ ఇచ్చి డబ్బు కేటాయింపులు చేసిన న్యాయం కలుగజేయాలి. ఏదో ప్యాచ్ అప్ చేయుటకు ప్రయత్నిస్తే చాలా అపారమైన నష్టాలకు దారితీసి కొరతనుంచి బైటపడకుండా రైతులు నికృష్టమైన జీవితాలు గడపవలసిన అవసరం ఏర్పడుతున్నది. ఆవిధంగా చేస్తే పరిశ్రమలు మూలపడి పోతాయి, అన్నీ పడుకుంటాయని మనవిచేస్తున్నాను. అందుచేత కరంటు కొరత నివారించాలని మనవిచేస్తున్నాను. దానికి సరైన జవాబు రావాలి, రెండు, మూడు గంటల చర్చ పెట్టించమని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

10 శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):– అధ్యక్షా, యీ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కోత విధించిన విషయం అందరికీ తెలిసినదే. ఇక్కడ కొందరు సభ్యులు కాంగ్రెసు తరఫు నుంచి మాట్లాడుతూ మా ప్రభుత్వంలో యీ విద్యుచ్ఛక్తి కోత ఉండదని అంటున్నారు. ఇప్పుడు యీ విద్యుచ్ఛక్తి కోత మన రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల నుంచి వస్తున్నది. దానివల్ల చాలా పరిశ్రమలు మూతపడినాయి. అందువల్ల పారిశ్రామిక రంగంలో ఉత్పత్తి తగ్గింది. అదే విధంగా వ్యవసాయదారులు, రైతులు యీ పవర్‌కట్ వల్ల చాలా యిబ్బందులు పడుతున్నారు. సిమెంటు ఫ్యాక్టరీలలో యీ పవర్ కట్ వల్ల మూతపడి కార్మికులు పనులు లేక జీవనోపాధిలేక చాలా యిబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు మన విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ రోశయ్యగారు యీ పవర్ కట్ లేకుండా ఉండడానికి గాను ఎక్కువ నిధులు కేటాయిస్తామని, ఎక్కువ థర్మల్ పవర్ స్టేషన్స్ ఏర్పాటు

చేయడానికి చూస్తామని అంటున్నారు. ఈ రాష్ట్రంలో బొగ్గు ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నది. కాబట్టి మన రాష్ట్రంలో థర్మల్ యూనిట్స్ స్థాపించడానికి ఎక్కువ అవకాశం ఉన్నది. వర్షము ఒక సంవత్సరం కురవవచ్చును. మరొక సంవత్సరం కురవకపోవచ్చును. అందువల్ల హైడ్రో పవర్ కంటే ఎక్కువ థర్మల్ పవర్‌కు ప్రాధాన్యత యిచ్చి థర్మల్ యూనిట్స్ ఏర్పాటుచేయడానికి ఎక్కువ డబ్బు కేటాయించవలసి ఉంటుంది. ఇప్పుడు పవర్ కట్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక సర్క్యులర్ యిచ్చారు. రైతులు మీటర్లు పెట్టుకోవడానికి గాను 600 రూపాయలు కట్టాలని అంటున్నారు. రైతులు పంటలు పండక చాలా యిబ్బందులలో ఉన్నారు కాబట్టి మీటర్లు ప్రభుత్వమువారే ఏర్పాటుచేసి 600 రూపాయలు రైతులు కట్టకుండా మంత్రిగారు ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. ఈ పవర్ కట్ లేకుండా ముందు వచ్చే వేసవిలో విద్యుచ్ఛక్తి కొరతలేకుండా మంత్రిగారు తగు ఏర్పాట్లు చేస్తారని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

డాక్టర్ డి. ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):- అధ్యక్షా, యీ విద్యుచ్ఛక్తి కోతవల్ల వ్యవసాయదారులు, రైతులు చాలా యిబ్బందులు పడుతున్నారు. ఈనాడు రాష్ట్రంలో యీ పవర్ కట్‌వల్ల పారిశ్రామికులకు, రైతులకు విద్యుచ్ఛక్తి వాడకం దార్లకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు రైతులను, పేద ప్రజలను, పారిశ్రామికులను ఆదుకోవడానికి యీ విద్యుచ్ఛక్తి కోత విషయంలో స్పష్టమైన ప్రకటన చేయాలి. రైతులకు యీ విద్యుచ్ఛక్తిని అందజేస్తున్నపుడు వారికి ఏ టైములో యీ విద్యుచ్ఛక్తి అందుతుంది, ఏ టైములో విద్యుత్ కోత ఉంటుందనే ఒక టైము టేబుల్ ప్రకటన ద్వారా తెలపాలి. అలా చేసినందువల్ల రైతులు పెట్టుకున్న మోటర్ల విషయంలో రైతులు జాగ్రత్తపడి అవి కాలిపోకుండా పంటలు నష్టపోకుండా చూసుకోగలుగుతారు. దానివల్ల పంటలు పండి, రాష్ట్రంలో ధాన్యం యితర పంటలు ఎక్కువగా పండి రాష్ట్ర ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. ఇప్పుడు రాష్ట్రంలో వర్షాభావమువల్ల ఆధారపడే హైడ్రో యూనిట్స్ విషయంలో కాకుండా థర్మల్ యూనిట్స్ స్థాపన విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకొని వాటికి ఎక్కువ డబ్బు కేటాయించాలి. ఈ విధంగా థర్మల్ పవర్, హైడ్రోపవర్, గాస్ ద్వారా తీసుకొనే పవర్ వీటిని సమాన నిష్పత్తిలో వాడకం దారులకు ఉత్పత్తి చేసి అందించాలి. దానికి గాను వరల్డ్ బ్యాంకువారినుంచి నిధులు తెచ్చుకునే విధంగా ఏర్పాట్లు చేయాలి. మనము రాష్ట్రంలో కూడా అన్ని కోణాలనుంచి నిధులు ఆదాచేసుకొని యీ థర్మల్ యూనిట్స్ స్థాపనకు కృషిచేస్తే యీ పవర్ కట్ ఉండకుండా పోతుంది. కాబట్టి ప్రభుత్వం ఏమి చేయదలచుకొన్నది ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. రాష్ట్రప్రభుత్వం ఒక స్పష్టమైన అవగాహనకు యీ విద్యుచ్ఛక్తి ఉత్పాదన విషయంలో ముందుకు రావాలని కోరుతున్నాను. ఈ సందర్భంలో మంత్రి రోశయ్యగారు ఒక ప్రకటన చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రంలో పవర్ కట్ విధించడం వల్ల పారిశ్రామిక రంగంలో వ్యవసాయ రంగంలో చాలా యిబ్బందులు పారిశ్రామికులు, రైతులు యిబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో ముఖ్యంగా రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం విద్యుచ్ఛక్తి శాఖామంత్రిగారు గ్రహించి ఉంటారన

అనుకుంటున్నాను. ఈనాడు 10 లక్షల మీటర్లు రైతులు ఏర్పాటుచేసుకొని రాష్ట్రంలో మొత్తం 35 లక్షల ఎకరాలలో కమ్మర్షియల్ క్రాప్స్ వేసుకుంటున్నారు. కాని యిప్పుడు మొత్తం రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కూడా విద్యుచ్ఛక్తి కోత మైంటెనెన్స్ కొరకు అనే పేరుతో కట్ విధిస్తున్నారు. ఆ విధంగా దాదాపు రోజుకు 9 గంటలు ఉదయం 6 నుంచి 11 గంటలవరకూ సాయంత్రం 5 గంటలనుంచి 9 గంటలవరకూ పవర్ కట్ పెడుతున్నారు. ఈనాడు వ్యవసాయదారులకు త్రీఫేస్ మోటార్లు పనిచేయాలంటే - పూర్తి విద్యుచ్ఛక్తి ఫుల్ కెపాసిటీలో అందిస్తేనే కాని అవి పనిచేయవు. వోల్టేజ్ తగ్గిన పక్షంలో మోటర్లు కాలిపోయే పరిస్థితి వస్తున్నది. ఈ పవర్ కట్ రెండుమూడుసార్లు ఉండడం వల్ల వోల్టేజ్ డ్రాప్ వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం జరుగుతున్నది. దీనివల్ల వ్యవసాయదారులు చాలా నష్టపడుతున్నారు. ఇదివరకటి తెలుగుదేశం విధానంలో రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి రంగంలో పరిస్థితిని సమీక్షించి 9వ ఫైనాన్స్ కమీషన్‌వారు మెచ్చుకున్నారు. కాని యిక్కడ సరైన ఆపరేషన్ విద్యుచ్ఛక్తి రంగంలో లేని కారణంగా ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి రైతులకు ఎంతకాలం యీ పవర్ అందిస్తారు. ఏ టైములో పవర్ కట్ ఉంటుంది అనేది ఒక టైము షెడ్యూలు వెంటనే ప్రభుత్వమువారు ఒక ప్రకటన ద్వారా రైతులకు, పారిశ్రామికులకు తెలపాలి. ఇదివరకు మా ప్రభుత్వ హయంలో జనవరి నెలలో అసలు పవర్ కట్ విధించలేదు. కాని యీ ప్రభుత్వం వచ్చిన తరువాత జనవరి మాసం నుంచే పవర్ కట్ పెడుతున్నారు. ఇప్పుడు యీ పవర్ కట్ పెట్టినా అనఫీషియల్‌గా యీ పవర్ ట్రాప్ అవుతున్నది. మీటర్లు కాలిపోతున్న సందర్భంలో మంత్రిగారు సరైన వొల్టేజ్‌తో కరెంటు అందిస్తామని మంత్రిగారు హామీ యిచ్చారు. కాని పవర్ ట్రాప్ అయి 24 గంటలలో కనీసం మూడు గంటలు కూడా విద్యుచ్ఛక్తి అందడం లేదని తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

10 ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి (శ్రీ కె. రోశయ్య) :– అధ్యక్షా, రాష్ట్రంలో నేడు ఉన్న విద్యుచ్ఛక్తి కొరత – ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న ఇబ్బందులను గురించి దాదాపు 9 మంది సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. ఉన్న పరిస్థితిని స్పష్టం చేయడమే కాకుండా, కొందరు పెద్దలు, ఏ విధంగా చేస్తే బాగుంటుంది, రైతులకు వారి పరిస్థితి ఏమిటి, పంటల గతి ఏమిటి అనే మాట ముందుగా చెప్పి, ఆకస్మాత్తుగా ఇబ్బందులలో పడకుండా చేయాలనే మంచి సూచన పెద్దలు రాఘవ రెడ్డిగారు వ్యక్తం చేశారు. రేపటి రోజు, సాయంత్రం గం. 3.00 లకు ఇక్కడ గల ప్రతిపక్ష నాయకులతో, అధికార కాంగ్రెస్ పార్టీలో ఆసక్తి గల సభ్యులతో నేను ఒక సమావేశాన్ని, శాసన సభా ప్రాంగణములోనే ఏర్పాటు చేస్తున్నాను. ప్రత్యేకంగా వారికి ఈ రోజు ఉత్తరాలు ఇవ్వబడతాయి. రమ్మని కోరుతున్నాను. నిన్ననే చెప్పాను. ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారులు కూడా వస్తారు. వీరి ఆలోచనలు బోర్డుతో చెప్పి, ఈ పరిస్థితిపై ఆలోచించడం జరుగుతుంది. బోర్డుకి కానీ, రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం కానీ ఒక్కటే. విద్యుచ్ఛక్తి అంటూ ఉంటే ఒక రంగం నుంచి మరొక రంగానికి తరలించి, వ్యవసాయ రంగాన్ని నష్టపరచాలనే ఆలోచన నిద్రలో కూడా మాకు లేదు. గౌరవ సభ్యులు ఎంతగా ఆందోళన చేస్తున్నారో, అంతకంటే ఆందోళనగా మాకు ఉంది. ఉన్న విద్యుచ్ఛక్తిని ఎట్లా

పంచాలి, ఎంత సక్రమంగా పంచాలి, ఏ రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి, ఏ [illegible] పొరపాటు లేకుండా, రైతులను దృష్టిలో పెట్టుకొని, ఎట్లా సర్దుబాటు చేయాలనేదే మా తపన ఆలోచన కానీ మరొకటి కాదని నేను మనవి చేస్తున్నాను. జనవరి [illegible] నుంచి అమలులోకి వచ్చే విధంగా, డిసెంబరు చివరకు, ఈ రాష్ట్రంలో [illegible] పెద్ద పెద్ద ఇండస్ట్రీస్‌కు – ముఖ్యంగా 417 ఇండస్ట్రీలకు మాత్రమే ఎఫెక్ట్ అయ్యేటట్లు మాత్రమే విద్యుత్ కోత విధించడం జరిగింది. పరిశ్రమలకు కోత విధిస్తే, [illegible] మీద, ఉద్యోగుల జీవితం మీద ప్రభావం పడుతుంది. అయినా ఈనాడు [illegible] పరిస్థితిలో అవసరం మేరకు విద్యుచ్ఛక్తి లేనప్పుడు ఉన్న దానిని జాగ్రత్తగా [illegible] వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచన కలిగినప్పుడు సాధ్యమైనంత తక్కువ మందిని టచ్ చేసే విధంగా – అంటే 417 పరిశ్రమలకు మాత్రమే కోత విధించాము. విద్యుచ్ఛక్తికి సంబంధించి ఎట్లా చేయాలి అనే దానిపై ఇప్పుడు గౌరవ సభ్యుల సూచనలు వినడమే కాకుండా, రేపు జరగబోయే సమావేశంలో కూడా వారి సూచనలు వింటాము. ఈ రోజున మన రాష్ట్రంలో మన అవసరాలకు తగినంత విద్యుచ్ఛక్తి లేకుండా పోయింది. అదృష్టవశాత్తు ప్రకృతి సహకరించి, వర్షాలు బాగా పడినా, హైడల్ పవర్‌ను జాగ్రత్తగా మనం వాడుకోవాలి. రిజర్వాయర్లలో గల నీటిని సంపూర్ణంగా విద్యుచ్ఛక్తి తయారీకి వాడుకొంటే, వ్యవసాయానికి నీరు లేకుండా అగచాట్లు పడే పరిస్థితి ఉంటుంది. ఒకవైపు ఇరిగేషన్‌ను జాగ్రత్తగా చూసుకుంటూ, మరొకవైపు జాగ్రత్తగా విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు నీటిని వ్యయపరచవలసిన పరిస్థితి ఉంది. ఇవి రెండూ చూస్తున్నాము. ఇక [illegible] విషయం మనకు తెలిసినదే. ఈ రాష్ట్రంలో మాత్రమే కాదు, దేశం మొత్తం మీద సహజంగా, సాంప్రదాయకంగా, అంగీకృతమైన సూత్రము 60–[illegible] శాతం [illegible] దేశమయినా విద్యుచ్ఛక్తి రంగంలో అభివృద్ధి ఉంటుందని, ఉపయోగంగా [illegible] అనుకుంటాము. కానీ మన రాష్ట్రంలో దురదృష్టవశాత్తు థర్మల్ జనరేషన్ పరిస్థితి బాగా లేదు. ఎవరినో అనుకొని చెప్పడం కాదు. కొన్ని సంవత్సరాలుగా ఒక్క సింగల్ [illegible] థర్మల్ పవర్ జనరేట్ చేయలేదు. దాని వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నాము. [illegible] కాకుండా మనకు రమారమి 2600 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటే [illegible] విద్యుచ్ఛక్తిని, అంతంతమాత్రంగా వ్యవసాయానికి, డొమెస్టిక్ రంగంలో ఏ [illegible] లేకుండా, కొద్ది పరిశ్రమలకు కోత విధిస్తూ, వాడుకోవలసి ఉంది. ఈనాడు [illegible] విద్యుచ్ఛక్తి కేవలం 2100 మెగావాట్లు మాత్రమే. థర్మల్ జనరేషన్ 1100 మె[illegible] వస్తుంటే, హైడల్ జనరేషన్ మరొక 500 మెగావాట్లు వస్తే, సెంట్రల్ జనరేష[illegible] నుంచి మనకు రావలసిన వాటా 500 మెగావాట్లు – అంటే సుమారు 2,100 మె[illegible] మన అవసరాలకు ఉంటోంది. దాని నుంచే మనం మన అవసరాలను చూసుకో[illegible] నుంచే మేనేజ్ చేస్తున్నాము. ఊహించని రీతిలో, థర్మల్ పవర్ జనరేట్ చేసే కేంద్ర[illegible] రామగుండం నేషనల్ పవర్ స్టేషన్‌లో 500 మెగావాట్ల యూనిట్లు రెండు సెట్లు [illegible] లిగ్నైట్ కార్పొరేషన్‌లో 210 మెగావాట్ల సెట్ ఒకటి, మద్రాస్ అటామిక్ పవర్ [illegible] 235 మెగావాట్ల సెట్ పాతబడి, అనుకోకుండా ఇబ్బంది కలిగింది. అందువల్ల [illegible] వ్యవసాయానికి వారానికి ఒక రోజు పెట్టి చేస్తున్నామనే మాట ఆ రీత్యా అవసరం [illegible] మనవి చేస్తున్నాను. విద్యుచ్ఛక్తి ఉండి, సరఫరా సక్రమంగా, యధాప్రకారంగా ఉం[illegible]

నిర్లక్ష్యం చేసి, ఈ రంగాన్ని విస్మరించలేదని తమద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రప్రభుత్వం బాధ్యత తీసుకున్నప్పటినుంచీ కూడా ముఖ్యమంత్రిగారు, రాష్ట్రప్రభుత్వమూ కూడా తీవ్రంగా ఆలోచించడం జరుగుతూనే ఉంది. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదన, ఇరిగేషన్ కోసం ఈ రెండు రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి తగు మొత్తంలో నిధులు కేటాయించాలి. 1990–91 లో వచ్చే వార్షిక ప్రణాళికలో 50 శాతానికి తగ్గకుండా, ఈ రెండు ప్రాధాన్యతా రంగాలకు డబ్బు కేటాయిస్తే, కనీసం భవిష్యత్తులో అయినా బాగా ఉంటుందనే ఆలోచిస్తున్నాము. కొందరు గౌరవ సభ్యులు చెప్పారు: 'రోశయ్యగారు కోత లేకుండా చూస్తామని అన్నారనే' చెప్పారు. ఆ మాట నేను ఎక్కడా చెప్పలేదు. ఎట్లా చూశారో ఏమో? మళ్లీ ఒకసారి చూడమనండి. నేను చెప్పింది ఒక్కటే. ఈ సీజన్ వరకూ తప్పదు. ఇబ్బందులున్నాయి అని చెప్పాను. తెల్లవారేసరికి చక్కదిద్ద డానికి మంత్రశక్తి మనకు లేదు. ఒకవేళ రాష్ట్రప్రభుత్వం వద్ద డబ్బు ఉండి, కేటాయించినా కానీ విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు సావకాశం లేదు. ఇది మార్కెట్‌లో దొరికే సరుకు కాదు. మనం ఎక్కడ నుంచి అయినా తీసుకోవాలన్నా సాధ్యం కాదు. ఉదాహరణకు చెప్పాలంటే మన పొరుగు రాష్ట్రం మహారాష్ట్ర ఉంది. తాత్కాలికంగా అన్నా వారు మనకంటే బ్రహ్మాండంగా ఉన్నారని చెప్పలేము కానీ వారి పరిస్థితి తప్పకుండా మనకంటే బాగా ఉందనే చెప్పాలి. వారు రాత్రి 11 గంటల నుంచి 5 గంటల వరకు అవసరమయితే మిగులు విద్యుచ్ఛక్తి నుంచి ఇవ్వగలము అని చెప్పారు. చెప్పినా కానీ దురదృష్టవశాత్తు డైరెక్టుగా వారి నుంచి డ్రా చేసుకోడానికి కావలసిన లైన్స్ మనకు లేవు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆగస్టు–సెప్టెంబరు నెలలలోగా చంద్రాపూర్ నుంచి రామగుండం థర్మల్ స్టేషనుకి లైన్స్ వేసి, వారి వద్ద సర్‌ప్లస్ ఉంటే ఆ సహాయాన్ని అందుకోడానికి కావలసిన లైన్స్ కోసం ప్రాధాన్యత ఇచ్చి, వాటిని పూర్తి చేయాలని థర్మల్ పవర్ స్టేషనుని కోరాము. బోర్డు వారు పదేపదే అడుగుతున్నారు. దాని మీద కూడా ఆలోచిస్తున్నాము. అంతే కాకుండా లెజిస్లేటర్స్‌కు అందరికీకూడా విద్యుదీకరణ విషయంలో జనరల్‌గా ఎక్కడెక్కడయితే విద్యుచ్ఛక్తి లేని గ్రామాలున్నాయో, వాటి విషయంలో అడగడానికి ఇండివిడ్యువల్‌గా రేపో, ఎల్లుండో లెటర్స్ వ్రాయబోతున్నాము. వారి దృష్టిలో ప్రాధాన్యత ఇవ్వవలసిన గ్రామాలు ఉంటే, దయచేసి వారు ప్రభుత్వానికి తెలియచేస్తే, బోర్డుకు చెప్పి, తగిన సహాయం చేస్తా మని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా మిత్రులు కొందరు ఆర్.ఇ.సి.కి ఇంకా ప్రపోజల్స్ వర్కవుట్ చేయాలని అన్నారు. నేను విచారంతో మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో గల ఆర్.ఇ.సి. సొసైటీలు, వాటి నిర్వహణ, వాటి పరిస్థితి అంత సంతృప్తికరంగా లేవు. ఏవో ఒకటో, రెండో చక్కగా నడుస్తున్నాయి. మిగతా వాటి పరిస్థితి ఆవేదన కలిగిస్తుంది. వాటి భారాన్ని ఎలక్ట్రిసిటీ బోర్డు అంటే రాష్ట్రప్రభుత్వమే నిర్వహించివలసిన అవసరముంది. ఎంతసేపూ, బోర్డు ఆలోచించినా, మనం ఆలోచించినా, కనెక్షన్స్ ప్రాపర్‌గా ఇచ్చి – విత్ అథారటీ, ఇచ్చినవి 10 లక్షల 34 వేల వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయని గౌరవ సభ్యులు ఉపనాయకులు చెప్పారు. ఇది లెక్కలో గల మాట. లెక్కలో లేని పంపుసెట్లు చాలా పెద్ద సంఖ్యలో ఉన్నాయనేది గౌరవ సభ్యులు తెలుసుకోవాలి. నేను ఏ జిల్లాలో అయినా ఇన్ని వేల పంపుసెట్లు ఇల్లీగల్‌గా పని చేస్తున్నాయి అంటే, ఆ జిల్లాలో గల పెద్దలకు ఆవేదన కలుగుతుందనే ఉద్దేశంతో పేరు చెప్పడం లేదు. నేను ఈ బాధ్యత తీసుకుని ఒక నెలా

పదిహేను రోజులయింది. బోర్డు అధికారులతో మాట్లాడుతూ, కొన్ని జిల్లాలలో ఈ విధంగా ఇల్లీగల్‌గా కనెక్షన్స్ ఉన్నాయి, రాష్ట్రం మొత్తం మీద చూసినట్లయితే లక్షల సంఖ్యలో ఇల్లీగల్ పంపుసెట్లున్నాయి అని చెప్పడం జరిగింది. అవి క్రిందగల అధికారులకూ తెలుసు, వాడుకునే రైతులకూ తెలుసు. ఇట్లా వాడుకుంటున్న పవర్‌కు వారు ఒక్క పైసా కూడా చెల్లించడం లేదు. ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల మీద ఓవర్ లోడ్ అయి, వారు ఇబ్బంది పడుతున్నారు. లీగల్‌గా కనెక్షన్లు తీసుకున్న వారు ఇబ్బందిపడుతున్నారు. ఏదేమయినా కొంత ఎక్సర్‌సైజ్ చేసి అవసరమయితే ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టి, అవసరమయితే సబ్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేసి, స్టెబిలైజ్ చేయాలి. ఎంత నష్టం వస్తుందో, ఏం చేయాలో అనే ఆలోచనలు మేము చేస్తున్నాము. .

అంతేకాకుండా రాఘవరెడ్డిగారు ప్రత్యేకంగా నల్గొండ జిల్లాలో ఒక ట్రాన్స్‌ఫార్మర్ 10.20
కాలిపోతే – దానిని రీప్లేస్ చేయమని ఉత్తరం ఇచ్చినప్పటికీ దానిని అమలు చేయలేదని ఉ.
అన్నారు. తప్పకుండా వెంటనే బోర్డు అధికారులకు ఆ మాట చెబుతాను. ఇలాంటివి ఉంటే ఇవ్వాళ చెప్పవచ్చు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:– అధ్యక్షా, పాయింట్ ఆఫ ఇన్ఫర్మేషన్ అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– రాఘవరెడ్డిగారూ మీరు దయచేసి కూర్చోండి. పూర్తి స్టేట్‌మెంట్ మంత్రిగారిని ఇవ్వనివ్వండి. ఇంటరప్షన్సు వద్దు.

శ్రీ కె. రోశయ్య:– ఇంకా ఏదయినా సరే, ఎవరయినా సరే స్పెసిఫిక్‌గా ఉంటే ఈరోజు చెబితే అధికారులకు వెంటనే అటెండుకావాలని చెప్పి మీకు వెంటనే వారి వద్ద నుంచి సమాధానం చెప్పించి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాను. లేదా రేపు కలిసినప్పుడు ఇవ్వండి. సభ అందరి భావన ఒక్కటే. ప్రాంతీయ విబేధాలు కానీ, పార్టీలు కానీ లేవు. అందరి ఆలోచనా కూడా వ్యవసాయ రంగానికి ఇబ్బంది లేకుండా సాగించాలన్న మాటే. ఆ ఉద్దేశ్యంతోనే ఈ ప్రభుత్వం కూడా 417 ఇండస్ట్రియల్ యూనిట్స్‌ను ఎఫెక్టు చేసేటట్లు కోత పెట్టాము. కానీ కొన్ని అనుకోని కారణాల వల్ల ఇవ్వాళ కేంద్రం నుంచే మనకు లభ్యం అయ్యేవానిలో 700 మెగావాట్లు రావలసి ఉండగా – సెట్స్ చెడిపోయినందువల్ల కేవలం 200 మెగావాట్లు మాత్రమే మనం పొందగలుగుతున్నాము. ఒక్కసారిగా సడెన్‌గా 500 అందవలసింది రాకుండా కేంద్రం నుంచే రావలసిన వాటా అందకుండా ఆగిపోయినందు వల్ల తాత్కాలికమయిన ఇబ్బందులున్నాయి. నేను మరొక మాట కూడా చెబుతాను. ఈ ప్రభుత్వానికి ఒక స్పష్టమయిన అవగాహన లేకుండా – మీరందరూ చెప్పినా వినకుండా వ్యతిరేకంగా నడిచే ధోరణి మాత్రం లేదు. మీ సలహాలను చెప్పండి. రేపు మీ వద్ద పెడతాను. రేపు ఒక్కరోజే కాదు. అవసరం అయితే విద్యుచ్ఛక్తి సరఫరాలో ఉన్న ఇబ్బందులను రెండు మూడు నెలలకు ఒకసారి ఉన్న పరిస్థితులను అందరమూ కూర్చుని, మీ ముందు పెట్టినప్పుడు మీరు ప్రయారిటీ ఫిక్స్ చేయండి. ఏ రంగానికి ఎలా పెట్టాలీ అన్నది చెప్పండి. మాకేమీ అభ్యంతరం లేదు నేను రేపు కూడా చెప్పబోయే మాట ఒక్కటే. ఉన్న విద్యుచ్ఛక్తి ఇదీ దీనిని ఎలా వాడుకుందాము? అవశ్యం మీ సలహాలను ఇవ్వండి కానీ

ఇవ్వాళ రాష్ట్రంలో ఉన్న పరిస్థితి వల్ల, కొరతవల్ల ప్రజానీకం ఇబ్బందులపాలవుతున్నారన్న మాట మీరు కూడా ఆందోళన పడుతున్నారు ప్రత్యేకంగా కొందరు పెద్దలు గౌరవనీయులు కొంచెం ఆలస్యంగానయినా చాలా ఇబ్బందిగా ఉంది అన్న మాట గుర్తించినందుకు వారికి నేను ధన్యవాదాలు చెబుతున్నాను. విద్యుచ్ఛక్తి రంగానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నదే కాంగ్రెసు పార్టీ ప్రతిపక్షంలో కూర్చునప్పుడు చెప్పింది, ఇవ్వాళ ప్రభుత్వ పక్షంగా అదే మాటకు కట్టుబడి, మార్పు లేకుండా అదే ధోరణిలో ఆలోచన చేస్తూ విద్యుత్ రంగానికి ఇరిగేషన్‌కు 50 శాతం వరకూ అయినా . .

(శ్రీ కె విద్యాధర రావు, శ్రీ రఘుమా రెడ్డి, చంద్రబాబునాయుడుగార్లు మాట్లాడడానికి ప్రయత్నం చేసినారు)

మిస్టర్ స్పీకర్:– మీరందరూ దయచేసి కూర్చోండి. ఇంకొక 304 ఉంది రూల్ 74 ఉంది. మధ్యలో అంతరాయం కలిగించవద్దు.

శ్రీ కె. రోశయ్య:– నాకు కొంచెం ఆశ్చర్యం ఒక రకంగా బాధ కూడా వేస్తున్నది ఈనాడు అన్ని వివరాలూ చెప్పే దానికి.....

(శ్రీ రఘుమారెడ్డిగారు లేచి ఏదో చెప్పబోయినారు)

మిస్టర్ స్పీకర్:– మీరు దయచేసి కూర్చోండి. నా పర్మిషన్ లేకుండా ఏమి మాట్లాడినా అది రికార్డులోకి పోదు. తక్కిన బిజినెస్ నడవాలంటే ఇంటరప్షన్స్ కూడదు

శ్రీ కె. రోశయ్య:– నేను దాచి పెట్టింది అంటూ ఏమీ లేదు. నేను తేటతెల్లంగా మీ ముందుంచుతున్నాను. ఉన్న విద్యుచ్ఛక్తి ఇదీ, ఇంత ఉంది. దీనిని ఏ రంగానికి ఎలా వాడుకుందాము అన్నది మీ ముందుంచాను. మీ సలహాలు కూడా చెప్పండి. మేము చేస్తున్న ఎక్సర్‌సయిజ్ ఇది. ఇబ్బందులు ఇవీ అని చెప్పాను. దీనిలో దాచి పెట్టింది ఏమీ లేదు. మరమరికలు లేవు. అసందర్భంగా చెప్పింది లేదు. చాలా స్పష్టంగా .....

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, అసలు పాయింటుకు జవాబు చెప్పమనండి. దెన్ న్లే .

మిస్టర్ స్పీకర్:– వారు చెప్పేది ఓపికగా వినండి. నో ఇంటరప్షన్స్.

శ్రీ కె. విద్యాధరరావు:– మేము అడిగిన ప్రశ్నకు సమాధానం లేకుండా ఉపన్యాసం చెప్పినందువల్ల ఏమిటి? గతంలో కూడా కొన్ని పర్యాయాలు జరిగింది. కోత ఎన్ని గంటలు పెట్టారు? ..... ఏమి జరుగుతోందిఅన్నది తెలుసుకోలేదా? అనాధర్రైజ్డ్‌గా డిపార్టుమెంటు చేస్తున్నదా? ఛీఫ్ ఇంజనీర్ చేస్తున్నారా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందా?

మిస్టర్ స్పీకర్:– ప్రతి సెంటెన్స్‌కు రిప్లయ్ ఇచ్చుకొంటూ పోతే టైం చాలదు.

శ్రీ కె. రోశయ్య:– నేను ఎవరు ఏమిమాట్లాడినప్పటికి కూడా సహనంగా వున్నాను. ఉన్న పరిస్థితులను వివరించాను ఎలక్ట్రిసిటీ బోర్డు అధికారపూర్వకంగా ప్రాసిల్వ

అనుమతితో 417 ఇండస్ట్రియల్ యూనిట్స్‌కు మాత్రమే ఎఫెక్టు అయ్యే రకంగా - డిమాండు మీద 40, 35 శాతం ఎనర్జీ మీద కోత విధించడం జరిగింది. వ్యవసాయ రంగానికి గానీ ఇంక ఏ రంగానికీ కూడా కోత లేదు. కొన్ని ఇబ్బందులున్నాయని చెప్పాను. కేంద్రం నుంచీ రావలసిన వాటాలో 500 మెగా వాట్లు ఒక్కసారిగా తగ్గిపోయి నందువల్ల సడెన్‌గా మనకు గత 15 రోజుల్లో కూడా వ్యవసాయ రంగానికి గానీ, మిగిలిన కొన్ని రంగాలకు కూడా ఇబ్బంది కలిగిందన్న మాట అంగీకరించాను. దాచి పెట్టిందేమీ లేదు. ఉన్న పరిస్థితిని .....

శ్రీ యం. రఘుమా రెడ్డి:- సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. అధ్యక్షా, మీరు రైతు బిడ్డ. రోశయ్యగారు రైతు కాదు .....

మిస్టర్ స్పీకర్:- నా పర్మిషన్ లేకుండా ఎవరు మాట్లాడినా అది రికార్డులలోకి పోదు. వారిని స్టేట్‌మెంటు పూర్తిగా ఇవ్వనివ్వండి. వారు పూర్తి చేసేవరకూ నేను ఎవరినీ ఎలౌ వేయను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దిసీజ్ నాట్ ది వే. వారు మాట్లాడుతున్నప్పుడు నేను చాలా మౌనంగా ఉన్నాను. మాటకు మాట అంటే కొంచెం బాధపడవలసిన పరిస్థితి వస్తున్నది. నా కంటే వారు వయసులో చిన్నవారు. వారు ఎప్పటి నుంచి రైతో నాకు తెలియదు కానీ. మాకు ఎన్నాళ్ళ నుంచో వ్యవసాయం ఉంది. నాకు తండ్రి దగ్గర నుంచీ వ్యవసాయం ఉంది. నాకు రైతు సమస్యలు తెలుసు. రైతు అంటే తెలిసిన వాడిని. నాకు చెప్పక్కర్లేదు మీరు.

(Interruptions)

Sir, this is not the way. That is not fair for any Member to make aspersions like that. ఆయనకు వ్యవసాయం తెలియదు, నాకు తెలుసు- అధ్యక్షా మీకు తెలుసు అన్న పద్ధతి గౌరవప్రదం కాదు. ఒకటికి నాలుగు పర్యాయాలు చెప్పాను. ఉన్న పరిస్థితి వివరించాను. దయచేసి మీ సలహాలు ఏమయినా ఉంటే ఇవ్వండి. ఉన్న పరిస్థితులలో ఇలా ఈ రకంగా చేస్తే ఇంకా మెరుగుగా ఉంటుందని చెప్పండి. కేంద్రం నుంచి రావలసిన వాటా 500 మెగావాట్లు తగ్గిపోయినా కూడా రైతుకు అన్‌ఇంటరప్టెడ్‌గా సరఫరా చేసే పద్ధతి ఏదయినా ఉంటే చెప్పండి. మేము అంగీకరించే దానికి సిద్ధంగా ఉన్నాము. రేపు మీ ఎదుట బోర్డు అధికారులు కూడా కూర్చుని ఉంటారు. పాయింటు టు పాయింటు ప్రత్యేకంగా ఏ ఏరియాలకు ఏ రకమయిన ఇబ్బందులున్నాయో, బోర్డుకు ఉన్న అసౌకర్యం ఏమిటీ అన్నది తెలుసుకొని, అంగీకరించడానికీ, చేయడానికీ వీలుంటే వెంటనే చేయమని చెబుతాను. మీ సలహాలన్నీ కూడా అవశ్యం తీసుకొంటాను. మీ సూచనలను పక్కకు నెట్టి వేయడం జరగదు. తెల్లవారేసరికి పరిస్థితి మెరుగుపరచేలా చేయ గలనని హామీ ఇచ్చి ఆంధ్ర ప్రజలను తప్పుదోవ పట్టించడం కానీ, మోసగించడం గానీ

ధర్మం కాదు. కానీ నేను పదే పదే చెప్పేది నెక్స్టు సీజన్ వచ్చేసరికి ఏ రకంగానయినా విద్యుత్ కొరతకు అసౌకర్యం లేనటువంటి వాతావరణం కలిగించేదానికి సర్వశక్తులూ ఒడ్డి అన్ని కోణాల నుంచే ప్రయత్నం చేస్తానని మనవి చేస్తున్నాను. నేను మనవి చేసేది ఈ ప్రభుత్వం, ఎలక్ట్రిసిటీ బోర్డు నడిచే నడకలో మీ సలహాలు ఏమి ఉన్నా చెప్పండి. మీ సలహాలను కూడా తగు పరిశీలన చేస్తామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వెంకటరావు (ముదినేపల్లి):– ఈ విద్యుత్ కోతకు సంబంధించి మంత్రి గారు సలహాలు అడిగారు. నేను ఒక విషయం మనవిచేస్తున్నాను. ఇదివరకు వెంగళరావు గారు, చెన్నారెడ్డిగారు, ముఖ్యమంత్రులుగా వున్నప్పుడు ఆస్టిరిటీ మెజర్స్ కొంత అమలు జరిపేవారు. గత ఏడు సంవత్సరాల నుంచి రైతులను ఇబ్బందులు పెట్టడం తప్ప ఆస్టిరిటీ మెజర్స్ ఎక్కడ అమలు చేయలేదు. దానికి ఉదాహరణగా రెండు విషయాలు చెబుతున్నాను. సినిమా హాల్స్ వాళ్లందరికి జనరేటర్స్ వున్నాయి. వారు సినిమా హాల్స్ వాళ్లకు విద్యుత్ యివ్వవలసిన అవసరం లేదు. వాళ్లను జనరేటర్స్‌తో నడుపుకోమనండి. అలాగే షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ కొన్ని లక్షలు ఈ రాష్ట్రంలో వున్నాయి. రాత్రి 10 గంటల వరకు విద్యుత్ వాడుతున్నారు. వాళ్లకు 6 గంటల బదులు 2 గంటలు ఇచ్చి మిగతా సమయం అంతా వాళ్ల మార్గాలేవో వారినే చూసుకోమనండి. ఈవాళ వెస్టు బెంగాల్‌లో ఏ షాపుకు కూడా విద్యుత్ ఇచ్చే పద్ధతే లేదు. జనరేటర్‌లతోనే నడుపుతున్నారు. ఇక్కడ నాన్ ప్రొడక్టివ్ యాస్‌పెక్ట్స్ ఎక్కడయితే వున్నవో వాటి మీద పవర్ కట్ తీసుకోవలసిన అవసరం వున్నది. అలాగే అనేక రంగాలలో పవర్ కట్‌ను సీరియస్‌గా పెట్టవలసిన అవసరం వున్నది. అగ్రికల్చర్‌కు ఖచ్చితంగా విద్యుత్ యిచ్చితీరుతామనే మాట ఇదివరకు చెప్పారు. ఇప్పుడు కూడా చెప్పారు. దానిని కొనసాగించమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– 11 గంటల వరకే మనం బిజినెస్ అంతా చూసుకోవాలి ఇంకొక 304, రూల్ 74 వున్నది. రేపు ఇంజనీర్లు, ఆఫీసర్లతో ఒక సమావేశాన్నే ఏర్పాటు చేయబోతున్నాము. అప్పుడు విపులంగా మాట్లాడి ఒక నిర్ణయానికి రాగలుగుతారు. అందరిని అకామిడేట్ చేయడం కష్టం. నేను చాలా ప్రయత్నం చేసాను. ఇప్పుడు 304 తీసుకొందాము.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– క్లారిఫికేషన్స్‌లేకుంటే ఎలా? ఇది ఎక్కడి న్యాయం. క్లారిఫికేషన్స్‌కు అవకాశం యివ్వండి. దయచేసి వినండి. షార్ట్ డిస్కషన్‌కు అలొవ్ చేయండి.

మిస్టర్ స్పీకర్:– మీరు మాట్లాడడానికి నేను పర్మిషన్ ఇవ్వలేదు. ఏమి మాట్లాడిన రికార్డులోకి వెళ్లదు దయచేసి కూర్చోండి. ఉద్రేకాలు అవసరం లేదు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:– గౌరవనీయులైన ప్రతిపక్ష ఉపనాయకులు నేను తప్పు దారి పట్టించానని అన్నారు. తప్పుదారి పట్టించే ప్రయత్నం, అలాంటి భావన నాకు లేదు. తాత్కాలికమైన కోతకు, తాత్కాలికమైన ఇబ్బందికి చాలా వ్యత్యాసం వున్నది. అవి బహుశ వారికి తెలియని విషయం కాదు.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

(ప్రతిపక్ష స్థానం నుండి కొందరుసభ్యులు ఒకేసారి లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు డిస్‌కషన్ ఏమీ లేదు. దయచేసి కూర్చోండి. వేరే బిజినెస్ చాలా వున్నది. కనుక సహకరించండి. ఇప్పుడికే చాలా చర్చించారు. రేపు ఇంజనీర్లతో సమావేశమయినప్పుడు విపులంగా చర్చించడానికి అవకాశం ఇస్తున్నాము.

శ్రీ ఎన్.టి. రామారావు:– అధ్యక్షా, ఇది చాలా అత్యంత తీవ్రమైన సమస్య అని అందరికి తెలుసు. ఇదివరకు ఇంతకంటే అధ్వాన్నమైన సంవత్సరాలలో ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు కూడా రైతును పూర్తిగా గుర్తించాము. వారికి కోత విధించ లేదు.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

కానీ ఈనాడు పేపరులో చూస్తున్నాము. జరుగుతూ వున్నది కూడా. మరి రొటేషన్ సిస్టమ్ మీద ఈనాడు పవర్ ఇవ్వడం జరుగుతూ వున్నది. కొంత మందికి 6 గంటల నుంచి 11 గంటల వరకు, కొంత మందికి 2 గంటల నుంచి 7 గంటల వరకు యివ్వడం జరుగు తున్నది. ఈ విషయంలో ప్రజలందరు కూడా ఆందోళనపడుతున్నారు. పేద ప్రజానీకానికి, పేద రైతులకు మంత్రిగారు ఈ సభ ద్వారా హామీ యివ్వవలసిన అవసరం వున్నది. ఇది కేవలం ఏదో తేలిక సమస్యగా మనం తీసి వేయడం మంచిది కాదని సవినయంగా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– రేపు ఒక కమిటీని పిలిచారు. ఆ కమిటీకి ఆఫీసర్లు ఎన్నారు. శాసన సభ్యులను రమ్మని ఆహ్వానించారు. దయచేసి అక్కడ విపులంగా చర్చించవచ్చు. మనకు ఇప్పుడు సమయం లేదు.

(ప్రతిపక్షం నుంచి అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– 2 గంటలు డిస్‌కషన్‌కు అలౌవ్ చేయండి. మేము ఇంత ఆందోళన చెందుతూ వుంటే మంత్రిగారు నవ్వుతూ కూర్చున్నారంటే అది మా దురదృష్టము.

(ప్రతిపక్ష సభ్యులు అందరు లేచి ఒకసారి మాట్లాడడానికి ప్రయత్నించారు)

మిస్టర్ స్పీకర్:– దయచేసి కూర్చోండి. ఇంత మంది మాట్లాడితే ఏదీ రికార్డు లోకి వెళ్ళదు. మేము కూడా వినడం లేదు. సభాసాంప్రదాయం ఒకరి తరువాత ఒకరు లేచి

మాట్లాడాలి. గౌరవ ప్రతిపక్ష నాయకునికి అవకాశం ఇచ్చాను. ఇప్పుడు మీరందరు లేవడం భావ్యం కాదు దయచేసి కూర్చోండి వేరే బిజినెస్ జరగాలనా, లేదా చెప్పండి. ఇంకొక 304, రెండు, రూలు 74లు వున్నవి. మా ఇబ్బందిని కూడా గమనించండి.

శ్రీ ఎన్. యతిరాజారావు:– పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్?

మిస్టర్ స్పీకర్.– ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డర్, రూల్స్ నుంచి డీవియేట్ అయి....

శ్రీ ఎన్. యతిరాజారావు:– డీవియేట్ అయింది కాబట్టి చెబుతున్నాను తమరు మా ప్రతిపక్ష ఉప నాయకులు మాట్లాడిన మాటలు రికార్డులోకి వెళ్లవని అన్నప్పుడు ....

మిస్టర్ స్పీకర్:– నా పర్మిషన్ లేనిది ఎవరు మాట్లాడినా రికార్డులోకి వెళ్లదు.

శ్రీ ఎన్. యతిరాజారావు:– పవర్ మినిస్టరుగారు వారు చెప్పిన దానిని ఖండించుకుంటూ జవాబు యివ్వడం జరుగుతూ వున్నది. అది సరైనది కాదు.

మిస్టర్ స్పీకర్:– నేను పర్మిషన్ ఇచ్చాను. వారు మాట్లాడారు. 11 గంటల తరువాత ఒక్క నిమిషం కూడా 304, రూల్ 74 డిస్కషన్ వుండదు. మీ ఇష్టం. నేను ఇంక అలౌవ్ చేయను. క్లారిఫికేషన్స్ లేవు. నెక్స్ట్ 304 (2) తీసుకొందాము

(2) జిల్లా ఎంపిక సంఘాలచే ఉపాధ్యాయుల ఎంపికను గూర్చి:

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీలు గత సంవత్సరంలో ముఖ్యంగా ఈ పంచాయతీ రాజ్‌లలో వున్న స్కూల్స్‌లో, ప్రైస్కూల్స్‌లో వుండే ఖాళీలను భర్తీ చేసే వుద్దేశ్యంతో అభ్యర్థులను పిలిచి వారికి వ్రాత పరీక్షలు నిర్వహించి, తరువాత ఇంటర్వ్యూలు చేసి సెలక్ట్ చేయడం జరిగింది. ఆ సెలక్షన్ చేసిన తరువాత చాలా మందికి ఉద్యోగాలు అక్కడక్కడ యివ్వడం జరిగింది. ఇంకా అనేకమైన ఉద్యోగాలు [illegible] వుండి పోయాయి. వాటిని భర్తీ చేయవలసిన అవసరం వున్నది. ఈ రోజు ఉపాధ్యాయులు లేని స్కూల్స్ ప్రత్యేకంగా పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో అనేకం వున్నాయి. అయితే అట్టి డిస్ట్రిక్ట్ సెలక్షను కమిటీలు ఎవరైతే అభ్యర్థులను సెలక్ట్ చేశారో, వారిని రిజర్వ్‌లో పెట్టడమో లేకపోతే సెలెక్టెడ్ క్యాండిడేట్స్‌ను అట్లాగే వుంచడమో చేయడం వల్ల ఆ ఖాళీలను అదే విధంగా వుంచారు. ఆ ఖాళీలను భర్తీ చేయకుండా .. ..

మిస్టర్ స్పీకర్:– నర్సిరెడ్డిగారు ఒక నిముషం దయచేసి అందరు కూర్చోండి.

(3) రాష్ట్రంలో విద్యుత్ కోతను గురించి-

శ్రీ ఎన్. [illegible] రామారావు:– అధ్యక్షా, దయచేసి తమకు మనవి చేస్తున్నాను. రైతుల పక్ష[illegible]తో మేము మాట్లాడుతున్నాము. అన్నదాతల గురించిన విషయము మాట్లాడకుండా వేరే విషయము మాట్లాడడం సమంజసము కాదు తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేస్తున్నాము. ము[illegible]గా[illegible] గౌరవప్రదంగా లేచి వ్యవసాయదారులకు పవరు కట్

వుండదని, అందరికి పూర్తి సహాయం చేస్తుంది ప్రభుత్వము అని హామీ యిస్తే తప్ప మాకు తృప్తి లేదని మనవి చేస్తున్నాను. దయచేసి ఏ విధంగా నిర్ణయం చేస్తారో, పేదవారి పట్ల దారి చూపండి.

మిస్టర్ స్పీకర్:- మనకున్న బిజినెస్ - రెండు 304, రెండు 74 వున్నవి. 11 గంటల తరువాత తక్కిన బిజినెస్ చేయవలసి వుంది. మీరు కోఆపరేట్ చేయండి. తొందరపడకండి. చంద్రబాబునాయుడుగారూ, దయచేసి మీరు కూర్చోండి. I have to transact the entire business. Please resume your seat. రేపు సమావేశము పెట్టారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, హౌస్‌లో 304కి సమాధానము యివ్వకుండా రేపు సమావేశము పెట్టడం ఏమిటి? ఇవాళ ఎస్యూర్ చేయమనండి యీ శాసన సభలో. He must give assurance today. మా రవీంద్రరెడ్డిగారు ఇ.ఇ.సి. గురించి అడిగితే వారు ఆర్ ఇ.సి. గురించి సమాధానం చెబితే ఎట్లా?

Mr. Speaker:- I cannot compel him to answer you. You cannot ask for further clarifications.

Sri Ch. Vidyasagar Rao:- Sir, You must come to our rescue. మీరు వేరే సబ్జెక్టుకు పోతే ఎట్లా? ఆయన వద్ద ఏ సమాధానం వుందో స్పష్టంగా చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- నేను రెండవ ఐటమ్ పిలిచాను. ఆయన చెబుతున్నాడు. తక్కిన బిజినెస్ కూడ ముఖ్యమైనదే. చాలా టైము యిచ్చాను. సమస్య తీవ్రతను ఎవరు కాదనడం లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఇవాళ రేపు అసెంబ్లీ వుంది. రేపు మీటింగు పెట్టాము మీరందరు చెప్పండి అంటే యిక్కడ అందరి అభిప్రాయాలు చెప్పాము. రైతులకు కట్ వుండకూడదని అందరు కూడ తెలియజేశారు. అందరి అభిప్రాయము విన్న తరువాత, వారు యీ సభ ద్వారా రైతులకు హామీ యివ్వాలి. లేకపోతే మా తీవ్ర అసమ్మతిని వ్యక్తము చేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:- నేను రెండవ ఐటమ్‌ను పిలిచాను. దయచేసి సహకరించాలి. మీరు చెప్పారు, వారి నోటీసుకు పోయింది. పట్టుదల వుంటే ఎట్లా?

శ్రీ కె. విద్యాధరరావు:- హౌస్‌ను తప్పుదారి పట్టిస్తున్నారు - మంత్రిగారు - సమాధానం చెప్పాలి. ఎంత పవర్ కట్ పెట్టారో చెప్పమనండి .....

Mr. Speaker:- I have already called the second item on the Agenda. దయచేసి వినండి.

(ఇంటరప్షన్స్)

రెండు 304 వున్నది, రెండు రూలు 74 వున్నవి. ఇంకా పది నిమిషాల టైము వుంది. దయచేసి సహకరించండి. వారు స్టేటుమెంటు యిచ్చారు. మీరు విన్నారు. మళ్లీ క్లారిఫికేషన్సు అంటే కాదు. అల్రెడీ నెంబరు 2 ఇటం పిలిచాను. నర్సిరెడ్డిగారు దాని మీద మాట్లాడుతున్నారు. దయచేసి క్లారిఫికేషన్సు అడగకండి. నర్సిరెడ్డిగారు కంటిన్యూ చేయండి.

(ఇంటరప్షన్స్)

I won't allow anybody to talk. Please resume your seats.

(Interruptions)

I am helpless. I have already called the second item on the Agenda. I cannot go back. Sri C. Narsi Reddy is on his legs. I request the Hon'ble Deputy Leader of the Opposition to co-operate with me. Please resume your seat.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరు అనుమతి యిస్తే ఒక మాట చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- వారు ఎస్యూరెన్సు అంటున్నారు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ప్రభుత్వానికి రైతులను యిబ్బంది పెట్టాలని గాని మరొకరిని యిబ్బంది పెట్టాలని గాని భావం లేదు. లెటజ్ బి వెరీ క్లియర్. నెల 18 రోజుల నాడు వచ్చినటువంటి ప్రభుత్వం ఒక ప్రాజక్టు పూర్తి చేసి ఆ విద్యుచ్ఛక్తిని ఎవరికో యిస్తున్న మాట కాదు. ఉన్నటువంటి విద్యుత్‌ను how best we can utilise it...

(ఇంటరప్షన్స్)

యిది పద్ధతి కాదు. నేను మాట్లాడను. నాకు అనవసరము.

(ఇంటరప్షన్స్)

యింకొక మాట చెప్పాలంటే, నేను యిందాకటినుండి చాలా రెస్ట్రైన్డ్‌గా మాట్లాడుతున్నాను. ఏడు సంవత్సరాలు యీ రాష్ట్రాన్ని తగలబెట్టి ఒక్క మెగా వాట్ విద్యుచ్ఛక్తి లేకుండా సర్వ నాశనం చేసి, యిప్పుడు వారేదో రైతులకు ఛాంపియన్స్, మేము రైతులకు సహాయం చేయని వారమటండి. చార్జెస్ ఎవరు పెంచారో చెప్పమనండి. ఈ ప్రభుత్వం పెంచింది? ఏ గౌరవనీయ సభ్యుడిన్నైనా చెప్పమనండి. ఈ ప్రభుత్వము పెంచిన ఛార్జీలను - గత ప్రభుత్వమువారు నాలుగు రోజుల్లో పోతామనగా పెంచితే - తగ్గించడానికి సీరియస్‌గా ఆలోచన చేస్తున్నది - మీరా మాట్లాడేది?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- తగ్గించండి. We will welcome you.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, మేము విధించిన పవర్ కట్ రిపీటెడ్‌గా చెప్పాము. పవర్ కట్ రైతులకు పెట్టి లేదు. కట్ యాజ్ డిఫరెంట్. ఇవాళ వున్నటువంటి యిబ్బందుల వల్ల అలా జరుగుతుందనే మాట చెప్పాను There is no power cut as such on the agricultural sector. కాని విద్యుచ్ఛక్తి లేనందువల్ల యివాళ రైతులు కూడ యిబ్బందులకు గురి అవుతున్నారు. 500 మెగావాట్స్ పవర్ .....

(ఇంటరప్షన్స్)

మరొక మాట చెబుతున్నాను. ప్రతి పాయింటుకు క్లారిఫికేషను యిచ్చే దానికి ప్రయత్నం చేశాను. కొంత సహనముతో వినండి, చెబుతాను. ఉత్తర్వులు యిచ్చారన్నారు, పెంచారని గౌరవ సభ్యులు చెప్పారు. గత 3-11-1989 నాడు చార్జెస్ పెంచారు. మేము వుత్తర్వులు యిచ్చామా అని అడుగుతున్నాను. చార్జెస్ పెంచారనే ఆరోపణ చేసే మిత్రులు ఆ తేదీ చెబితే బాగుంటుంది, ఆ మాత్రము ఓపిక లేకపోతే ఎట్లా? మేము కాదు పెంచింది.

(ఇంటరప్షన్స్)

**Mr. Speaker:-** No interruptions please. Let the Minister complete his clarification.

శ్రీ కె. రోశయ్య:– ఎవరు పెంచినా ప్రభుత్వమనేది కంటిన్యూస్ ప్రాసెస్. మేము ఆలోచిస్తున్నాము. ప్రజానీకము యిబ్బందుల పాలు అవుతున్నారని అనేక మంది గౌరవ సభ్యులు చెప్పినప్పుడు నేను ముఖ్యమంత్రిగారి సలహా తీసుకొని తప్పనిసరిగా దీనిని ఎలా రేషనలైజ్ చేసి తగ్గించడానికి వీలుందోనని చూస్తున్నాము. ఏ ప్రభుత్వము పెట్టినా, ఎవరు పెట్టినా యివాళ పరిపాలన చేసే బాధ్యత యీ ప్రభుత్వానికి వున్నప్పుడు ప్రజల సంక్షేమం చూడాలి గాబట్టి వారి యిబ్బందులు తగ్గించాలి గాబట్టి We are seriously considering how to reduce it. అనే మాట కూడ మనవి చేశాను. అలాగే వున్నటువంటి కొద్దిపాటి విద్యుచ్ఛక్తిలో వ్యవసాయానికి ప్రాధాన్యత యిస్తూ వ్యవసాయం మీద నేరుగా కోత పెట్టకుండా – మిగిలిన సెక్టార్సులో గౌరవ పాలుడగు వెంకటరావుగారు ఎన్నో సూచనలు చేశారు, వారికి ధన్యవాదాలు – గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు, మిగతా నాయకులు కూడా సూచనలు యిస్తే, వెంకటరావుగారికి ఒకసారి ధన్యవాదాలు చెబితే, వారికి రెండుసార్లు ధన్యవాదాలు చెప్పడానికి తయారుగా వున్నాను. అలాంటివి అన్ని ఆలోచించి, ఆప్రియారిటీ మెజర్సు పెట్టుకొని పవర్ వేస్ట్ లేకుండా, ప్రైమ్ సెక్టారు అయినటువంటి అగ్రికల్చర్‌ను నెగ్లెక్ట్ చేయము. అగ్రికల్చర్‌కు ప్రాధాన్యత యిచ్చి యిబ్బంది లేకుండా చేయడానికి సర్వ శక్తులు వినియోగించే ప్రయత్నం చేస్తున్నామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):–అధ్యక్షా, టారిఫ్ పెంచింది తగ్గిస్తామంటున్నారు సంతోషం. అది సమస్య కాదు. ఇప్పుడు మనకు సమస్య పవర్ కట్ మీద వస్తున్నది. రైతులకు అన్‌యింటరప్టెడ్‌గా పవరు కట్ లేకుండా సప్లయి చేస్తున్నారా లేదా అనేది హామీ యిస్తే మంచింది. లేకపోతే సత్సాంప్రదాయం లేకుండా యీ సభలో ఏదో అనవసరంగా జరిగే పరిస్థితులు వున్నవి. లేకపోతే అర గంట డిస్కషన్‌కు అయినా రేపు ఎలా చెయ్యండి

మిస్టర్ స్పీకర్:– సమయం లేదు.

(Mr. K. Vidyadhara Rao rose to speak)

Mr. Vidyadhara Rao, whenever you want to speak, you must draw my attention. You have no prerogative right to speak as and when you like. The Leader of the Opposition has got that privilege; you have no such privilege.

శ్రీ కె. విద్యాధరరావు:– Sir, I want one clarification ....... మేము అడిగిన దానికి ఒక్క దానికి సమాధానం రావడం లేదు.

Mr. Speaker:- Please resume your seat. When another Member is on his legs, what right have you got to interfere?

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారు స్పష్టంగా సమాధానం చెబితే – మిగతా విషయాలు అన్నీ అందులో యిమిడి వున్నవి – అవి అన్నీ గాకుండా డైరెక్ట్‌గా అగ్రికల్చర్‌కు అన్‌యింటరప్టెడ్‌గా యిస్తారా లేదా అనేది కావాలి. ఎస్యూరెన్సు ఇవ్వండి. ఆగిపోతుంది. లేకపోతే రేపు అర గంట డిస్కషన్‌కు పర్మిషను యివ్వండి. ఏదైనా పర్వాలేదు.

శ్రీ కె. రోశయ్య:– గౌరవనీయులైన పెద్దలు నాగేశ్వరరావుగారు కాని మిగిలిన వారు కాని చెబుతున్నటువంటి మాట యేమిటంటే, స్పష్టంగా, అన్‌యింటరెప్టెడ్‌గా యిస్తామని చెప్పమని నన్ను కోరుతున్నారు. పవర్ పొజిషన్ గురించి తమ ద్వారా తెలియ జేసినాను. 500 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కేంద్రం వాటా నుంచి రావలసింది సెట్స్ పాడై పోవడంవల్ల రావడం లేదని చెప్పినాను. రానటువంటి పరిస్థితిలో డిమాండుకు తగినటు వంటి విద్యుచ్ఛక్తి లేకుండా ఏ మాత్రం కూడా కోత లేకుండా అన్‌యింటరప్టెడ్ కోత అనే మాట మరల చెబుతున్నాను. This Government is not for imposing cut in agricultural sector. అది కాదు మా యిన్‌టెన్షను. కాని అసౌకర్యం ఉంది. ఈ కొద్దిపాటి విద్యుచ్ఛక్తి ఉన్నప్పుడు యేమి చేయాలి? ఈ సభలో నేను అన్‌యింటరప్టెడ్‌గా యిస్తానని హామీ యిచ్చి రేపు ఆ హామీని నిలుపుకోవాలని సభ, తమరు కోరుకుంటారా? లేకపోతే యిక్కడ చెప్పి రేపు బయటకు వెళ్ళిన తర్వాత ఎట్లాగో సాగిపోతుందని అంటారా అన్నది, అది మా పద్ధతి కాదు. ఇప్పుడున్నటువంటి విద్యుచ్ఛక్తికి సంబంధించి మీరు సలహా యివ్వండి. నాగేశ్వరరావుగారిని రేపు కాదు, యీనాడు రమ్మనండి. బోర్డులో పవర్ పొజిషన్ గురించి వివరం యిస్తాను. వారినొక ఆర్డరు పాస్ చేయమనండి, నేను గుడ్డిగా సంతకం పెట్టడానికి తయారుగా ఉన్నాను. వారి సలహాను కాదనడానికి కాదు, లేనటువంటి దానిని ఉన్నట్లుగా భావించి యెవరికీ కోత ఉండదు, అందరికీ సర్వం సుభిక్షంగా ఇండేటట్లు చేస్తామని చెప్పడానికి నాకేమి శక్తి ఉంది? ఉన్నది పంచాలి. వారు సలహాలు

యిస్తామంటే యివ్వమనండి. సలవ ౫ యివ్వము, రేపు మీటింగు అవసరం లేదు. అంటే అది వారి యిష్టం. వారి సలహాలు కావాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నేను ఒక సూచన చేస్తున్నాను. మంత్రిగారు యేమి చెబుతున్నారంటే "మాకు ఉన్నటువంటి కరెంటు కొద్దిగా ఉంది, దానిని ఎట్లా సర్దుబాటు చేయాలి అంటున్నారు, రైతులకు కరెంటు కోత పెడతారా? లేదా అని అడుగుతున్నాను. వారేమంటున్నారంటే అసలు కోత పెట్టము కాని ఉన్న కరెంటు సర్దుతాము అంటున్నారు. రైతులకు ఫిబ్రవరి, మార్చి వరకు కరెంటు అవసరం ఉంటుంది కనుక అప్పటివరకు యిచ్చి, ఏప్రియల్ తర్వాత కోత విధించిన యిబ్బంది లేదు. తర్వాత మిగిలిన వారికి యివ్వవచ్చును యిప్పుడు చెప్పడం ఇబ్బంది అనుకుంటే యీనాడు మధ్యాహ్నం మీటింగు పెట్టండి. ఆ మీటింగును రేపు పిలిచేది యీ రోజునే పిల్చి, అక్కడ ఒక అంగీకారానికి వస్తే మంచిది, లేకపోతే రేపు దీనిమీద చర్చించడానికి అర్ధగంటసేపు అవకాశం యివ్వండి కారణం యేమిటంటే రైతులు నాట్లు వేసుకున్నారు. వీరికి కరెంటు కోత విధించడానికి వీలులేదని అంటున్నారు కనుక యీ రోజు మధ్యాహ్నం మీటింగు పెట్టండి చర్చిస్తాము అప్పటికీ సంతృప్తి కలగకపోతే యీ విషయం రేపు సభలో వస్తుంది. లేకపోతే దీనిని రేపు సభలో అర్ధగంట చర్చించడానికి అవకాశం యివ్వండి. అప్పుడు సమస్య పరిష్కారం అవుతుంది.

శ్రీ కె. రోశయ్య.- అధ్యక్షా, నిన్న నేను వారితో వ్యక్తిగతంగా మాట్లాడినాను ఇప్పుడు కూడా వారి సలహాలు విన్నాను. యివన్నీ దృష్టిలో పెట్టుకొని మాట్లాడినాను అంటె అట్లా కాదు, యిక్కడనే దీనిని తేల్చి చెప్పాలంటే నేను సభను తప్పుదారి పట్టించేదానికి తయారుగా లేను ఉన్న పరిస్థితిని ఉన్నట్లుగా లెక్కవేసుకుని యెవరికీ యిబ్బంది లేకుండా చేస్తాను అనే తాహతు, శక్తి నాకు లేదు. ఉన్నటువంటి దానిలోనే పంపిణీ చేసి అవసరం అయితే పెద్ద యిండస్ట్రీస్‌కు యింకా కొంత [illegible] వ్యవసాయ రంగానికి [illegible]

శ్రీ ఎన్ రాఘవరెడ్డి.- నేను యిప్పుడే అనె [illegible]లేదు

శ్రీ కె. రోశయ్య.- వ్యవసాయ రంగానికి సాధ్యమైనంతవరకు యిబ్బంది [illegible] చేయాలనే తపన మాకు ఉంది. వారొక సూచన చేశారు. రైతులకు ఫిబ్రవరి మార్చి [illegible] కరెంటు యివ్వండి, తర్వాత వ్యవసాయ రంగానికి కోత పెట్టుకోండి అన్నారు I am [illegible] a technical person. నేను అది కూడా వారితో మాట్లాడినాను. నేను నిన్న వారి 23 మధ్యాహ్నం కూర్చుని చర్చిద్దామని చెప్పినాను. వారు యీనాడే [illegible] అంటున్నారు. అది యేమి ధర్మం?

Mr. Speaker:- Please co-operate to findout a [illegible].

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- వారి ప్రభుత్వం యీ సమస్యనే [illegible] [illegible] యీ రాష్ట్రంలో ఉన్న కరెంటు కొరతను వెంటనే సర్దుబాటు చేయడానికి [illegible] [illegible] 304 యిచ్చిన తర్వాత ప్రభుత్వపరంగా యింత సమయం వృథా [illegible] రైత

సమాధానం యెందుకు యివ్వడం లేదు? శాసన సభ ద్వారా ప్రజలను తప్పుత్రోవ పట్టించ డానికి వీలులేదు. ఎన్.టి.పి.సి. లో ఫెయిల్యూర్ వల్ల కరెంటు సప్లయి సరిగా కావడం లేదు మీరు ఒప్పుకున్నారు. కొంత కోత విధించడానికి తప్పనిసరి అంటే అగ్రికల్చరిస్ట్ల మీద యేమి కొత విధించనున్నారో స్పష్టం చేయండి. ఇది వ్యవసాయదారులకు మండలివారీగా కరపత్రాల ద్వారా తెలియజేయండి. మీరు చెప్పదలచుకున్నది 304 మేరకు చెప్పండి. ప్రభుత్వయంత్రాంగం మీ దగ్గర ఉంది. సరియైన సమాధానం చెప్పండి. రైతులు నాట్లు వేసుకున్నారు. వారి నాట్లు మాడిపోవలసిందేనా? మీరు రైతులకు కరెంటు యివ్వము, కోత లేదు అంటున్నారు. మీరు రైతులకు యే మేరకు కరెంటు యివ్వబోతున్నారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్:– గౌరవనీయులైన ప్రతిపక్షంలో ఉన్నవారు చెప్పినారు. గవర్న మెంటు స్టేటుమెంటు యిచ్చింది. చాలా సమయం అయింది. ఈ యిస్యూ 11.00 గంటలకు అయిపోవాలి. గం. 11.00 తర్వాత వేరే సబ్జెక్టుకు పోవాలి. ఇంకా దీనిని చర్చించడం వల్ల ప్రయోజనం ఉందా?

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:– ఈనాటి పరిస్థితులలో రైతులకు 3 ఫేజ్ పవర్ యిస్తున్నారో, లేదో చెప్పలేదు.

Mr. Speaker:- What all he has to say, he has said. Do not insist further. I cannot compel him.

శ్రీ ఎన్.టి. రామారావు:– అందరి అభిప్రాయాలు చెప్పినారు. ప్రతిపక్షంలో ఉన్న వారి అభిప్రాయాలు చెప్పినారు. రేపు మీటింగులో తేలుస్తామనేది యీ విధంగా మభ్య పెట్టడం, యీ లౌక్య వాదన, సంభాషణ మాకు వద్దు. మనకు తిండిపెట్టే అన్నదాత రైతుకు కరెంటు కోత ఉండదు, సహాయం చేస్తామని చెప్పాలి. లేకపోతే మేము వాకౌట్ చేస్తామని తెలియజేస్తున్నాను. వారికి కరెంటు యివ్వకపోతే .....

శ్రీ పి. నాగేశ్వరరావు:– హవుస్‌లో యిటువంటి తీవ్ర పరిమాణాలు సంభవించడం సంతోషం కాదు. రేపు దీనిని గురించి అర్ధగంట చర్చించడానికి అవకాశం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:– బి.ఏ.సి.లో హవుస్ బిజినెస్ 2 రోజులు ఉండాలని నిర్ణ యించినారు. There is a difficulty in extending the Session. చాలామంది చాలా విషయాలు చెప్పినారు. మినిస్టరుగారు నోట్ చేసుకున్నారు. ఇది సీరియస్ కాదని అనడం లేదు.....

శ్రీ పి. నాగేశ్వరరావు:– యింత హీటెడ్ డిబేట్ అయిన తర్వాత There must be some wayout.

Sri K. Rosaiah:- Sir, ప్రభుత్వం వైపు నుంచి ఉన్న పరిస్థితిని సవివరంగా చెప్పడానికి ప్రయత్నం చేసినాను. మిత్రులు యేదో ఒక స్టేటుమెంటు వ్రాసి దానిని చదవమంటే నాకు సాధ్యం కాదు. 11.00 గంటల తర్వాత ప్రభుత్వ కార్యక్రమం తీసుకోవలసి ఉందని తమరే చెప్పినారు.

మిస్టర్ స్పీకర్:- వారు దీనిమీద అర్థ గంట డిస్కషన్ కొరకు అడుగుతున్నారు.

Sri K. Rosaiah:- We are not prepared for it.

శ్రీ పి. నాగేశ్వరరావు:- దీనిని ఒప్పుకుంటే మంచి సాంప్రదాయాన్ని సృష్టించినట్లు అవుతుంది. మంత్రిగారు దీనిని ఒప్పుకోవాలి.

Mr. Speaker:- The House is adjourned for tea.

సభ తిరిగి ఉ. 11-15 గంటలకు సమావేశమైనది
(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభాకార్యక్రమము

Mr. Speaker:- The remaining notices under rule 304 and Calling Attention Motions are postponed to tommorrow.

## రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము
## (1) రాష్ట్రంలో విద్యుత్ కోతను గురించి.

శ్రీ యన్.టి. రామారావు:- అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రంలో రైతుల సమస్యల గురించి అడుగుతున్నాము. మంత్రిగారు అడిగిన విషయాల గురించి అంగీకరించని కారణంగా మేము సభ నుంచి వాకౌట్ చేస్తామని ఈ సభ ద్వారా మేము అన్నా వారు అంగీకరించని కారణంగా - రైతుల సమస్యలు నిర్లక్ష్యం చేయబడిన కారణంగా మేము మా పార్టీ తరఫు నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(శ్రీ యన్.టి. రామారావు మరియు తెలుగుదేశం పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

(ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి కేకలు వేశారు)

(ఈ సందర్భములో మాట్లాడడానికి శ్రీ టి. జీవన్‌రెడ్డిగారు లేచారు)

Mr. Speaker:- No comments - no comments; shouts please.

Any member speaking without my permission or member speaking sitting in his seat, I view very seriously. I will

take very serious note if the members speak sitting in the seat. It is my duty to enforce discipline and calm in the House. I cannot tolerate anybody making comments while sitting in his seat. Mr. Jeevan Reddy, please note, I take very serious note of such things. Such comments leisurely made while sitting in the seat would not continue long.

## సభా సమక్షములో వుంచిన పత్రములు

Sri C. Venkatesan (Secretary Legislature):- Sir, I beg to lay under rule 322 of the Rules of Procedure and Conduct of Business in The Andhra Pradesh Legislative Assembly, a copy of letter No. 1/25(3)/89/L-1, Dated 27-12-1989, from the Secretary-General, Lok Sabha together with a copy of the following:-

1. The Constitution (Sixty-second Amendment) Bill, 1989, as introduced in the Rajya Sabha.
2. Debates of the Rajya Sabha.
3. Debates of the Lokk Sabha.
4. The Constitution (Sixty-second Amendment) Bill, 1989, as passed by the Houses of parliament.

Mr. Speaker:- Papers laid.

రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము:

## రాష్ట్రంలో విద్యుత్ కోతను గురించి

(ఇంటరప్షన్స్)

(ప్రతిపక్షం వైపు నుంచి చాలమంది సభ్యులు లేచారు)

శ్రీ మహ్మద్ రజబలీ:- యిందాకటి ఇస్యూ మీద మాకు మాట్లాడడానికి అవకాశం యివ్వకుంటే ఎట్లాగండి.

మిస్టర్ స్పీకర్:- 11 గంటలు తరువాత మనం రెగ్యులర్ బిజినెస్ తీసుకుందామని 11 గంటల వరకు 304 మరియు 74 రూల్సు క్రింద తీసుకుని వచ్చిన నోటీసులు పూర్తి చేయాలనుకున్నాము.

శ్రీ పి. నాగేశ్వరరావు.- రికార్డ్సులోకి పోవాలి. నన్ను మాట్లాడ నివ్వండి. వారు వాకౌట్ చేశారు. మేము ముఖ్యమంత్రి యిచ్చినటువంటి స్టేటుమెంటును ప్రొటెస్టు చేస్తున్నాము. రికార్డ్సులో . పోవాలి

శ్రీ యన్. రాఘవరెడ్డి:– మంత్రిగారు యిచ్చిన స్టేటుమెంటులో – యిందాక మా సలహాలు తీసుకోవాలన్నప్పుడు మేము చెప్పాము. రేపు సాయంత్రము మాతో మీటింగు పెట్టిన తర్వాత యిక సెషను ఉండదు. మేము కోరేది ఏమిటంటే – రైతులు నాట్లు వేసుకున్నారు, వారి వరకైనా కోత పెట్టకుండా ఉండాలనేది మేము కోరేది. మనకు ఉన్న ట్రాన్సుఫార్మర్లు యిప్పటికే ఓవరులోడుతో ఉన్నాయి కాబట్టి – జిల్లాకు 100 మెగావాట్లలో ఏ 10, 15 కోత పెడతామని చెప్పండి. మొత్తం అంతా కోత పెడుతున్నాం. గంటలు నిర్ణయించే పద్ధతి పెడతామని అంటున్నది. వారు ఏమి చెప్పారు అంటే 417 ఇండస్ట్రీస్‌కే కోత పెట్టాము, వ్యవసాయానికి కోత పెట్టలేదు అని అంటున్నారు. .....

మిస్టర్ స్పీకర్:– 11 గంటలకు ఆ బిజినెస్ అయిపోవాలి. 11 గంటలు తరువాత తక్కిన ఐటమ్స్ తీసుకోవాలని అనుకున్నాము.

శ్రీ యన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, తమరితో ఏకీభవిస్తున్నాను. రాష్ట్రములోని రైతులు తీవ్రమైన కరెంట్ కోత వలన తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. వారి తీవ్రమైన ఆందోళనను గమనించండి. రోజు రోజుకు కరెంట్ బంద్ పెడుతూ కరెంట్ కోత లేదు అంటే ఎట్లాగు? అందుకు మా పార్టీ తరఫున ప్రొటెస్టు తెలియచేస్తున్నాము.

మిస్టర్ స్పీకర్:– .... తమరు యిక ఎలక్ట్రిసిటీ మీద ఎంఫెసైజ్ చేయకండి. యిప్పుడు మనం రెగ్యులరు బిజినెస్ తీసుకున్నాము. యింకో సందర్భములో వస్తే దీని మీద మీరేదైనా అడగదలచుకుంటే అప్పుడు అడగవచ్చు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మా పార్టీపరంగా కూడా కొన్ని మాటలు చెప్ప 11.20
నివ్వండి. ఈనాడు రైతులందరు కూడా శాసనసభ జరుగుచున్నది, శాసన సభలో ఏమి ఉ.
చర్చిస్తారోననే ఆతురతతో రైతులు ఎదురు చూస్తూ వుంటారు. ప్రభుత్వానికి నా నిరసన ఏమిటంటే, కరెంటు కోతకు సంబంధించి 304 వచ్చినప్పుడు, మంత్రిగారు, రైతులకు ఏ మేరకు కరెంటు కోత వుంటుందో నిర్ణయం చేసి, దాని ప్రకారం ప్రభుత్వము ఈ సమయంలో విద్యుచ్ఛక్తి వస్తుందని కరపత్రాల ద్వారా రైతులకు ఒక వివరణ ఇచ్చివుంటే బాగుండేది. దాని ప్రకారం రైతులు ముందు జాగ్రత్తగా నడచుకునేదానికి వీలుకలిగేది. అటువంటి అవకాశాన్ని ప్రభుత్వము కలిగించకుండా, పూర్తిగా విఫలమైంది. కరెంటు కోత వుంటుందని పరోక్షంగా ఒప్పుకున్నారు అందుకు నేను తీవ్ర వ్యతిరేకతను తెలియజేస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– రైతు శాశ్వతంగా నష్టపోకుండా వారిలో విశ్వాసం కలిగేలాగా ప్రభుత్వము గట్టిగా వారికి ధైర్యము చెప్పవలసిన అవసరం ఎంతయినా వుంది ఆ విషయం ప్రభుత్వము చెప్పాలనే నేను కోరుతున్నాను.

యింకో విషయం ఏమిటంటే, నా ఐటమ్స్ ఏమీ రాలేదు. రేపటికయినా వచ్చేలాగా...

మిస్టర్ స్పీకర్:– రేపటికి పెడతాము.

శ్రీ ఎం. ఓంకార్:– ప్రభుత్వ వైఖరికి నా తీవ్ర నిరసన తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):– విద్యుచ్ఛక్తి కోత విషయంలో రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. అందువల్ల ఈ ప్రభుత్వము అనుసరించిన విధానము ఏ మాత్రం ఆమోదయోగ్యంగా లేదు. అందుకు నేను పూర్తిగా, తీవ్రంగా నిరసిస్తూ కూర్చుంటున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

"పార్లమెంటు సభలు ఆమోదించిన రూపములో 1989, రాజ్యాంగ (అరవైరెండవ సవరణ) బిల్లు ద్వారా చేయతలపెట్టినట్టి, రాజ్యాంగములోని 368వ పరిచ్ఛేదపు (2) ఖండపు ప్రతిబంధంలోని (డి) ఖండపు పరిధిలోకి వచ్చు, భారత రాజ్యాంగమునకు సవరణను ఈ సభ ధృవీకరిస్తున్నది".

Dr. M. Channa Reddy (Leader of the House):- Sir, I move:

"That this House ratifies the amendment to the Constitution of India falling within the purview of clause (d) of the proviso to Clause (2) of article 368 thereof, proposed to be made by the Constitution (Sixty-second Amendment) Bill, 1989, as passed by the Houses of Parliament."

Mr. Speaker:- Motion moved.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. ఏ స్టేట్‌మెంట్ అయినా తెలుగులో పెట్టే సాంప్రదాయం వుండేది. అది తమరు తీసివేసినట్లు కనిపిస్తున్నది?

మిస్టర్ స్పీకర్:– అలాగే పెడతాము.

శ్రీ పి. కృష్ణమూర్తి (బందరు):– గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ రెజల్యూషన్‌ని నేను హృదయపూర్వకంగా సపోర్టు చేస్తున్నాను. రిజర్వేషన్ ఇంకాపది కాలాలపాటు వుండాలని, దళితులు, హరిజన, గిరిజన వర్గాల వారికి రిజర్వేషన్ అవకాశాన్ని ఇంకా కొనసాగించాలని నేను కోరుతున్నాను. సమాజములో వారికి ఇంకా చాలా అవకాశాలు కల్పించాలని నా అభిప్రాయాన్ని తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను సపోర్టు చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డా. పి.వి. రంగారావు (హనుమకొండ):– అధ్యక్షా, రిజర్వేషన్ విషయంలో సభా నాయకులు, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన రెజల్యూషన్‌ను నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. హరిజన గిరిజనులకు, ఇతర వర్గాలకు – ముఖ్యంగా హరిజనులకు రిజర్వేషన్ ఇస్తున్న సందర్భంలో – విద్యా సంస్థల్లో గాని, గృహవసతులు కల్పించడంలో గాని, కొన్ని నిర్మాణాత్మకమైన పద్ధతులు అవలంభించడంలో అంటే కొన్ని వర్గాలకు సమాజానికి

దూరంగా వుంచే పద్ధతులు ఇంకనూ కొనసాగుతున్నాయి. ఆ వర్గాలకు సమాజ జీవన స్రవంతిలో ఒక భాగంగా జీవించే అవకాశాన్ని కల్పించవలసిన అవసరం ఎంతయినా వుందని నేను భావిస్తున్నాను. హరిజనులకు గృహ సముదాయాన్ని నిర్మించేటప్పుడు, వూరికి దూరంగా వాళ్ల పూర్వం వున్న గుడిసెల స్థానములో పక్కా ఇండ్లను నిర్మించి, తరతరాలుగా ఏవిధంగా అయితే వూరికి దూరంగా వుంటూ వస్తున్నారో, అదేవిధంగా ఇప్పుడు కూడా వాళ్లను దూరంగా వుంచే ప్రయత్నము జరుగుతున్నది తప్ప, సమాజ జీవన స్రవంతిలో భాగంగా వాళ్లకు జీవించే అవకాశాన్ని కల్పించలేదు. ఆ అవకాశాన్ని వాళ్లకు కల్పించాలని నేను కోరుతున్నాను. హరిజన, గిరిజనులకు గృహ సముదాయాన్ని నిర్మించేటప్పుడు అందులో కొన్నింటిని ఇతర వర్గాల వారికి కూడా నివశించే అవకాశాన్ని కల్పించినచో, వారప్పుడు, సమాజములో వున్న ఇతర వర్గాలతో సమానంగా వారి అలవాట్లను మార్చుకొని సమాజములో ఒక భాగంగా వుండే అవకాశము కలుగుతుంది.

మరొక విషయం ఏమిటంటే, ఈ అభిప్రాయాలు నా వ్యక్తిగతమే అయినా, ఎన్నో సంవత్సరాలుగా మీ అందరితో పాలుపంచుకొని చెప్పే అవకాశము కోసము నేను నిరీక్షించాను. ఒక అభ్యర్థికి రిజర్వేషన్ వచ్చిన తరువాత అంటే ఆ వచ్చిన అభ్యర్థి ఏ ఐ.ఎ.ఎస్. గానో, ఐ.పి.ఎస్.గానో ఫస్టు జనరేషన్‌లో రిజర్వేషన్ పొందిన తరువాత, సెకండ జనరేషన్‌లో రిజర్వేషన్ ఇచ్చేటప్పుడు అన్ని సౌకర్యాలు ధనంలో గానీ, అధికారంలో గానీ, విద్యార్జనలో గాని ఒక స్థాయికి ఎదిగిన వ్యక్తికి రెండవసారి అంటే రెండవ తరానికి సంబంధించినంతవరకు రిజర్వేషన్ లేకుండా వుండాలి. అప్పుడు అదే రిజర్వేషన్‌ను యింకో పేద హరిజనునికి లేక గిరిజనునికి గాని కేటాయించడం సబబుగా వుంటుందని నేను అనుకొంటున్నాను. ఎందుకంటే ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరుగా హరిజనుల కోటాలో రిజర్వేషన్ సంపాదిస్తే ...

(ఇంటరప్షన్స్)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, ఈ రిజర్వేషన్ పొలిటికల్ రిజర్వేషన్‌లో గానీ, రాజ్యాంగములో .....

మిస్టర్ స్పీకర్:- మీరు దయచేసి కూర్చోండి. మధ్యలో ఇంటరప్టు చేయవద్దు. మీ సమయం వచ్చినప్పుడు మాట్లాడండి, తప్పకుండా వింటాను. దయచేసి కూర్చోండి.

శ్రీ పి.వి. రంగారావు:- ఒక వ్యక్తికి సమాజంలో ఆర్థిక స్థాయి పెరిగిన తరువాత, 11.30
సమాజ స్థాయి పెరిగిన తరువాత అధికార స్థాయి పెరిగిన తరువాత అదే కుటుంబంలో ఉన్న ఉ. వ్యక్తికి రిజర్వేషన్ వర్తించడం కాకుండా ఆ సమాజంలో అట్టడుగున ఉన్న మరొకరికి దానిని ఇచ్చినట్లయితే బాగుంటుందని - అది నాచురల్ జస్టిస్ అని నమ్మే వాళ్లలో నేను ఒకడిని. అందువల్ల రిజర్వేషనును ఫస్టు జనరేషన్ వరకే లిమిట్ చేసి సెకండు జనరేషనుకి దానిని మిగతా వర్గాలవారికి కేటాయిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఇది ఎసంబ్లీలకు, పార్లమెంటుకి సంబంధించిన రిజర్వేషనులను గురించి కనుక దానిప్పై చెప్పండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఇప్పుడు గౌరవనీయ సభ్యులు తీర్మానాన్ని బలపరుస్తూ హొహ్లాదుతున్నాము- అన్నారు. కాని వారు చెబుతున్న విషయాలు తీర్మానంలో లేవు. ఇది సబబా?

శ్రీ పి.వి. రంగారావు:– తీర్మానము బలపరుస్తూ అభిప్రాయాలు చెప్పే పద్ధత్ ఉంది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– అధ్యక్షా, నేను ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈ రిజర్వేషనులకు సంబంధించి ఒక చరిత్ర ఉంది. ఈ రిజర్వేషనులు విద్యాపరంగా కానివ్వండి ఉద్యోగపరంగా కానివ్వండి వీటిని కాన్‌స్టిట్యూషనులోనే పొందుపరచడం జరిగింది. వీటికి సంబంధించి ఇప్పుడు మనం చర్చించడం లేదు. ఆ హక్కులను ఎవరూ తీసుకునే క్వశ్చన్ లేదు. ఎవర్కైనా సరే నాకు సెల్ఫు సఫీషియన్సీ వచ్చింది అని అను కున్నప్పుడు వారంతట వారు రిజర్వేషనులు నాకు అక్కరలేదు అనుకుంటే ఫరవాలేదు గాని అంతవరకు ఈ రిజర్వేషనులు ఉండవలసిందే. అసలు ఈ రిజర్వేషనులకు మెయిన్ క్రైటీరియా ఏమిటంటే అన్‌టచ్‌బిలిటీ. అదే మెయిన్ క్రైటీరియా. అధ్యక్షా, నేను డాక్టర్ భాబా సాహెబ్ అంబేద్కర్‌గారిని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ఉన్నాను. వారు చదువుకున్నా కూడ ఎన్నో బాధలు అనుభవించి వచ్చారు. వారు ఎన్నో బాధలు పడ్డారు కాబట్టి ఎన్నో బాధలు అనుభవించి వారు ఈ రాజ్యాంగాన్నే రూపొందించడం జరిగింది. ఎన్నో అవాంతరాలు, అడ్డంకులు దాటుకొని ఈ రిజర్వేషన్సుని రూపొందించారు. వారు అట్టడుగునుంచి వచ్చిన వారు. అట్లా రూపొందిన రిజర్వేషన్సు ఇవి. అది ఒక శక్తి. రిజర్వేషన్సు సక్రమంగా అమలు జరుగుతున్నాయో లేవో చూసుకోవాలి అంటే పొలిటికల్ రిజర్వేషన్సు ఉండవలసిన అవసరం ఎంత్కైనా ఉంది. అసెంబ్లీలలోను, పార్లమెంటులోను వాటిని చర్చించాలి. కాబట్టి ప్రాతినిధ్యం ఉండవలసిన అవసరం ఉంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌గారు ఒకసారి నాగపూరు మీటింగులో మాట్లాడుతూ వారు చెప్పారు. 'ఒక దేశాన్ని మరొక దేశం పాలించే అధికారం లేదు,' అలాగే 'ఒక జాతిపై మరొక జాతి పెత్తనం చెలాయించరాదు' అని కూడ వారు చెప్పడం జరిగింది. ఈ కాస్టిజాన్ని నిర్మూలించాలి అనే ఉద్దేశంతో ఎన్నో సంస్థలు ఎంతో కృషి చేయడం కూడ జరిగింది. ఎన్నో సంవత్సరాల కృషి చేయడం జరిగింది. హిందూ మహాసభ, బ్రహ్మ సమాజం వంటి సంస్థలు ఎంతో కృషి చేశాయి. కాని అవి అనుకున్నంత ఫలితాన్ని సాధించలేకపోవడమే కాకుండా వారు వాటికి మూల కారణాలు తెలుసుకోలేకపోవడం చేత కాలు నొప్పి సంభవిస్తే కంటికి మందు వేసిన విధంగా అయిపోయింది. ఈ పూనా పాక్ట్ చాలా ముఖ్యమైనది. 1932లో సెప్టెంబరు 24వ తేదీన ఇది కుదిరింది. ఈ సందర్భం ద్వారా రిజర్వేషన్సు అనేటటువంటివి కావాలి అని అనుకోవడం ఏర్పాటు చేయడం జరిగింది. షెడ్యూల్డు కాస్టు, షెడ్యూల్డు ట్రయిబ్సుకి జనాభా ప్రాతిపదిక పై పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉండాలి అని ఆర్టికల్ 330 లో నిర్దేశించడం జరిగింది. అదే విధంగా ఆర్టికల్ 332 లో ఎసంబ్లీలో రిజర్వేషనులు కావాలని చెప్పి తీసుకోవడం జరిగింది ఈ ప్రాతినిధ్యం ద్వారా రాజ్యాంగం అమలుపరచిన నాటి నుంచి 4౦ సంవత్సరాలు ఉండాలని అనుకోవడం, 40 సంవత్సరాలు తరువాత ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి ఈ మార్పు అనేది ఇంక్రీజు చేసుకుంటూ పోవాలి అని నిర్ణయం అప్పుడు తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తూ ఉన్నాను. ఈ రిజ ర్వే షన్లు అనేవి 1990 జనవరి 26వ తేదీకి పూర్తి అవడం జరుగుతోంది. ఇప్పుడు ఈ

సవరణ తీసుకురావడం జరిగింది. అధ్యక్షా, మరి ఎన్నో మార్పులు జరిగాయి. ఎన్నో రకాలు అయినటువంటి ఫెసిలిటీస్ కలిగించాము అని అంటూ ఉన్నారు. కాని ఈ రోజు షెడ్యూల్డు కాస్టు వారి పైన గాని షెడ్యూల్డు ట్రయిబ్సు వారి పైన గాని జరుగుతున్న అత్యాచారాలు చూడండి. ఇప్పుడు నిజంగా అన్‌టచబిలిటీ అనేది ఇంకాపోలేదు. దానిని నిర్మూలించండి. రిజర్వేషనులు కావాలి, కావాలి అని మేము కోరుకోవడంలేదు. అన్‌టచ్‌బలిటీని నిర్మూలిస్తే రిజర్వేషనులు కావాలని కోరము. ప్రజలలో అన్‌టచబిలిటీ అనేది లేకుండాపోతే షెడ్యూల్డు కాస్టు వారు మరి ఎవరూ గాని రిజర్వేషనులు కావాలని అడగడం జరగదు. 40 సంవత్సరాలు కృషి చేసినా కూడా అది పోలేదు. గౌరవనీయులు చాలా మంది పెద్దలు అప్పుడు ఆ పూనా పాక్టు సందర్భంగా చెప్పారు. మదన మోహన మాలవ్యా, రాజ గోపాలాచారి దాని మీద సంతకము పెట్టారు. ఆ రోజు వారంతా పది సంవత్సరాలలో నిర్మూలం చేస్తామని చెప్పారు. 40 సంవత్సరాలు అయింది. నిర్మూలించ గలిగామా లేదా అనేది ఎవరికి వారు ప్రశ్నించుకోవలసిన అవసరం ఉంది. పది సంవత్సరాలే కాదు ఇంకొక 40 సంవత్సరాలు అయినా సరే ఈ రిజర్వేషనులను ఉంచవలసిన అవసరం ఉంది. ఈ సవరణను నేను పూర్తిగా మా పార్టీపరముగా సమర్థిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు నా ధన్యవాదములను తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను-

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, మా పార్టీ తరఫున ఏదయితే 11.40 ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారో ఆ తీర్మానాన్ని నేను సంపూర్ణంగా బలపరుస్తూ, దానికి ఉ. ఇంకా పరిపుష్టి ఇవ్వాలనే కోరికతో ఒకటి, రెండు మాటలు మాట్లాడుతాను. ఇది మన దేశానికి, మన రాష్ట్రానికి ఎంతయినా అవసరమని చాటి చెప్పవలసిన అవసరం వుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. డా. అంబేడ్కర్‌గారు చెప్పిన పద్ధతిని అనుసరిస్తే - అంటే గతములో వందలాది వేలాది సంవత్సరాలుగా ఈ దేశానికి, ఈ దేశ ప్రజలకు కూడు, గుడ్డ కావలెనని, కష్టపడి పనిచేసే శ్రమజీవులను బానిసలుగా చేసి, వారిని పీల్చి పిప్పి చేస్తున్నటువంటి ఆ రకాన్ని విధ్వంసము చేయడానికి మానవులంతా సమానంగా బ్రతకాలని- అందరికీ అన్ని అవకాశాలు కల్పించడానికి ఈ కులాల కుంపట్లను ఎత్తివేసేవరకు సమానత్వం రాదు. దీన్ని మార్చాలంటే అందరికి ఆర్థికంగా పరిపుష్టిని ఇవ్వాలి. రాజకీయంగా వారికి అవకాశము కలగాలనే నిర్ణయం తీసుకొని, డా. అంబేడ్కర్‌గారు ఏదయితే కుల నిర్మూలన జరగాలని అంగీకరించారో ఆ కుల నిర్మూలన ఈనాటికీ జరగలేదు. కనుక, కులాల పేరుతో రోజూ మనం చర్చిస్తున్నాము. నిన్నగాక మొన్న, ఎస్.టి.లకు కరీంనగరులో జరిగిన దురాగతం, అన్యాయం అదే విధంగా మన చరిత్రలో అనేక ఘటనలు అటువంటివి ఉదయిస్తున్నాయి. ఇప్పటికీ రాజ్యాంగము పొందుపరిచిన పద్ధతి ప్రకారంగా కొంత మంది మంత్రులు, అవసరమనుకొన్నచోట ముఖ్య మంత్రులు - ఇటువంటి వాళ్ల పాలన - అంటే షెడ్యూలు కులాల వాళ్ళు పాలిస్తున్నప్పటికీ కుల నిర్మూలన పోలేదని అంటే దీనికి ప్రధానమైన కారణం కుల వ్యవస్థ అనేది కనబడుతున్నది. కుల వ్యవస్థపోయి, ఆ వర్గాలు పైకి రావాలంటే, ఈ కులవ్యవస్థ పోయేవరకు ఈ రిజర్వేషన్ వుండడం ఎంతేని సమంజసమని భావిస్తున్నాను. చిన్న చేపను పెద్ద చేప మ్రింగే విధానము మారాలి. దోపిడి సమాజం అంతం కావాలి. మన రాష్ట్రములో కూడా కనీసం 14.87 శాతం షెడ్యూలు కులాల వాళ్ళు, [illegible] శాతం ఎస్.టి. లున్నారు. దానికి కావలసిన పద్ధతిలో రాజకీయ

ప్రాముఖ్యతను ఏదో ఇచ్చినా, కొంతవరకే పరిమితమైపోతున్నది. అటువంటి పరిస్థితులలో ఈ కుల నిర్మూలన సంపూర్ణంగా పోయే వరకు ఈ రిజర్వేషన్ వుండాలి. ఈ దేశములో వాళ్ళకు కావలసిన ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచాలి. వాళ్ళపై జరుగుచున్న అత్యాచారాలను అణచివేయాలంటే – ఇంకా చాలా మంది. ఇండ్లులేని వారున్నారు. పనిలేని వారు వున్నారు. ఇండ్లంటే వసతి లేని వాళ్ళు, ఇండ్లు, స్థలం లేని వాళ్ళున్నారు. ఇలాంటి మలమలమాడే జనానికి రిజర్వేషన్ పెట్టి, అభివృద్ధి చేయకుండా ఇంకా ఏదో ఆ కులాల్లో బాగుపడిన వాళ్ళున్నారు కాబట్టి, ఇక బాగుపడిన వాళ్ళను చూచుకొని, వాళ్ళను ఇక ముందుకు తీసుకొనిపోవలసిన అవసరం లేదనే ఉద్దేశముతో పాక్షిక వైఖరి అవలంభించకుండా వుండాలని కోరుతూ, ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ, ఈ రిజర్వేషన్ ఇంకా పదికాలాలు కాదు, ఈ కుల వ్యవస్థ నిర్మూలమయ్యేవరకు ఈ రిజర్వేషన్ వుంచడం అవసరమని మా పార్టీవైపు నుండి కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, సభానాయకులు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను. అంతేకాకుండా, ఈ రిజర్వేషన్ అవసరమనేది మా పార్టీ భావిస్తున్నది. ఎందుకంటే, ఈ శాసనసభలో 294 మంది సభ్యులుంటే సుమారుగా 40–43 మంది హరిజనులు, 10–16 మంది గిరిజనులు వున్నప్పుడే – ఈ హరిజనులలో జరుగుచున్న అన్యాయాలు గాని, గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలు గాని, వీటిని ప్రతిబింబింప జేయడంలో అవి చాలా వెనుకబడుతున్నాయని నేను భావిస్తున్నాను. XXX

శ్రీ ఎం. నరశింహులు (ఆలేరు):– XXX

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఆ అవకాశాన్ని కలిగించాలని కోరుతున్నాను. అవకాశము కలిగించేవరకు...

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– XXX ఈ విషయం రికార్డులోకి వెళ్ళాలని చెబుతున్నాను. భారతీయ జనతాపార్టీ తరఫున మా నియోజకవర్గములో జనరల్ సీట్‌కు మా పార్టీ క్యాండిడేట్‌గా ఎస్.సి. అభ్యర్థిని క్రియేట్ చేశాము. అతను గెలిచి, ఈనాడు పార్లమెంటులో వున్నారని చెప్పుటకు గర్వంగా వుంది.

Mr. Speaker:– It has not gone on record. Please hear me. When the main concept will not go on record consequent to that, will also not go on record. When the main thing has not gone on record where is the question please.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– తిరిగి రికార్డులోకి వెళ్ళాలని నేను కోరుతున్నాను. XXX

---

XXX Expunged as ordered by the Chair.

పంచాయితీరాజ్‌శాఖామాత్యులు (శ్రీ ఆర్. చెంగారెడ్డి):- మిత్రులు నరశింహులు గారు చెప్పరు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- It has not gone on record. Subsequent to that if any statement is made, where should it be accommodated?

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, కాంగ్రెసు పార్టీ కూడా జనరల్ సీట్స్‌లో ట్రయిబల్, ఎస్.సి.లను కూడా పెట్టడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ప్రధానమైన వాక్యాలే రికార్డులోకి రానప్పుడు దాని అనుబంధ వాక్యాలను ఎక్కడ వ్రాయమంటారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. నరశింహులు:- అధ్యక్షా, వారు ఏమన్నారంటే.....

Mr. Speaker:- Mr. Narasimhulu, when your chance comes you can speak. It is not going on record. When your chance comes, then you can speak. It is not going on record.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వేల సంవత్సరాలు సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడి వుండడమే గాక, సాంఘికంగా వెనుకబడి, ఇప్పటికీ, కనీసం అన్ని విధాలుగా వాళ్ళను వెనక్కి త్రోసివేసిన సమాజాన్ని మనము అనుభవించాము. చూస్తూ వస్తున్నాము. దానికి వ్యతిరేకంగా ఈ 40 ఏండ్లు పోట్లాడిన కాలంలో దాన్ని సమూలంగా మార్చి – అసలు ఈ కుల వ్యవస్థనే నిర్మూలన చేయడానికి బదులుగా, అది నిర్మూలన చేయకపోవడం – ఈనాటికి కూడా కొంత మార్పుతో కొనసాగుతూ వుండడం ఒక వైపు జరుగుతూ వున్నది గనుక, ఈ పద్ధతి పోయేవరకు...

(ఇంటరప్షన్స్)

నేను చెప్పేది జనరల్ సీటుకు ఎన్నిక కావడం అంటే ఎక్కడో ఎక్సెప్షనల్‌గా ఒకటి, అరా మా పార్టీలో లేరా అని అంటే ఎక్కడయినా 1, 2 వుండవచ్చు. కానీ ఉదాహరణకు – మండల్ ఎన్నికల సందర్భంలో హరిజనుడికి, గిరిజనుడికి సీటు కేటాయించిన ఒక మండలంలో ఆ తరువాత అది జనరల్‌గా మారినప్పుడు క్యాండిడేట్‌ను మార్చి – ఆవిధంగా జనరల్‌గా మార్చిన ఉదాహరణలను నేను చూపిస్తాను. ఆవిధంగా ఎన్నో సందర్భాలున్నాయి. ఇది పూర్తిగా తొలగిపోయేవరకు రిజర్వేషన్ వుండాలని మా పార్టీ తరఫున ఈతీర్మానాన్ని బలపరుస్తున్నాను.

డా. జి. కుతూహలమ్మ (వేపంజరి):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేస్తున్నాను సంఘములో వెనకబడినతరగతులుగా పేర్కొనబడిన హరిజనులు గానీ

గిరిజనులు గాని, మైనారిటీలు గాని వారికి సాంఘిక భద్రత లేదు. అది వారికి ఇవ్వాలని చెబుతూ వస్తున్నారు. స్వర్గీయ డా. అంబేడ్కర్ గారు 40 సంవత్సరాల పూర్వము రాజ్యాంగాన్ని వ్రాసి పోయారు. వారందులో ఒక మాట పేర్కొన్నారు. ఆయన జీవిత చరిత్రలోనో లేక ఉపన్యాసములోనో గాని వారామాట తెలిపారు. అది ఏమిటంటే "మేకలను బలి ఇస్తారు గాని, పులులను బలి ఇవ్వరు" అని అన్నారు. ఆ విధంగా వెనుకబడిన వర్గాలు సంఘములో వెనకబడి వుంది, ఆర్థిక స్వాతంత్ర్యము లేకుండా, సాంఘిక భద్రత లేకుండా బలి అవుతున్న సమయంలో రాజ్యాంగ అధికారము వుంటేనే, తనను తాను రక్షించుకొంటూ, తనవారిని రక్షించుకోగలుగుతారు. అందువల్ల ఈ 40 సంవత్సరాల్లో సాగిన రిజర్వేషన్ పద్ధతుల గురించి పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా అంటరానితనం ఇంకా పోలేదు. అది సంపూర్ణంగా పోనంతవరకు సంపూర్ణ స్వాతంత్ర్యము వచ్చినట్లు ఎలా అనుకొంటాము? ఇది తప్పకుండా 10 సంవత్సరాలు కాదు, ఇంకా పది సంవత్సరాలు, ఇంకా పది సంవత్సరాలు — పూర్తిగా ఈ సంఘములో రాజ్యాంగాధికారాన్ని ఉపయోగించుకొని, తన వాడిని బాగుపరచుకోడానికిఇచ్చిన రాజ్యాంగాధికారాన్ని తాను సర్వ స్వతంత్రంగా ఉపయోగించుకోడానికి — ఉదాహరణకు — నియోజకవర్గాలలోగాని, మండలాలలో గాని, పంచాయితీలలో గాని, మన శాసనసభ, పార్లమెంటులోగాని, ఇటువంటివి వున్నాయి. ఈ కాటాగరైజేషన్ వున్న సందర్భములో కూడా వారికి రిజర్వేషన్‌కై ప్రభుత్వము చట్టము పెట్టింది. ఆ చట్టము కాకుండా, చట్టాన్ని పెడచెవిని పెట్టి, అక్కడ లోపల వున్నవారే రిప్రజెంటేటివ్‌లుగానే వస్తున్నారు. ఉదాహరణకు — ఒక సర్పంచ్‌ని తీసుకోండి. అక్కడ లోపలగా ఎవరిన్నైతే రిప్రజెంటేటివ్‌లుగా ప్రపోజ్ చేస్తారో వాళ్ళకు భయపడే విధంగా ఈ రాజ్యాధికారం వాళ్ళ చేతుల్లో వుంటుంది. ఇటువంటి పద్ధతి పోవాలి. వారికి దొరికిన చిన్న అవకాశమయినా కూడా, వాళ్ళు సర్వ స్వతంత్రులుగా వుండే విధంగా చూడాలని ప్రభుత్వములో వున్న నాయకులు గాని, లేదా రాజ్యాంగ చట్టాన్ని పరిపాలించే పెద్దలు గాని, ఈ చట్టాన్ని చూడాలని, చట్టానికి తగిన న్యాయం చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:— అధ్యక్షా, ఆర్టికల్ 334లో షెడ్యూల్ కాస్ట్స్ మరియు షెడ్యూల్డ్ ట్రైబ్స్ వారికి వున్న అవకాశాన్ని మరో పది సంవత్సరాల పాటు పొడిగిస్తూ ప్రతిపాదించిన 62వ ఎమెండ్‌మెంట్‌ను సమర్థిస్తూ సభా నాయకుడు శ్రీ చెన్నారెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ తీర్మానాన్ని సభలోని అన్ని పార్టీలవారు హృదయపూర్వకంగా హర్షించి ఆమోదిస్తారని నేను అనుకొంటున్నాను. అలాగే బయటకూడా సమర్థిస్తారనుకొంటాను. రిజర్వేషన్లను పది సంవత్సరాలపాటు పొడగించే ఈ తీర్మానాన్ని శాసన సభలో అందరం ఏ విధంగా ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నామో, అదేవిధంగా శాసన సభ బయట కూడా అన్ని పార్టీలకు చెందినవారు ప్రజలలో దీనిని సమర్థిస్తూ మాట్లాడి యాంటీ-రిజర్వేషన్ పేరిట వస్తున్న ఉద్యమాలను ఎదుర్కొని, వాటిని ఉపసంహరింపజేస్తే బాగుంటుందని ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. పదే పదే చెప్పినట్లు ఇది శాసన సభల్లోనూ, పార్లమెంటులోనూ షెడ్యూల్డ్ కాస్ట్స్ వారికి, షెడ్యూల్డ్ ట్రైబ్స్ వారికి, అలాగే ఆంగ్లో-ఇండియన్స్‌కు రిజర్వేషన్ కల్పించేది, అంటే పొలిటికల్ రిజర్వేషన్‌కు సంబంధించింది. ఇకపోతే వారికి ఉద్యోగాలలోనూ, విద్యా సంస్థల లోనూ రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్స్ ఇదివరకే వున్నాయి. అవి కొనసాగుతుంటాయి. అది

మాట్లాడడానికి అవసరంలేని అంశం అని కూడా మీరు పదేపదే చెప్పారు. కాని భారతదేశం లోని పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టగానే యావత్ భారతదేశంలో యాంటీ-రిజర్వేషన్ ఎజిటేషన్ ప్రారంభమైన విషయం మీకు తెలుసు. మన రాష్ట్రంలో కూడా ఉద్యమం ప్రారంభమైన విషయం తమకు తెలుసు. 62వ రాజ్యాంగ సవరణ ద్వారా కేవలం పొలిటికల్ రిజర్వేషన్స్ కల్పిస్తున్నారు. గత 40 సంవత్సరాలుగా షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రజలను రాజకీయంగా ఎన్‌లైటెన్ చేయడానికి మనం ప్రయత్నం చేస్తున్నాం, అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేసింది, చేయలేదని కాదు. కానీ దానిలో సఫలీకృతం కాలేదు కాబట్టి మరో పది సంవత్సరాల పాటు వారికి రిజర్వేషన్స్ పొడిగించడం జరుగుతోంది, దీనిని మనందరం ఒప్పుకోవాలి. ఏ ప్రభుత్వం ప్రయత్నం చేసినప్పటికీ ఖచ్చితంగా మనం సఫలీకృతం కాలేక పోయాం. అయితే ఈ ప్రతిపాదన వచ్చినప్పుడు కొంతమంది వున్నత కులాలకు చెందిన వారు ఆర్థికంగా వెనుకబడిన కారణంగా ఈ ఉద్యమాన్ని లేపుతున్నారు. ఇక్కడ ఏకగ్రీవంగా మనందరం ఈ తీర్మానాన్ని ఏ విధంగా బలపరుస్తున్నామో అదేవిధంగా బయట కూడా యాంటీ-రిజర్వేషన్ ఉద్యమకారులకు నచ్చజెప్పి రిజర్వేషన్లు కొనసాగేట్లు చూడాలని అన్ని పార్టీలవారికి ఈ సభాముఖంగా మనవిచేస్తున్నాను. అదేవిధంగా 1985వ సంవత్సరంలో షెడ్యూల్డ్ కాస్ట్స్, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు చెందినవారి జాబితాను తయారుచేయడానికి కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసింది. అయినా ఇప్పటివరకూ ఆ కమిటీ రిపోర్టు రాలేదు. ఒక కోటి మంది షెడ్యూల్డ్ కాస్ట్స్, షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కు చెందినవారు డిలీట్ చేయ బడ్డారని ఒక అభియోగం వుంది. దానికి ఇంతవరకూ సమాధానం రాలేదు.

Mr. Speaker:- Be brief. There is other important business.

Sri Ch. Vidyasagar Rao:- As far as my knowledge goes, this is the only subject having top most improtance. I am not going to speak any irrelevant matter. ఇక ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ ఆక్టు 1985లో వచ్చింది. ఆక్టు వచ్చినా అది సరిగా అమలుకాలేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లు అంటరానితనం పాటించబడుతూనే వుంది. హరిజనులు, గిరిజనులపై అత్యాచారాలు జరుగుతున్నాయి. అది కూడా ఈ సందర్భంగా చర్చించక తప్పదు. హరిజనులు, గిరిజనులకు కేవలం ఆర్థిక, సామాజిక సమానత్వమే కాదు, రాజకీయ సమానత్వం కూడా కావాలని మన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ స్పష్టంగా చెప్పారు. రాజకీయ సమానత్వానికి వారికి సీట్లు కేటాయించకపోతే పేక ముక్కలతో నిర్మించిన మేడలా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ కూడా కూలిపోతుందని వారు హెచ్చరించడం జరిగింది. కొన్ని నియోజకవర్గాలను హరిజనులు, గిరిజనులకు కంటిన్యూస్‌గా రిజర్వ్ చేయడం వల్ల వారిపై కొంతమందికి వ్యతిరేకత, దురభిప్రాయం కలుగుతున్న మాట వాస్తవమే. కాబట్టి అన్ని రాజకీయ పార్టీలవారు జనరల్ కానిస్టిట్యుయెన్సీల నుంచి హరిజన, గిరిజన అభ్యర్థులను నిలబెట్టి వారి గెలుపుకు కృషి చేస్తే వారిపై వున్న దురభిప్రాయం తొలగిపోతుందని మనవిచేస్తున్నాను. అలా మేము ప్రయత్నంచేశామని కూడా మనవిచేస్తున్నాను. ఇంకా నేను చెప్పవలసినవి మూడు పాయింట్స్ వున్నాయి.

మిస్టర్ స్పీకర్:- మీరు కొఆపరేట్ చేయకపోతే ఎట్లా చెప్పండి? దయచేసి సబ్జక్ట్‌కు కన్‌ఫం కండి· I have to adjust the time and complete the agenda.

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- ఈ రిజర్వేషన్స్ వున్నప్పటికీ, వాటిని మరో 10 సంవత్సరాలు, వంద సంవత్సరపాటు పొడగించకుండా వుండడానికి చెపుతున్నాను·

Mr. Speaker:- If everybody challenges the Chair, there cannot be any business. Please co-operate.

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- నేను మిమ్ముల్ని ఛాలెంజ్ చేయడంలేదు· నాకు సమయం ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకొంటున్నాను· కేవలం రెండు నిమిషాలు టైం ఇవ్వండి·

Mr. Speaker:- If the House is not unanimous, there shall be a bigger debate.

శ్రీ సిహెచ్·, విద్యాసాగర్‌రావు:- రిజర్వేషన్ కల్పనకు సంబంధించిన తీర్మానాన్ని మనం ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నప్పటికి కూడా వాటిని అమలుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవలసివుంటుంది· అందుకు సూచనలు మాత్రమే ఇస్తాను· సూచనలు చేయడానికి కూడా అవకాశం లేకపోతే ఎట్లా? ఈ రాష్ట్రంలో పొలిటికల్ రిజర్వేషన్స్ వున్నాయి, దానితోపాటు ఉద్యోగాలలోనూ, విద్యాసంస్థలలోనూ 21 శాతం రిజర్వేషన్లు కల్పించిన విషయం తమకు తెలుసు· అయినప్పటికీ అమల్లోకి వచ్చేసరికి 8,9 శాతం కన్నా ఎక్కువ అమలుకావడంలేదు· ఉద్యోగాలలోనూ, విద్యా సంస్థలలోనూ రిజర్వేషన్లను ఫండమెంటల్ రైట్స్‌లో పెట్టుకొన్నాం, అవి ఎవరు అన్నా పోయేవి కావు·

Mr. Speaker:- It is relevant to the Amendment?

Sri Ch. Vidyasagar Rao:- The moment it was moved in the Parliament, an agitation started in the entire Country.

Mr. Speaker:- You are surveying the socio-economic position in the Country which is not relevant to the subject.

శ్రీ సిహెచ్· విద్యాసాగర్‌రావు:- విద్యార్థులు బాయ్‌కాట్ చేసింది దీనిని అర్థం చేసుకోక కాదు· వారు అర్థం చేసుకొని కూడా, రాజ్యాంగంలో ఫండమెంటల్ రైట్‌గా ఇది వున్నప్పటికి కూడా రిజర్వేషన్ నిబంధన పోవాలనే ఉద్దేశంతో యాంటీ-రిజర్వేషన్ ఉద్యమం వచ్చిందన్న విషయం మనం దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను· పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టబడిన తరువాత విద్యార్థులు యావత్ భారతదేశంలో ఉద్యమం లేవదీసింది వారు అర్థం చేసుకోలేకకాదు· కాబట్టి వారికి నచ్చచెప్పవలసిన

అవసరం వుందని మనవిచేస్తున్నాను. ఉద్యోగాలలో, విద్యా సంస్థలో రిజర్వేషన్ రూలు అమలుకు రెండు సూచనలు చేస్తున్నాను. ఒరిస్సా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాలలో చట్టాలను తెచ్చినట్లు మీరు కూడా చట్టం తెండి దానివల్ల కొంత కంట్రోల్ చేస్తున్నారు భారత దేశం మొత్తం మీద చూస్తే ఈనాడు కొన్ని వేల జాబ్స్ డీరిజర్వ్ చేయబడ్డాయి కాబట్టి మీరు ఒక చట్టాన్ని తెండి. ఆ చట్టాన్ని తెచ్చే ముందు రాష్ట్రంలో ఎంతమంది ఎస్.సి. లకు ఉద్యోగావకాశాలు కలుగలేదో ఒక శ్వేతపత్రాన్ని తేవాలని కోరుతున్నాను. ఇక రెండవ అంశం ఏమిటంటే రిజర్వేషన్‌లను అమలుచేయనివారిని పీనలైజ్ చేసేందుకు ఒక చట్టాన్ని తెండి. ఈ విధమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ప్రధానమైన ఈ సమస్యపై నాకు సమయం ఇవ్వనందుకు నా నిరసనను తెలియజేస్తూ కూర్చుంటున్నాను.

Mr. Speaker:- I am sorry. You are deviating from the subject.

శ్రీ యం. నర్సింహులు:- అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ సభ మొత్తంలో ఇండిపెండెంట్‌గా ఒక్క హరిజన శాసనసభ్యుడిగా గెలిచినా ఎప్పుడు కూడా నేను మాట్లాడలేదు. మీరు అవకాశం ఇచ్చారు, కాని కొంత వ్యవధి ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు సబ్జెక్టు మీద మాట్లాడితే ఇంటరప్షన్ వుండదు. కాని డీవియేట్ చేసి, సోషియో - ఎకనమిక్ సర్వే చేస్తే మాత్రం అబ్జెక్షన్ వుంటుంది.

శ్రీ యం. నర్సింహులు:- ముఖ్యంగా రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన హరిజన, గిరిజనుల యొక్క హక్కులు రక్షించబడాలంటే, వాళ్ల సమస్యలు పరిష్కరించబడాలంటే రాజకీయ చైతన్యం రావాలి. మన ప్రజాస్వామ్యంలో అత్యధికమైన, అత్యున్నతమైన స్థాయి 12.00 రాజకీయపరంగా యీ విధానంవల్ల కలిగింది. రాజకీయమైన పవర్ ముఖ్యంగా పేదమ. ప్రజానీకానికి ఉండాలనే ఉద్దేశ్యంతో రిజర్వేషన్స్ ఉంటే తప్ప అది సాధ్యం కాదు. ఆ ఉద్దేశ్యంతో ఏర్పడినటువంటి యీ రాజకీయ హక్కు అని నేను యీ సందర్భంగా తెలియ చేస్తున్నాను. చాలా సంతోషం. ముఖ్యంగా మరో 10 సంవత్సరాలు పొడిగించడానికి ఏర్పాటు చేసినటువంటి విధానానికి కృతజ్ఞతలు మరొకసారి తెలియచేస్తూ ఒక విషయాన్ని యీ సందర్భంగా మనవిచేస్తున్నాను. యీ రిజర్వేషన్ అనేది వాస్తవంగా ఎంతవరకు సఫలీకృతం చేయగలుగుతున్నాయి? ఈనాడు ఒక విషయాన్ని గమనించాలి. ఆనాడు అంబేడ్కర్ మహానుభావుడు, ఎంతోమంది మహానుభావులు సహకరించి చేసినటువంటి హక్కులను రక్షించడంలో ఎంతవరకు రాజకీయ పార్టీలు యీనాడు ముందుకు రాగలుగుతున్నాయి. అధికారంలో ఉన్నటువంటి నాయకులంతా కూడా పెద్ద పెద్దవారు అగ్రకులాలకు సంబంధించినవారు ఉండడంతో కాంప్లీట్‌గా కాస్టిజమ్‌ను ఎరాడికేట్ చేసే విధానం ఏర్పడడం లేదనే అనుమానం వస్తున్నది. ఈ అనుమానం వారికి కూడా ఉన్నది. ఈనాడు కాస్టిజమ్ పోకపోగా రిజర్వేషన్‌ను అన్ని రంగాలలో కూడా అమలు జరుపకపోగా యీనాడు మొత్తం రిజర్వేషన్స్ వద్దు అనే విధానం యీ దేశంలో వస్తున్నదని అంటే చాలా దురదృష్టకరమైన విషయం. ఈ విధంగా వస్తే దేశం ఏమైపోతుంది? మీకు తెలుసు, ఇంత పెద్ద సభలో పాపులేషన్‌వైజ్‌గా చూస్తే ఎంత మంది సభ్యులు ఉన్నారు? ఈనాడు రిజర్వేషన్స్ అనేది ఏదో

చ్చం ఇచ్చినట్లుగా ఇచ్చి వాటిని తీసేస్తామనేటటువంటి విధానం కొనసాగుతున్నది. 70-80 శాతం బడుగువర్గాలవారు ఉన్నారు. హరిజనులకే కాదు, గిరిజనులకేకాదు, బలహీన వర్గాలకు కూడా రాజకీయమైన హక్కులు ఉండే విధానం - రిజర్వేషన్ వుంటే అందరికి న్యాయం జరుగుతుంది. నేను నర్సిములుగా చెప్పడం లేదు, బడుగువర్గాలకు చెందిన రెప్రజెంటేటివ్‌గా మీద్వారా మనవి చేస్తున్నాను. పాపులేషన్ వైజ్‌గా రిజర్వేషన్స్ కనుక అన్ని కులాలవారికి వస్తే బాగుంటుంది. అందరికి న్యాయం జరిగే అవకాశం ఉంటుంది. నాకు ఇచ్చిన అవకాశానికి మీకు హృదయపూర్వక అభినందనలు తెలియ చేస్తున్నాను.

—

شری محمد امان اللہ خان :- یہ جو ریزولیشن بل لوک سبھا اور راجیہ سبھا میں پاس کیا گیا تھا اور اب چیف منسٹر صاحب نے اس بل کو جو ریزرویشن کے تعلق سے ہے اسمیں ۱۰ سال کی توسیع کیلئے یہ جو بل پیش کیا گیا ہے میں اور میری پارٹی اس بل کی تائید کرتی ہے ۔

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు యీ రాజ్యాంగం యొక్క 62వ ఎమెండుమెంటును ఉభయసభలో అక్కడ అంగీకారం పొందిన తరువాత యీ సభలో దాన్ని ఒక తీర్మానం రూపంలో ప్రవేశపెట్టి అంగీకారంకోరడం జరిగింది. దాన్ని పూర్తిగా నేను బలపరుస్తున్నాను. బలపరచవలసిన అవసరం ఏమిటి అనే సమస్య ఉత్పన్నం అవుతుంది. ఎందుకు యీ తీర్మానాన్ని బలపరచాలి? మనందరికి తెలుసు- మనకు స్వాతంత్ర్యం వచ్చి 40 సంవత్సరాలు దాటినప్పటికి కూడా యింకా సమసమాజం అనేది భారతదేశంలో ఏర్పడలేదు. ఆ సమసమాజాన్ని ఏర్పాటు చేయాలంటే అట్టడుగున ఉన్నవారిని, దారిద్ర్య రేఖ కింద ఉన్నవారిని పరిపాలనలో కూడా భాగస్వాములుగా చేసి, మౌలిక హక్కు కల్పించాలని మన రాజ్యాంగం యొక్క అభీష్టం నెరవేరుతుంది. మనందరం అనుకున్న భారతదేశాన్ని నిర్మించే అవకాశం కలుగుతుందనే ఉద్దేశ్యంతో యీ రిజర్వేషన్స్ ఏర్పాటు చేయడం జరిగింది. తమరికి తెలుసు - హరిజనులు, గిరిజనులు సమాజంలో చాలా వెనుకబడి ఉండడమే కాకుండా దారిద్ర్య రేఖకంటే కూడా ఎంతో క్రింద ఉన్నారు. వారు అందరి మాదిరిగానే ఈ రోజు ఎన్నికలలో పాల్గొని అందరితో పోటీపడి వారు కూడా యీ అసెంబ్లీలోగాని, పార్లమెంటులోగాని స్థానాలు సంపాదించుకోవడానికి 40 సంవత్సరాలు గడిచిన కూడా ఇంకా అవకాశం కల్పించలేకపోయారు. ఆర్థిక, విద్యారంగంలో కూడా చాలా వెనుకబడి ఉన్నారు. కాబట్టి, వారికి తప్పకుండా భద్రత కల్పించాలంటే యిలాంటి రిజర్వేషన్స్ తప్పకుండా కల్పించాలి. దీన్ని దృష్టిలో ఉంచుకొని యీ రాజ్యాంగ సవరణను తీసుకురావడం జరిగింది. ఇది చాలా సమంజసమైనదని, నేను నా పార్టీ తరఫున సంపూర్ణ మైన మద్దతు ప్రకటిస్తున్నాను.

శ్రీ డి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, రిజర్వేషన్స్ గురించి సభానాయకులు ప్రతిపాదించిన యీ రిజల్యూషన్‌ను మా పార్టీ తరఫున మేము సపోర్టు చేస్తున్నాము. ఈ శాసనసభలో ఈ రిజల్యూషన్‌ను తీసుకురావడం చాలా ఆనందదాయకమైన విషయమని మీకు తెలియచేస్తున్నాను. ఇకపోతే, ప్రజాస్వామ్యంలో పొలిటికల్ ఇష్యూస్ గురించి చర్చించేటప్పుడు యీ రాజకీయ రిజర్వేషన్స్ చాలాఅవసరం. అనేక వేల సంవత్సరాల నుంచి అణిగారిన హరిజనులు, గిరిజనులు సమాజంలో ఉంటే, యీనాడు యీ రిజర్వేషన్స్

కల్పించాల్సిన అవసరం ఉంది. ఇది ట్రిమ్ బౌండుగా ఉండాలి. ఎన్నాళ్ళు ఉండాలి అనే విషయాన్ని గురించి పరిశీలించేటప్పుడు వీళ్ళ తాలూకు హిస్ట్రీ, కంట్రీ హిస్ట్రీ, స్టేట్స్ హిస్ట్రీ దృష్టిలో ఉంచుకుని చేయవలసి ఉంటుంది. మా పార్టీ తరఫున నేను బలపరుస్తూ అనందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- అధ్యక్షా, యీనాడు ముఖ్యమంత్రిగారు యీ సభలో 62వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టినందుకు వారికి నా హృదయ పూర్వక అభినందనలు తెలియచేస్తూ, కేంద్రంలో కూడా ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ వారిని కూడా యీ సందర్భంగా నేను నాహృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. ఈ రిజర్వేషన్స్ అనేది షెడ్యూలు కాస్ట్సు, షడ్యూలు ట్రైబ్స్‌కు ఇది ఎదో దయాక్షిణ్యంతో ఇస్తున్నది కాదు. ఈ దేశ సమగ్రత కోసం, యీ దేశం ఐక్యత కోసం, యీ దేశం అభివృద్ధి కోసం ఆనాడు ఎంతో క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నటువంటి ఇండిపెండెన్సు ఉద్యమంలో వీరు అగ్రస్థానంలో ఉండి పోరాటం జరిపిన విషయం మనం మరిచి పోవడానికి వీలులేదు. ఆనాడు 1932కు పూర్వం బ్రిటిష్‌వారు షెడ్యూలు కాస్టు, షెడ్యూలు ట్రైబ్స్‌కు సెపరేట్ ఎలక్టొరేట్‌ను ఏర్పరచి వారిని యీ దేశంలో ప్రత్యేకమైన భాగంగా విభజించాలనే టటువంటి నీచమైన ప్రయత్నం కూడా చేయడం జరిగింది. కానీ ఆనాడు షెడ్యూల్డ్ క్యాస్ట్సు, షెడ్యూల్డ్ ట్రైబ్స్ వారు దానికి తలవంచకుండా ఏమాత్రం దానికి అవకాశం యివ్వకుండా, దాన్ని పూర్తిగా వ్యతిరేకించడం జరిగింది. ఆనాడు మహాత్మాగాంధీ అయితే 12·10
నేమి, ఫాదర్ ఆఫ్ ది కానిస్టిట్యూషన్ అయిన అంబేడ్కర్‌గారు అయితేనేమి, పూనాలో ఆనాడు మ·
ఒడంబడిక చేసుకోవడం జరిగింది. అదే విధంగా అన్ని రంగాల్లో మాదిరిగా పొలిటికల్ సెటప్‌లో కూడా రిజర్వేషన్స్ వుండాలని ఆర్జోజు ఒడంబడిక చేయడం జరిగింది. పది సంవత్సరాలా, యిరవై సంవత్సరాలా, ముప్పది సంవత్సరాలా అనేది సమస్యకాదు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 40 సంవత్సరాలు దాటినా, మిగతా దేశాలతో పోల్చి చూసినప్పుడు చాలా వేనుకబడి వున్నాము. భూమి అంతా ఒకేసారి పుట్టింది. మనుషుల పుట్టుక, మనుగడ ఒకేసారి మొదలయింది. బ్రిటన్, అమెరికాలాంటి దేశాలతో పోల్చిచూసినట్లయితే, ఈనాడు మనం చాలా వెనుకబడి వున్నాము. వంద సంవత్సరాలు వెనుకబడి వున్నాము. గత నలభై సంవత్సరాల్లో మనం నూటికి నూరు పాళ్ళు అభివృద్ధి చెందలేదు.

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టు మీద మాట్లాడుతే బాగుంటుంది. అసెంబ్లీ, పార్లమెంట్ రిజర్వేషన్స్ విషయం చెప్పండి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి:- అధ్యక్షా, షెడ్యూల్డ్ క్యాస్ట్సు, షెడ్యూల్డ్ ట్రైబ్స్ పరిస్థితి ఈనాడు దయనీయంగా వుంది. వారు యింకా రెండవ శ్రేణి పౌరులుగానే వున్నారంటే నిజంగా చాలా శోచనీయమైన విషయం. 10 సంవత్సరాలు, 20 సంవత్సరాలు ఎంత వరకు రిజర్వేషన్ వుంచాలనేది కాకుండా నూటికి నూరు పాళ్ళు అభివృద్ధి చెందేంత వరకు ఈ రిజర్వేషన్స్‌ను కొనసాగించవలసిందిగా నేను గట్టిగా కోరుతున్నాను.

శ్రీ డి. రెడ్యానాయక్ (డోర్నకల్లు):- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈతీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ రిజర్వేషన్స్‌ను ఎప్పుడు ప్రవేశపెట్టినా, మరో పది సంవత్సరాలు, ఈవిధంగా చేసుకుంటూ పోతున్నటువంటి

పద్ధతి సరి అయిన పద్ధతి కాదనేది నా అభిప్రాయం ఎందుకంటే, గత నలభై సంవత్సరాలుగా ఈ రిజర్వేషన్లు అమలు జరుగుతున్నప్పటికీ, హరిజనులు, గిరిజనులు యింకా అభివృద్ధి చెందలేదు. సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వారు పైకి రాలేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే వుంది. కాబట్టి, మరో పది సంవత్సరాలు అనేది కాకుండా, సమాజంలో హరిజనులు, గిరిజనులు కూడా యితర అగ్ర వర్ణాల వారితో సమానంగా అభివృద్ధి చెందేంత వరకు ఈ యొక్క రిజర్వేషన్లు వుండాలనేది నా అభిప్రాయం. అన్ని పార్టీల వారు కూడా జనరల్ సీట్లలో కూడా వీరికి యివ్వాలని అంటున్నారు తప్ప ప్రాక్టికల్‌గా ఎవరూ చేయడం లేదు. నాకు తెలిసినంతవరకూ మన అసెంబ్లీ చరిత్రలో ఆ విధంగా యివ్వడం జరుగలేదు. ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు ఈసారి నాకు జనరల్ సీట్‌కు టికెట్ యివ్వగా గెలవడం తప్ప రిజర్వేషన్ సీటుకు కేటాయించ లేదు. అందరూ, అన్ని పార్టీల వారూ అనడమే తప్ప చేయడం లేదు. అందువల్ల ఈ రిజర్వేషన్ విధానం మరో వంద సంవత్సరాలయినా వుండవలసిన అవసరం వున్నది. హరిజనులు, గిరిజనులు యింకాపైకి రావాలంటే ఎంతో సమయం యివ్వవలసిన అవసరం వుంది. సమానావకాశాలు యింకా కల్పించవలసిన అవసరం వుంది. అందుకొరకు రిజర్వేషన్స్ కల్పించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం అటువంటి వసతులు కల్పించడం ఎంతో అవసరం. ఎందుకంటే ప్రభుత్వం చేసే పనులు వారికి అవగాహన కావాలి. ప్రభుత్వం వారికి ఎటువంటి వసతులు కల్పిస్తోందో, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందో, అవి సక్రమంగా అమలు జరుగుతున్నాయా, లేదా, కనీసం వీటన్నింటినీ చూడడానికి, వారి హక్కుల కోసం వారు పోరాడడానికి, రిజర్వేషన్ల ద్వారా తప్ప సాధ్యం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. శివరామ రాజు:— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్.

శ్రీ డి. రెడ్యానాయక్:— అందరితోబాటు వారు ఎలక్షన్స్‌లో నిలబడి, డబ్బు ఖర్చు పెట్టి, ప్రజల యిన్‌ఫ్లుయెన్సు, రెప్యుటేషన్ సంపాదించకొని నిలబడే తాహతు వారికి మరో వంద సంవత్సరాలకు కూడా వచ్చే అవకాశం లేదు. అప్పటివరకు రిజర్వేషన్లను కొనసాగించ వలసిందే. నేను ప్రతి పార్టీ నాయకుడినీ కోరుతున్నాను. మాటల ద్వారా కాకుండా, జనరల్ సీట్లలో పది మందికో, యిరవై మందికో, హరిజనులకు, గిరిజనులకు సీట్లు యిప్పించగలిగిన నాడు, ఆ కెపాసిటీ వచ్చిననాడు మేము పైకి రాగలుగుతాము. అంతవరకు పైకి రాలేము. ఆ కెపాసిటీ వచ్చే వరకు రిజర్వేషన్స్ కల్పించవలసిన అవసరం వుంది. నాకు జనరల్ సీటులో టికెట్ యిచ్చి గెలవడానికి అవకాశం యిచ్చిన గౌరవ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. రిజర్వేషన్స్ వల్ల గెలిచి వచ్చినప్పటికీ, ఏ చర్చలో కూడా మేము వెనుకబడే వుంటున్నాము.

మిస్టర్ స్పీకర్:— రిజర్వేషన్స్ వుండాలంటారు. మంచిదే కదా.

శ్రీ డి. రెడ్యానాయక్:— రిజర్వేషన్స్ కేవలం, పది, యిరవై సంవత్సరాలు కాకుండా, యితరులతో సమానంగా వచ్చేవరకు, రిజర్వేషన్లు వుండాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు కృ[illegible] [illegible] ెయజేస్తూ, శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, నేను ఈరిజర్వేషన్స్ పొడిగింపును, ఆర్టికల్ 369 క్రింద పార్లమెంట్ ఆమోదించిన దాన్ని, మన శాసనసభ నాయకుడు ప్రవేశపెడుతూ చేసిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో నేను ఒక విషయం మనవి చేయదలను కున్నాను. పది సంవత్సరాల వరకే ఈ పొడిగింపు వున్నా, పది సంవత్సరాల తరువాత వున్న అభివృద్ధిని సమీక్షించుకొని, మరలా రిజర్వేషన్స్ అవసరమా, కాదా అనేది చూసుకొవడానికి మనకు అవకాశం వుంది. ఒకటి మాత్రం స్పష్టం. సాంఘికంగాను, విద్యా విషయకంగాను వెనుకబడిన తనం వున్నంతకాలం రిజర్వేషన్లు కొనసాగవలసి వుంటుంది. కానీ ఎంత త్వరగా అంతరిస్తే అంత మంచిది. ఈ సందర్భంగా రెండు విజ్ఞప్తులు. మొదటిది ఏమిటంటే, మన రాష్ట్ర ప్రభుత్వానికి నేను చేసే విజ్ఞప్తి - 334 ఆర్టికల్ క్రింద కేవలం హరిజనులు, గిరిజనులు మరియు ఆంగ్లో యిండియన్స్‌కు మాత్రమే ఈ రిజర్వేషన్లు వుంటున్నాయి. అందులోనే స్త్రీలకున్నూ, బ్యాక్‌వార్డ్ క్లాసెస్ వారికి కూడాను. రిజర్వేషన్లు వుండాలని మన వైపు నుండి శాసనసభా నాయకుడు ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపడం మంచిది. రెండవ విజ్ఞప్తి బయట ఏదయితే. యాంటీ రిజర్వేషన్ ఉద్యమం సాగుతుందో అది మంచిది కాదు. అది మన జాతి విచ్ఛిన్నతకు దారి తీస్తుంది. ఈర్ష్యా ద్వేషాలకు తావు కల్పిస్తుంది కనుక దాని పైన స్పష్టమైన ప్రకటన చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

Mr. Speaker:- Now, the Hon'ble Chief Minister will reply.

ముఖ్యమంత్రి (డాక్టర్ యం. చెన్నారెడ్డి):- అధ్యక్షా, ఇది అందరికీ అన్ని రాష్ట్రాలలో, అన్ని వర్గాలకూ అంగీకారమైన ప్రతిపాదన. దీన్ని గౌరవనీయులైన సభ్యులందరూ బలపరచినందుకు వారిని నేను అభినందిస్తూ, ఈ ప్రతిపాదనను బలపరచాలని చెప్పి కోరుతూ వున్నాను.

శ్రీ యం. ఓంకార్:- అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమంటే, ముఖ్యమంత్రిగారే చొరవ తీసుకొని ఒక రిజల్యూషన్ పెట్టి, ఆమోదింప చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఇందులో ఎలా యిన్‌కార్పొరేట్ చేస్తారు?

శ్రీ యం. ఓంకార్:- ఈ రోజే అని అనడం లేదు అధ్యక్షా. ఆ తరువాత అయినా చేయండంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- ముందుగా, పార్లమెంట్‌లో అది రావాలి కదా. దయచేసి [illegible] సేవ్ చేయండి.

శ్రీ యం. ఓంకార్:- మన శాసనసభ నుండి, ఆర్టికల్ [illegible] తరగతుల వారికి, స్త్రీలకు కూడా రిజర్వేషన్ వసతి వుండాలని కోర[illegible] కదా. ఇందులో యిన్‌కార్పొరేట్ చేయమని అనడంలేదు. దీన్ని మేము ఆమోదిస్తున్నాము. ము[illegible]మంత్రిగారు

యిప్పుడు కాకపోయినా, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో అయినా తీర్మానం చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఓంకార్‌గారు, నాన్ ఆఫిషియల్ రిజొల్యూషన్ యివ్వండి. మీకు ఎట్లా చేయాలో తెలుసు. పార్లమెంట్ పాస్ చేసిన దాని మీద డిబేట్ చేశారు. మీరు ప్రతిదీ యిన్‌సిస్ట్ చేయవద్దు. పట్టుదల వద్దు.

Mr. Speaker:- The question is:

"That this House ratifies the amendment to the Constitution of India falling within the purview of clause (d) of the proviso to clause (2) of article 368 thereof, proposed to be made by the Constitution (Sixty-second Amendment) Bill, 1989 as passed by the Houses of Parliament."

(Pause)

The motion was adopted and the resolution was passed.

## చట్టబద్ధ తీర్మానము

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన పరిషత్తును ఏర్పాటు చేయాలనీ, భారత రాజ్యాంగపు 169 పరిచ్ఛేదమందలి 1వ ఖండం క్రింద అవసరమైన శాసనాన్ని చేయాలనీ తద్వారా శాసన నిర్దేశాలకు పార్లమెంటు అవసరమని భావించినట్టి అనుబంధ పరిణామ, పర్యవసాన నిర్దేశాల అమలుకు వీలు కల్పిస్తూ, రాజ్యాంగానికి అవసరమైన సవరణను చేయాలని ఈ శాసనసభ తీర్మానిస్తున్నది."

Mr. Speaker:- I request the Minister for Finance, Power and Legislative Affairs to move the resolution.

(The Minister was not present in the House)

Sri M. Raghuma Reddy:- Sir, this is a serious issue ...

(At this stage, the Minister for Finance was seen rushing to his seat)

Mr. Speaker:- He is coming.

20 శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను సభ బయటకు ఎక్కడికీ వెళ్ళలేదు, ఇక్కడే ఉన్నాను.

Mr. Speaker:- P[illegible]se move the resolution.

Sri K. Rosaiah:- Sir, I beg to move the following resolution:

Sri K. Subba Reddy (Koilkuntla):- Sir, under rule 77, a notice of resolution of this type-ten days notice has to be given. Anyway, the Speaker has got discretion.

Mr. Speaker:- See the proviso also under the rule. Apart from the discretion, it is strengthened by the decision of the Business Advisory Committee which has accepted to move this resolution. Therefore, please co-operate. The decision of the Leaders of he parties is binding.

Sri K. Subba Reddy:- Sir, it requires some study.

Mr. Speaker:- There is no illegality, there is contravention of rules and there is no point of order. Please resume your seat.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- సాంప్రదాయం ప్రకారం బి.ఏ.సి.లో తీసుకున్న నిర్ణయాల కాపీలు టేబుల్ మీద పెట్టాలి. ఆ కాపీలు పెట్టనందువల్ల ఈ అనుమానాలు వస్తున్నాయి.

Mr. Speaker:- Please search your papers. I have announced in the House. Please look into your papers.

Sri K. Rosaiah:- Sir, I beg to move the following resolution.

"That this Assembly resolves that the Legislative Council may be created in the State of Andhra Pradesh and that necessary Legislation may be passed under clause (1) of Article 169 of the Constitution of India, containing such provisions for the amendment of the Constitution as may be necessary to give effect to the provisions of the law and also such supplemental, incidental and consequential provisions as the Parliament may deem necessary."

శ్రీ ఎం. ఓంకార్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. గౌరవ మంత్రిగారు ఏమన్నారు అంటే - ఆర్టికల్ 169 క్లాజ్ 1 క్రింద ఈ రిజల్యూషన్ మూవ్ చేశారు. ఆర్టికల్ 169 ఏమ్మెనప్పటికే ఎబాలిషన్ ఆర్ క్రియేషన్ ఆఫ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ అని ఉన్నది. మనము ఉన్న

కౌన్సిల్‌ను శాసనసభ ఆమోదం ద్వారా రద్దు చేశాము కాబట్టి ఇది క్రియేషన్ క్రిందికి రావడం లేదు.

Mr. Speaker:- There is no res judicata. Res judicata won't apply to such cases. When you want you can create and whenever you want you can stop it.

శ్రీ కె. రోశయ్య:- మన రాష్ట్రములో లెజిస్లేటివ్ కౌన్సిల్ కూడా అవసరమని ప్రభుత్వం భావిస్తూ ఈ తీర్మానాన్ని తమ అనుమతితో సభలో ప్రవేశపెట్టడం జరిగింది. నేను సభలో ఉన్నటువంటి అన్ని పక్షాల వారిని ఈ తీర్మానానికి ఆమోదం తెలిపి దీనిని పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను. లెజిస్లేటివ్ కౌన్సిల్స్ ఉండాలా, అక్కరలేదా అనేటటువంటి మాట చిరకాలంగా ఈ దేశములో వాదోపవాదాలు వింటూనే ఉన్నాము. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు కూడా ఈ కౌన్సిల్‌ను రద్దు చేసే సందర్భములో రద్దుకు అనుకూలమైన వాదం, వ్యతిరేకమైనవాదం – రెండూ కూడా తీసుకొని చాలా కూలంకషంగా చర్చించడం జరిగింది. అందువల్ల నేను అట్టే సమయం తీసుకోకుండా మరల ఆ వాదోప వాదాలలోకి వెళ్ళకుండా ఈ తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. ఈ తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదిస్తే మంచిదనే మాట చెపుతూ నేను శెలవు తీసుకుంటున్నాను.

Mr. Speaker:- Resolution moved. Now, Sri Paladugu Venkatarao.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):- అధ్యక్షా, రోశయ్యగారు పెట్టినటువంటి ఈ తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఎందుకంటే రాజ్యాంగం ఏర్పడి నప్పుడే ఈ భారతదేశములో ఉన్నటువంటి పెద్ద పెద్ద రాష్ట్రాలు అన్నిటికి బై-కెమిరల్ లెజిస్లేచర్ ఉంటే తప్ప రాష్ట్రాలలో జరుగుతున్నటువంటి విషయాల మీద చర్చ చేయడం సాధ్యం కాదనే విషయంతోటి ఆనాడు రాజ్యాంగములో నిర్ణయం చేసుకోవడం జరిగింది. అప్పుడు ఉన్న రాష్ట్రాలు తిరిగి భాషాప్రయుక్త రాష్ట్రాలుగా వచ్చినప్పుడు కూడా బై-కెమిరల్ లెజిస్లేచర్ అవసరమని చెప్పి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ బై-కెమిరల్ లెజిస్లేచర్ రాజకీయాలలోకి పోకుండా దీనిని కొనసాగించి ఉండి ఉంటే బాగా ఉండేది. కాని ప్రభుత్వాలు మారగానే ఈ ఉన్నటువంటి వ్యవస్థలు అన్నీ పనికిరావని, ఈ వ్యవస్థ పనికిరాదన్న ఉద్దేశముతో ఆనాడు రద్దు చేయడం జరిగింది. కాని ఈ దేశములో అనేక వర్గాలు అసెంబ్లీకి సరాసరి రావడానికి అవకాశం లేదు. అట్లాంటి వాటికి అన్నిటికి మనము చేసేటటువంటి నిర్ణయాలను పెద్దలు కొంతమంది మరొక సభలో చర్చ చేయడం ఎక్కడయినా మనం ఈ లోయర్ హౌస్‌లో పొరపాటున కాని తొందరలో గాని నిర్ణయాలు ఏమైనా చేస్తే వారు చర్చించి తిరిగి ఇక్కడికి పంపించేదానికి ఈ దేశములో ప్రజాస్వామ్యం సరయినటువంటి పద్ధతిలో కొనసాగించే దానికోసం బై-కెమిరల్ లెజిస్లేచర్‌ను ఒప్పుకోవడం జరిగింది. తిరిగి ఈ రోజున మళ్ళీ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో మనం కౌన్సిల్ తీసుకొని రావడం అవతల ఇంకా వర్గాలు – టీచర్స్ కానివ్వండి, లోకల్‌బాడీస్ కానివ్వండి, గ్రాడ్యుయేట్స్ కానివ్వండి, ఇంకా అనేకమంది పెద్దలు తిరిగి ఇందులో

రావడానికి అవకాశం ఏర్పడుతుంది. దీని వల్ల చర్చలు మరొక స్థాయిలో జరిగేదానికి అవకాశం ఏర్పడుతుంది. నేను మొట్టమొదటిసారిగా, చాలా చిన్న వయస్సులో, శాసన మండలికి అసెంబ్లీ నుంచి ఎన్నిక కావడం జరిగింది. అక్కడ జరిగినటువంటి చర్చల తీరు మనం అసెంబ్లీతో కంపేర్ చేయడం కాదు కాని మొత్తం మీద – రోశయ్యగారు కూడా అక్కడ ఉండేవారు. ఒక తేడా మాత్రం అక్కడా ఇక్కడా కనపడుతూ ఉంటుంది. దీనిని మనం కొనసాగించేదానికోసం వారి దగ్గర నుంచి మంచిని పొందే దానికోసం బయట ఉన్న ఇంటిలిజెన్షియాను ఇన్‌వాల్వ్ చేసి రాజకీయాలకు ముడిపెట్టకుండా దీనిని ఏర్పాటు చేసుకోవాలి. ఒక పార్టీ ప్రభుత్వములోకి రాగానే ఒక వ్యవస్థ పనికిరాదని రద్దు చేస్తూ పోతే ఈ ప్రజాస్వామ్యం మనుగడే కష్టం అవుతుందని మనవిచేస్తూ ఏదైనా వ్యవస్థను రద్దు చేయాలన్నప్పుడు పరిపాలనలో మార్పులు తీసుకురావాలన్నప్పుడు ఆ రాష్ట్రానికి, ప్రజలకు కొత్త విలువలు సంపాదించినప్పుడు ఆ రోజున సంస్థను కాదనవచ్చు కానీ ఒక వ్యవస్థను రద్దు చేయడంవల్ల నూతనమైన పరిస్థితి పెడుతున్నామనే దృక్పథములో ప్రభుత్వం ముందుకు వెళ్లేటట్లయితే అది గౌరవమైనటువంటి పని కాదు, దేశానికీ గౌరవం కాదు. అందుకనే మనవి చేస్తున్నాను. మనమందరం ఇప్పుడు ఆరు కోట్లు దాటి ఆరున్నర కోట్లు ఉంటే ఇంతమంది ప్రజానీకానికి సుమారు 297 మంది సభ్యులమే ప్రతినిధులుగా ఇక్కడ వారి భావాలను వెలిబుచ్చుతాము, వారికి కార్యక్రమాలు అందిస్తాము అంటే దానికి ఆస్కారం లేదు. ఇంకా అనేక సభలు రావలసిన అవసరం ఉంది. జిల్లా పరిషత్తుల దగ్గర నుంచి ఇక్కడ మనం ఆ పెద్దల సభను తీసకువచ్చి పెట్టినందువల్ల ఈ రాష్ట్రాన్ని గౌరవించిన వారమవుతాము, బయట ఉన్న పెద్దలందరిని గౌరవించిన వారమవుతామని మనవి చేస్తూ ఈ తీర్మానాన్ని బలపరచవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోనగిరి):– అధ్యక్షా, ఆర్థికశాఖామాత్యులు ప్రతిపాదించిన శాసన పరిషత్తు ఏర్పాటుచేయాలనే తీర్మానాన్ని మాపార్టీపరంగా మేము వ్యతిరేకిస్తున్నాము. ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు అన్నా, ప్రజాస్వామ్యం అన్నా మాకు ఎంతో గౌరవం, విశ్వాసం ఉన్నవి కాబట్టే మరి ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నామని మనవి చేస్తున్నాను. అదే విధంగా రాజ్యాంగం రచించిన దానిని బట్టి, అప్పుడు గల పరిస్థితులను 12·30
బట్టి అయితేనేమి, అప్పుడు గల నిరక్షరాస్యత వల్ల అయితేనేమి, ప్రజల చేత మ·
ఎన్నుకోబడిన శాసన సభ్యులలో మేధాశక్తి గల వారు తక్కువ మంది ఉంటారనే ఉద్దేశ్యంతో ఆ రోజులలో మేధావులకు ఒక సభ ఉండాలనే ఉద్దేశ్యంతో కౌన్సిల్ ఏర్పాటు చేసిన విషయము మీ అందరికీ తెలిసినదే. కాని ఏ ఉద్దేశంతో, ఏ నమ్మకంతో, ఏ ఆశయాలతో, ఆనాడు పెద్దలు కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారో, ఆ నమ్మకాలకు, ఆ ఆశయాలకు వమ్ము కలిగేలా చేసి, కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడమే కాకుండా, పదవులు కావాలన్న వారికో, ప్రజల చేతిలో ఓడిపోయిన వారికో ఆనాడు కౌన్సిల్‌లో స్థానం కల్పించిన సంగతి తెలిసినదే. అందుకనే ఆనాడు మా తెలుగుదేశం ప్రభుత్వం, అప్పటి మా ముఖ్యమంత్రి రామారావుగారి నాయకత్వంలో, ఈ పద్ధతి బాగాలేదని, ఈనాడు శాసనసభలో చాలామంది విద్యావేత్తలు, విజ్ఞానవంతులు ఉన్నారనే ఉద్దేశంతో కౌన్సిల్‌ను రద్దు చేయడం జరిగింది. ఈ రోజు ఈ ప్రభుత్వానికి ఈ బుద్ధి ఎందుకు పుట్టిందో నాకు అర్థం కావడం లేదు. ఈ రోజున శాసనసభలో చాలామంది విద్యావేత్తలు, విజ్ఞానవంతులు, ఎంతోమంది

బాగా అనుభవం కలిగిన వారు, లాయర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు ఉన్నారు. గ్రాడ్యుయేట్లు, పోస్ట్‌గ్రాడ్యుయేట్లు ఉన్నారు. అంతేకాక ఈ శాసన సభలో గతంలో కౌన్సిల్‌లో సభ్యులుగా ఉన్న కొంత మంది పెద్దలు కూడా ఉన్నారు. రోశయ్యగారు, జనార్ధనరెడ్డిగారు, నాగేశ్వరరావుగారు, శివరామరాజుగారు, శ్రీమతి ఉమాదేవిగారు, హనుమంతరావుగారు, నర్సిరెడ్డిగారు — వీరంతా గతంలో కౌన్సిల్ సభ్యులుగా ఉండి, శాసనసభకు ఎన్నికయినారు. ఈ శాసన సభలో చాలామంది అన్ని విధాలా అనుభవం గలవారు, విజ్ఞులు ఉన్న సందర్భంలో, శాసన మండలి ఏర్పాటు చేయవలసిన అవసరం ఎందుకు ఏర్పడిందని అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనే ఉద్దేశంతో, రాజకీయంగా ఓడిపోయిన వారికి పునరావాసం కల్పించడానికి, వారి పదవుల కోసం, వారి క్షేమం కోసం, వారి సంక్షేమం కోసం, ఈ రోజు కౌన్సిల్ ఏర్పాటు చేయాలనే దురుద్దేశం వారికి వచ్చిందని మనవి చేస్తున్నాను. ఈ సభలో చాలామంది గతంలో సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, మండలాధ్యక్షులుగా, జిల్లాప్రజా పరిషత్ అధ్యక్షులుగా పని చేసిన వారు ఉన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ ఛైర్మన్లుగా, కౌన్సిలర్లుగా పని చేసిన కొంత మంది అనుభవం గల పెద్దలు ఈనాడు ఈ సభలో ఉన్నారు. ఎంతో మంది ఉపాధ్యాయ వృత్తి నుంచి, మిగతా ఉద్యోగాలనుంచి వచ్చిన వారు కూడా రాజీనామాలు చేసి, ప్రజల క్షేమం కోసం, వారి సంక్షేమం కోసం కార్యక్రమాలు చేపట్టడానికి ఈ సభకు వచ్చిన సందర్భంలో అదనంగా ఎన్నుకోబోయే వారు ఇంతకంటే మేధావులుగా ఉండే అవకాశం ఏ మాత్రం అయినా ఉందా అని ప్రశ్నిస్తున్నాను. మేధావుల కోసం ఈ సభ అని అంటున్నారే? ఇక్కడున్న 294 మంది శాసన సభ్యులలో ఏ ఒక్కరూ ఆ మేధావులకు తీసిపోరు. వీరి బుర్రలలో మట్టి ఉందా? వారి బుర్రలలో అదనంగా ఇంకా ఏమయినా ఉండే అవకాశాలున్నాయా అని నేను అడుగుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. జీవన్ రెడ్డి (జగిత్యాల) :— అధ్యక్షా, .....

(శ్రీ డి. శ్రీపాద రావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అధ్యక్షా, దుర్బుద్ధితో, రాజకీయ పునరావాసాలు కల్పించాలనే .....

(ఇంటరప్షన్స్)

ముఖ్యంగా ఈ తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీ సభ్యులే వ్యతిరేకించాలి. ఎందుకంటే కౌన్సిల్‌లో మెంబర్స్ వస్తే, పోటీ ఎక్కువ అవుతుంది. ఎంతోమంది మంత్రులుగా చివరకు ముఖ్య మంత్రి పదవికి కూడా పోటీ పడే అవకాశముంది. వారికే నష్టం అని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి.— అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ "ఈ సభలో గల సభ్యుల బుర్రలో మట్టి ఉందా" అన్నారు. ఆ ప్రక్కన గల సభ్యుల బురలో మట్టి ఉండి, ఈ విధంగా మాట్లాడుతున్నారేమో మాకు తెలియదు. ఆ మాటలు రికార్డు నుండి ఎక్స్‌పంజ్ చేయండి.

ఛైర్మన్:— ప్లీజ్ రెస్యూం యువర్ సీట్.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— అధికార పార్టీ సభ్యులకు నేను మనవి చేసేది ఏమంటే వారికే పోటీ వస్తుంది. కౌన్సిల్ నుంచి వచ్చే సభ్యులలో కొందరికి మంత్రులుగా వచ్చే అవకాశ ముంది. నిజం చెప్పాలంటే వారికే నష్టం కౌన్సిల్ వస్తే మంత్రిపదవులకు పోటీ పెరుగుతుంది. ముఖ్యమంత్రి పదవి కోసం కూడా పోటీ వచ్చే డేంజర్ ఉంది. గమనించాలి. ప్రజలచే ఎన్నుకోబడని వారికి, ఓడిపోయిన వారికి కౌన్సిల్‌లో ....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:— అధ్యక్షా, గౌరవనీయులైన మాధవరెడ్డిగారు మా గురించి "మొసలి కన్నీరు" కారుస్తున్నారు. మా గురించి మేము చూసుకుంటాము. ఆ కన్నీరు ఆపమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— ఈ సభలో క్రొత్త సభ్యులు చాలామంది ఉన్నారు కనుక గతంలో జరిగిన సంఘటనలు చెబుతున్నాను. గతంలో శాసనసభలో మేధావులు లేరని, శాసన మండలి నుంచి భవనం వెంకట్రాంగారిని ముఖ్యమంత్రిని చేసిన సంఘటన ఉంది.

(అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం)

ఛైర్మన్:— ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— ఆనాడు శాసన సభ సభ్యులు కాని అంజయ్యగారిని, విజయ భాస్కరరెడ్డిగారిని ముఖ్యమంత్రులను చేసిన ఘనత వారికే చెందుతుంది.

(ఇంటరప్షన్స్)

కొంతమంది శాసన మండలి సభ్యులను మంత్రులను చేశారు. అందులో ముఖ్యంగా రోశయ్యగారు ఉన్నారు. జనార్ధనరెడ్డిగారు ఉన్నారు. ఈ సంఘటనలన్నీ చూస్తే, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ వారికే కష్టం. రాజకీయ పునరావాసం కోసం కేవలం ఈ ప్రయత్నమని చెప్పాలి. మేధావులకి ఇక్కడ స్థానం దొరకదు. రాజకీయంగా పలుకుబడి గలవారికి, డబ్బు గల వారికి, ప్రజల చేత ఓడిపోయిన వారికి పునరావాసం కల్పించడానికి మాత్రమే ఈ కౌన్సిల్ ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ఆ రోజు మా తెలుగుదేశం ప్రభుత్వం రామారావుగారి నాయకత్వంలో రద్దు చేయడం జరిగిందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

అంతేకాకుండా కౌన్సిల్ వల్ల ఇంకా ఎన్నో ఇబ్బందులు, సమస్యలు వచ్చిన సంగతి మనకు తెలిసినదే. శాసన సభలో ఎందరో మేధావులున్నారు. ఇక్కడ ఎన్నో బిల్స్ తెస్తే, వాటి ప్రతిఫలం ప్రజలకు వెంటనే అందాలనుకుంటే, ఆయా బిల్స్ ఆరు నెలలు, సంవత్సరం పాటు కూడా పెండింగు పెట్టిన రోజులెన్నో ఉన్నాయి. ఈనాడు ఆర్థిక శాఖామంత్రిగారు

చెబుతున్నారు. లోటు ఉందంటున్నారు. డబ్బు లేదంటున్నారు. ఏ కార్యక్రమం చేపట్టాలన్నా ఇబ్బంది గల విషయం సభ దృష్టికి తెచ్చారు. వాస్తవంగా, కౌన్సిల్ తెస్తే, ఇంకా అదనంగా రూ. 3 నుండి రూ. 4 కోట్ల వరకూ ఖర్చయ్యే అవకాశముంది. కనుక ఎందుకు కౌన్సిల్ కావాలని అడుగుతున్నారు? మరొకసారి వారు ఆలోచించాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వచ్చి 45 రోజులయింది. కౌన్సిల్ లేకపోతే కొంపలు మునిగిపోతాయన్న తొందరలో రోజుకు 4 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఈ రోజు ఈ సమావేశం దేని కొరకు ఏర్పాటుచేయవలసి వచ్చింది? అంత ఖర్మ ఈ ప్రభుత్వానికి ఎందుకు పట్టింది? ముఖ్యంగా భారతదేశంలో చూసినట్లయితే కేవలం 6 రాష్ట్రాలలో మాత్రమే కౌన్సిల్ ఉంది. మిగతా రాష్ట్రాలలో ఎక్కడాలేదు. దినదినానికి ప్రతియొక్క రాష్ట్రంలో ఈకౌన్సిల్ తీసివేయాలనే ఉద్దేశ్యానికి వస్తున్న సందర్భంలో ఆంధ్రరాష్ట్రంలో ఈ ప్రభుత్వానికి ఈ దుర్బుద్ధి ఎందుకు పుట్టింది? మరొకసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఎప్పటికప్పుడు ఖర్చులు పెరిగిపోతున్నాయి. ఈ సందర్భంగా 3, 4 కోట్ల రూపాయలు ప్రభుత్వం మీద అదనపు భారం పడే పరిస్థితి ఉంది. ప్రజల కోసం చేసే బిల్లులు వెంటనే పాస్ చేసే దానికి వీలు కాని పరిస్థితులు గతంలో ఎన్నో ఉన్నాయి. 6 నెలలు, సంవత్సరం కూడా లేట్ చేసిన సందర్భాలున్నాయి కాబట్టి వీటిని దృష్టిలో పెట్టుకొని చూసినప్పుడు కౌన్సిల్ ఏర్పాటు చేయవలసిన అవసరం లేదు. మా పార్టీ అందరి తరఫున కూడా వ్యతిరేకిస్తున్నాను. ప్రజలు మీకు అధికారం ఇచ్చారు. 5 సంవత్సరాలు చక్కగా ఏలండి. తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు కాకుండా ఇంకా కొత్త సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి చక్కగా ప్రజలకు సహాయం చేయాలి తప్ప కేవలం తెలుగుదేశం గవర్నమెంటు చేసిన మంచి కార్యక్రమాలను, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రద్దు చేయాలనో – లేక తెలుగుదేశం ప్రభుత్వం గతంలో చెడు కార్యక్రమాలుంటే రద్దు చేసినవి మరలా అమలు చేయాలనో ఆలోచించడం ఏమాత్రం ఈ ప్రభుత్వానికి సమంజసం కాదని మనవి చేస్తున్నాను. ప్రజలు నమ్మి అధికారం ఇచ్చిన సందర్భంలో మీరు సరయిన పద్ధతిలో సద్వినియోగం చేసుకొని ప్రజలకు సహకరించాలని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుకుంటూ, ఏదయితే ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని మేము మనస్ఫూర్తిగా వ్యతిరేకిస్తూ, మాతోబాటు మిగతా సభ్యులు అందరూ కూడా సహకరించాలని నేను మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):– అధ్యక్షా, రోశయ్యగారు ద్విపాత్రాభినయం చేయవలసి ఉంటుంది. ఎందుకంటే ఆర్థికమంత్రిగారు ఒక వైపు డబ్బు లేదు అంటున్నారు. బొక్కసం ఖాళీ అని శ్వేత పత్రం ఇచ్చారు. శాసనసభా వ్యవహారాల మంత్రిగా మరొకవైపు డబ్బు ఉందని చెబుతున్నారు. దీనిని ప్రవేశ పెట్టడం ద్వారా. దానిని ఎట్లా సమర్థిస్తారో నాకు అర్థం కావడం లేదు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను అసలు ఏమీ చెప్పకుండానే నాగేశ్వరరావుగారు ఆలోచన చేసి ఆ మాట నాకు అంటగడుతున్నారు. నేను అందుకనే గౌరవనీయ సభ్యుల ఇంతింత పొడవయిన ఉపన్యాసాలు చెబితే విందామని నాలుగు మాటలు చెప్పి ముగించాను ప్రతి మాటకూ జవాబు చెప్పడానికి నాగేశ్వరరావుగారు మాట్లాడిన తరువాత వివరిలో వివరించడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఒక వైపు డబ్బు లేదూ అంటున్నారు. ఇప్పుడు డబ్బు ఖర్చు అయ్యే తీర్మానం ప్రవేశ పెట్టారు. వారు రెండు పాత్రలలో ఉన్నాడు ఆర్థిక మంత్రిగా, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగా ఉన్నారు. వారు మరొక రకంగా అనుకోరని చెబుతున్నాను. మా పార్టీ విధానంలో ఈ లెజిస్లేటివ్ కౌన్సిల్ అవసరం లేదు మన రాష్ట్రానికి కౌన్సిల్ అవసరం లేదని గతంలో కూడా మా పార్టీ బలపరచింది. రద్దుకు అనుకూలంగా వోటు వేసాము. బై–కెమరల్ సిస్టం అవసరంలేదు. ప్రతిపక్షం అధికారంలో ఉన్న బెంగాల్, కేరళ రాష్ట్రాలలో కూడా కౌన్సిల్ అవసరం లేదని పెట్టారు. ఇక్కడ కూడా వద్దని మా అభిప్రాయంగా సలహా ఇస్తున్నాను. మిత్రులు ఏమీ అనుకోకపోతే ఒక మాట. ఈ కౌన్సిల్ సృష్టించడం వల్ల అదనపు భారం పడుతుంది. వారి పార్టీకి కూడా అదనపు కష్టాలూ, నష్టాలూ వస్తాయి. నిన్న ఎంతో ప్రసవ వేదన పడి ఇది ఇక్కడికి తీసుకు వచ్చారు. మొత్తం మీద మజ్జిగ డైల్యూట్ అయింది. మీలోనే మీకు పోటీదారులు వస్తారని మాకు అనుమానం. అధ్యక్షా, నేను కౌన్సిల్‌లో ఉన్నప్పుడు కూడా మా పార్టీ తరఫునుంచే కౌన్సిల్ రద్దుకు వోటు వేసాను. ఇక్కడ పాసయిన ప్రతి అంశం అక్కడ చర్చించబడడం రెండు చోట్ల చర్చించడం అంటే కాలహరణం జరుగుతుంది. రెండు హౌసులుండడం వల్ల మనీ కూడా వేస్టు అవుతుంది. ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితిలో అది మంచిది కాదు. దీనిని సృష్టించడానికి మా పార్టీ వ్యతిరేకిస్తున్నది. ఒకసారి రద్దు అయింది. మళ్లీ క్రొత్తగా క్రియేట్ చేసి తలనొప్పి తెచ్చుకోవడం అవుతుంది కనుక మా పార్టీ వ్యతిరేకిస్తుందనీ, బలపరచలేదనీ మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):– అధ్యక్షా, ఇప్పుడు కౌన్సిల్ మళ్లీ పునర్నిర్మించాలని తీర్మానం పెట్టారు. నేనూ, మా పార్టీ దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. ఈ పరిస్థితులలో అది అవసరం కూడా. కారణాలు ఏమిటంటే – చేతికి మామూలుగా 5 వేళ్లు ఉంటాయి. ఇది 6వ వేలుగా అవుతుంది. అది అదనపు భారం. కాబట్టి దానిని తెగ గొట్టాలి. ప్రతి దానికీ ఆటంకపరుస్తూ ఉంటుంది. దానిని తీసుకువచ్చి అతకబెట్టాలంటే మంచి పద్ధతి కాదు. శ్వేత పత్రం పెట్టారు. చదవమన్నారు. అంతా దివాళా అయిపోయిందీ, అంతా బిల్లులు పడిపోయిందీ, ఖజానా ఖాళీ అయిపోయిందీ అన్నారు. మరి ఇది ఎందుకు? ఒక వైపు ఖాళీ అయిందని చెబుతూ మరొక వైపు అదనపు భారం – ఇది మీ మీదా, మా మీదా అనే కాదు మన అందరి మీద, మన ప్రజల మీద కూడా పడుతుంది. దీనిని ఎందుకు చేస్తున్నారు? అదనపు భారం అన్నది పెట్టుకొంటూ, ఆ భారాన్ని ప్రజల మీద కూడా మోపడం అంటే ఆలోచించవలసిన అవసరం ఉంది. అదనంగా ప్రజలకు కలిగే ఉపయోగం ఏమిటీ? నిల్. ఇక్కడ చేసిన చట్టాలు సరి చేయడానికి అన్నారు. మన సభా నాయకులే పెద్ద డాక్టరు. ఇక్కడ ఈ హౌసులో కూడా పెద్ద పెద్ద ఇంజనీర్లు ఉన్నారు, డాక్టర్లు ఉన్నారు. ఇక్కడేదయినా పొరపాటు జరిగితే కరక్టు చేయడానికి గవర్నరు, రాష్ట్రపతి ఉన్నారు. మరి ఇంకా కౌన్సిల్ దేనికి. ఇది కావాలని దొడ్డి దారిన కొంతమందిని తీసుకురావడానికి పెద్దలు సృష్టించి పెట్టడం తప్ప ఇంకొకటి కాదని స్పష్టం అవుతోంది. అయ్యా, దీనివల్ల అధికార దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉంది. వెరీ రీసెంట్ ఎక్జాంపుల్ ఒకటి చెబుతాను. 1983 కంటే ముందు జరిగింది ఒక రాష్ట్రంలో అక్కడ 12 నామినేటెడ్ పోస్టులున్నాయి. కౌన్సిల్‌లో. 5 సంవత్సరాల నుంచీ ఖాళీ ఉన్నాయి. ఎలక్షనులకు ప్రగుత్నించాదు మున్న వాటిని పూర్తి చేసారు. దేనికి ఇది

రాబోయే కాలంలో ఎవరి ప్రభుత్వం వస్తుందో ఏమో, బిల్లులు పాస్ చేయడానికి మెజారిటీ ఉంటుందో ఉండదోనని రీసెంట్‌గా ఫిలప్ చేసారు. అదే పద్ధతి ఇక్కడ కూడా ఉపయోగించ దలచారా? అది ఇక్కడ పెట్టదలచుకొన్నారా? అధికార దుర్వినియోగం లేదు. అదనపు ప్రయోజనం లేదు. ఇది సిక్స్‌త్ ఫింగర్. ఆటంకపరచే విధంగా రాష్ట్ర వ్యవస్థకూ, ప్రజలకూ ఉంది. దయచేసి దీనిని పెట్టడం మంచిది కాదు. 6, 7 సంవత్సరాలు కౌన్సిల్ లేదు. తీసి వేసాము. అన్ని సంవత్సరాలు కౌన్సిల్ లేకపోయినంత మాత్రాన మనకు జరిగిన నష్టం ఏమిటి? కౌన్సిల్ పెట్టనందువల్ల రాష్ట్ర ప్రజలకు శాసన సభకు, శాసన సభ్యులకు, చట్టాలు చేసేదానికి జరిగిన ఆటంకం ఏమిటి? వచ్చిన నష్టం ఏమిటి? అభివృద్ధి ఎంత పోయింది? మనకు ఇబ్బంది జరిగిందీ అంటే, దానిని ఆలోచించడానికి వీలుంటుంది. అంత నష్టం ఏమీ జరగలేదు. ఏదయినా నష్టం జరిగితే అది రేపు మీకే జరుగుతుంది. మీ పార్టీలోనే తగాదాలు వస్తాయి. ఎం.ఎల్.గా లేను కాబట్టి ఎం.ఎల్.సి కావాలని అంటారు. అంతే కానీ రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా, ప్రజల మీద అదనపు భారం పడుతున్న దృష్ట్యా నేను దీనిని టోటల్‌గా అపోజ్ చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:— అధ్యక్షా, నేను ఈ తీర్మానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. బహుశ: భారతదేశ చరిత్రలో ఒక పురోగమి దృక్పథం నుంచి తిరోగమనం వైపు మళ్ళడం అనేది ఇదే మొదటిసారి. ఇది వరకు వెస్ట్ బెంగాల్‌లో, పంజాబ్‌లో, తమిళనాడులో, కేరళ రాష్ట్రాలలో కౌన్సిల్స్‌ను రద్దు చేసుకొన్నారు. వెస్ట్ బెంగాల్‌లో 1969వ సంవత్సరంలో, పంజాబ్‌లో 1970వ సంవత్సరంలో, తమిళనాడులో 1986వ సంవత్సరంలో ఇక్కడ మనం 1985వ సంవత్సరంలో రద్దు చేసుకొన్నాము. ఒకసారి రద్దు చేసిన తరువాత తిరిగి పునరుద్ధరించుకోబడడం అనేది మరల ఆంధ్రప్రదేశ్‌లోనే ఆరంభం అయింది. ఈ తిరోగమనం పఠించిన వారు ఇంకొకరు వున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని మరింత తిరోగాములుగా తయారుకావాలని అంటున్నారు. ఫరవాలేదు.

(ఇంటరప్షన్స్)

మేము దీనిని వ్యతిరేకించడానికి ప్రధానమైన కారణం ఇది ఫ్యూడల్ వ్యవస్థ యొక్క స్వరూపం. స్వయంగా సామాన్య ప్రజానీకం చేత ఎన్నుకోబడిన శాసన సభ్యులను, ఆ సభ్యులతో కూడిన శాసన సభను అగౌరవ పరచడానికి, వారికి వున్న అధికారాలను కత్తిరింపులు చేయడానికి ఒక పెత్తందారీ ధోరణిలో, ఒక పెద్దగా మన తల మీద కూర్చోడానికి పున: ప్రతిష్ఠించబడుతున్న ఒక ఫ్యూడల్ వ్యవస్థ యొక్క స్వరూపం. ఏ అభ్యుదయకాముకుడు కూడా దీనిని బలపరచడు. పైగా వారు ప్రజాస్వామ్యం, ప్రజా స్వామ్యం అనే పేరుతో ప్రజలు నేరుగా ఎన్నుకొన్న సభ్యులకు వున్న అధికారాలను కత్తిరించే అప్రజాస్వామిక వ్యవస్థను పున: ప్రతిష్ఠాపన చేస్తున్నారు. దీని వల్ల తాత్కాలికంగా రాజకీయ నిరుద్యోగులకు రాజకీయ పునరావాసం కల్పించడానికి ఉపయోగ పడవచ్చేమో కానీ దీని దుష్ఫలితాలు మాత్రం చాలా దుర్మార్గంగా వుంటాయి. ఇది ప్రజల చేత ఎన్నుకోబడిన శాసన సభ్యుల గౌరవాన్ని కించపరచడం, వారికి వున్న అధికారాలను తగ్గించడం. ఇది పూర్తిగా అభివృద్ధి నిరోధకమైన ఆలోచన. దయచేసి ఇప్పటికయినా ఈ అభిప్రాయాన్ని మానుకోవాలని కోరుతున్నాను. ఈతీర్మానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, గౌరవ ఫైనాన్స్ మంత్రిగారు లెజిస్లేటివ్ కౌన్సిల్ రాష్ట్రంలో వుండాలని ఒక అఫీషియల్ రెజల్యూషన్‌ను ఈ శాసన సభలో ప్రవేశ పెట్టారు. ప్రత్యేకంగా రాజ్యాంగం రచించేప్పుడు రాష్ట్రంలో రెండు సభలు వుండాలని, అవసరం అనుకొంటే వుండవచ్చు, ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం వద్దు అనుకొంటే దానిని మానుకొవచ్చని రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. గత రెండు సార్లు నేను ఈ శాసన సభకు ఎన్నిక అయ్యాను. నేను అనుభవపూర్వకంగా తెలుసుకొన్నది ఏమిటంటే ఎన్నో శాసనాలను మనం ఈ శాసన సభలో పాస్ చేసినప్పటికి కూడా ఈ శాసనసభలో ఆ శాసనాలను ఎవ్వరయినా చదివారా, ప్రజాఆమోదంగా వాటిని ఎప్పుడయినా పాస్ చేశామా అనేది ఒక్కసారి మనం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. చట్టాలను పాస్ చేస్తున్నాము. ఒక్క సంవత్సరంలోనే, 7, 8 అమెండ్‌మెంట్స్ చేస్తున్నాము.

(ప్రతిపక్షం నుండి అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎవరు చదవలేదనేది భావ్యం కాదు. సభను అగౌరవ పరచడం .....

శ్రీ కె. ఎరన్నాయుడు:- ఏమయినా పొరపాటు వుంటే నేను క్లారిఫై చేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సభ్యులు ఎవరూ చదవలేదని చెప్పడం అనేది సభను అవమానపరిచినట్లే. ఎవరు చదవకపోతే అమెండ్‌మెంట్స్ ఎలా ఇచ్చారు? బిల్లులను పాస్ చేసుకొనే సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు వాకౌట్లు చేసినా మాట్లాడకుండా బలపరచిన సందర్భాలు వున్నవి. మరి ఇప్పుడు ఇది నాకు ఆశ్చర్యంగా వున్నది.

Chairman:- I will go through records, and if there is anything objectionable that will be expunged.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- గౌరవ సభ్యులు అబ్జెక్షన్స్ పెట్టారు. నా ఉద్దేశ్యం ఆ విధంగా కించపరచడం కాదు. శాసన సభలో చట్టాలను ఎవరు చదవడం లేదని కాదు.

(అంతరాయం)

చట్టాలను పాస్ చేసేప్పుడు క్షుణ్ణంగా అంటే .....

(ప్రతిపక్షం నుండి అంతరాయం)

అధ్యక్షా, ఈ విధంగా అంతరాయాలు వుంటే ఎలా? తమరు కంట్రోల్ చేయకపోతే నేను మాట్లాడను.

ఛైర్మన్:- వారు మాట్లాడిన దానిలో ఏదయినా అభ్యంతరం వుంటే తీసి వేద్దాము. వారిని మాట్లాడనియ్యండి.

Sri Ashok Gajapathi Raju:- He should not provoke.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- నేను సర్వ స్వతంత్రుడిని. నన్ను అడిగే హక్కు ఈ శాసనసభలో ఎవ్వరికి కూడా లేదు. నన్ను ప్రజలు నేరుగా ఎన్నుకొన్నారు. నా అభిప్రాయాలు చెప్పడానికి నాకు సర్వ స్వతంత్రం వున్నది. నన్ను డిక్టేట్ చేయడానికి ఏ ఒక్కరికి కూడా హక్కు లేదు.

(అధికార పక్షం నుండి చప్పట్లు)

Chairman:- If there is anything objectionable we will remove.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- మేము ఏ రాజకీయ పార్టీ దయాదాక్షిణ్యాలతో ఎన్నిక కాలేదు. ప్రజల చేత ఎనుకొబడ్డాము. నన్ను ఎవరూ డిక్టేట్ చేయడానికి హక్కు లేదు.

శ్రీ ఎం.బి. చౌహాన్ (దేవరకొండ ఎస్.టి.):- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

ఛైర్మన్:- చౌహాన్‌గారు దీని మీద పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పండి.

శ్రీ ఎం.బి. చౌహాన్:- అధ్యక్షా,-నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటంటే ఈ సభలో నా హక్కును త్రోసి పుచ్చడానికి ఎవరికి వీలులేదన్నారు. సభను అగౌరవ పరిచే పద్ధతిలో మాట్లాడే హక్కు వారికి వుందా అనేదే నా పాయింట్ ఆఫ్ ఆర్డర్. గతంలో ఈ సభలో ఎవరు ఏమీ చదవలేదని అనడం, - ఇంతకు క్రితం ఆమోదించినప్పుడు వారు అధికార పక్షంలో వుండి మాట్లాడలేకపోయారేమో కానీ మేము ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా వర్కవుట్ చేశాము. వారు ఈ విధంగా సభను అగౌరవ పరిచే పదజాలం వాడినందున వాటిని రికార్డు నుంచి తొలగించాలి. గతంలో ఎవరూ ఏమీ చదవలేదన్నారు. మేము చదివాము. వారు కౌన్సిల్ రద్దు చేసిననాడు వోటు వేశారు. వారిని ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడమని, సభను అగౌరవ పరచవద్దని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- అధ్యక్షా, ఎర్రన్నాయుడుగారు వారి అభిప్రాయాన్ని స్వేచ్ఛగా చెప్పవచ్చు కానీ సబలో ఒక చిన్న చురక వేశారు. ఆ చురక అందరికి ముట్టింది. తమరికి కూడా ముట్టింది. తమరు చూస్తూనే వున్నారు. ఆనాడు అధికారపక్షం బెంచీలో వున్నారు. వద్దని మాలాగానే చేతులు ఎత్తిన వాళ్లే. ఈ వాళ మరల కావాలని అంటున్నారు. ఏదో గురిగింజ సామెతలాగా ఆనాడు చేసి ఈనాడు మరల శాసనాలను చదువుకునే అధ్యయన శక్తి లేదని, అసమర్థులని చెప్పే మాట ఏమిటి? మమ్ములను డిస్‌క్వాలిఫై చేయడం మంచిది కాదు. డ్యూయెల్ రోల్ క్లైమ్ చేసే వారికి ఈ అధికారం వుండదు. ఈ స్వేచ్ఛ యివ్వకూడదని మనవిచేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, according to Rules of Procedure in the House, no member is expected to trade insults with other members. But, here the honourable member has traded insults. Whatever he spoke must be his opinion,

but definitely generalisting it and extending to all the members in the House is not good.

I, therefore, request that these remarks may be expunged from the records; or else you give us the same liberty to trade.

Chairman:- I will have to go through records.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, నేను మాట్లాడింది గౌరవ సభ్యులకు యీ సభకు యిన్సల్ట్ అయిందని గౌరవ సభ్యులు అంటున్నారు. నేను ఆ వుద్దేశముతో అంటే దానిని ఎక్స్‌పంజ్ చేయండి, నాకేమి అభ్యంతరం లేదు. నా వుద్దేశము ఏమంటే, యీ సభలో చట్టాలు క్షుణ్ణంగా ఒకవేళ పాసు చేసినట్లయితే ఒకే సంవత్సరములో 20, 30 అమెండుమెంట్సు - కొన్ని చట్టాలకు 7, 8 అమెండుమెంట్సు చేశాము - అందుకని రెండవ హౌస్ వుంటే బాగుండేదని - ఆ విధంగా నా వుద్దేశము చెప్పాను. ఇప్పుడు గౌరవ సభ్యులు మాధవరెడ్డిగారు మాట్లాడుతూ, చాలా మంది మేధావులు యీ శాసన సభలో వున్నారు, యింకా కౌన్సిల్ అక్కర లేదు అని చెప్పారు. అసలు రాజ్యాంగంలో ఎందుకు పెట్టుకోవాలి, అవసరమా లేదా అనేది వచ్చినప్పుడు ఆ రోజు మేధావులు ఆలోచించారు. ఉండాలని పెట్టారు. ఎందుకంటే, శాసనసభలో ఏద్నైనా తొందరపడి చేసినప్పుడు - ప్రత్యక్షంగా ఎన్నుకోబడినటువంటి శాసనసభ్యులు అనేక ప్రజా సమస్యలలో టైమును ఎక్కువగా వెచ్చిస్తున్న సందర్భములో - మేధావులతో కూడిన ఒక సభను ఏర్పాటు చేస్తే, శాసనసభలో పాసు అయిన దానిని చాలా క్షుణ్ణంగా పరిశీలించి పాసు చేస్తే ప్రజా సంక్షేమానికి వుపయోగపడుతుందనే వుద్దేశముతో అది చేయడం జరిగింది. ఈ రోజు తెలియజేస్తున్నాను. ఒకవేళ నేరుగా, ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన సభ్యులు తెలివి అయినవారు కాకపోతే, యీ రోజు నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం జాతీయ స్థాయిలో పేరు గడించిన శాస్త్రవేత్తలను మంత్రివర్గంలోకి ఎందుకు తీసుకుందని మనవి చేస్తున్నాను. వారి సర్వీసెస్ నేషనల్ ఫ్రంటు గవర్నమెంటుకు కావాలి. వారు నేరుగా ప్రత్యక్షంగా ఎన్నుకోబడలేదు గాబట్టి నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం భారత దేశ ప్రతిష్టను పెంచడానికి, మంచి పరిపాలన చేయాలని ఆ శాస్త్రవేత్తలను తీసుకున్నది. రేపు వారికి రాజ్యసభలో సభ్యత్వం యివ్వబోతున్నారు. దానికి ఏమి సమాధానం చెబుతారు? ఉన్న వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. మన ప్రక్క రాష్ట్రములో యింతకు ముందున్న అన్నా డి.యం.కె. ప్రభుత్వము కౌన్సిల్‌ను రద్దు చేసింది. ఇవాళ నేషనల్ ఫ్రంటులో భాగస్వామి అయిన డి.యం.కె. అధికారములోకి వచ్చిన తరువాత ఆ రాష్ట్రములో కూడా శాసన పరిషత్తు వుండాలని ప్రభుత్వమే అఫిషియల్ రెజులూషను పెట్టడం, దానిని ఆమోదించడం, భారత ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ రోజు చాలా మంది సభ్యులు చెప్పారు - కౌన్సిల్ పెడితే నాలుగు కోట్లు ఖర్చు అవుతుందని - దాని వల్ల యీ రాష్ట్రానికి ప్రయోజనము కలుగుతుంది తప్ప మరొకటి కాదు. ఖర్చు అంటే మనము బడ్జెటులో కొన్ని వేల కోట్లు వేసుకొని ఖర్చు పెడుతున్నాము. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఎన్ని కార్యక్రమాలు ఎట్లా చేస్తున్నారనేది సభ్యులందరికి తెలుసు. ప్రతి దానికి డబ్బును

కాలబద్ధంగా వేసుకొని వ్యవస్థలను సృష్టించలేము. ఎన్నో వ్యవస్థలు పెట్టాము, చట్టాలు పెట్టాము. ఆ వ్యవస్థలు అన్ని సరిగా పని చేశాయా? కొన్ని కోట్ల రూపాయలు నిరుపయోగము, కాలేదా అనేది ప్రతి ఒక్కరు ఆలోచించాలి డబ్బుతో కాలబద్ధ వేయడం ప్రామాణికంగా తీసుకోకూడదని నా అభిప్రాయం. ఒకటి మనవి చేస్తున్నాను. ఈ రోజు కౌన్సిల్‌లో నేరుగా ప్రతి ఒక్కరు దొడ్డి దారిన వచ్చే అవకాశం లేదు. చాలా మంది గ్రాడ్యుయేట్సు రిప్రజంటేటివ్స్ వుంటారు. ఎవరిని తమ రిప్రజంటేటివ్‌గా ఎన్నుకోవాలనేది గ్రాడ్యుయేట్సుకు క్షుణ్ణంగా తెలుసు. అలాగే లోకల్ బాడీస్ నుండి వస్తారు. నేరుగా ప్రభుత్వము వారిని దొడ్డి దారిన పిలువదు. ఎవరిని ఎన్నుకోవాలనేది ఆ సర్పంచులకు, తెలుసు. అలాగే టీచర్సు రిప్రజంటేటివ్స్ వుంటారు. అనేక కేడర్సువారు శాసన పరిషత్తులోకి వస్తారు గాబట్టి అందరు దొడ్డి దారిన వస్తారని చెప్పడం మంచిది కాదు. అయితే ప్రభుత్వము మాత్రము, కౌన్సిల్ ఏ వుద్దేశాలతో అయితే రాజ్యాంగములో పొందుపరచ బడిందో, ఆ ఆశయాలు వమ్ము గాకుండా ఏ మంచి వుద్దేశముతో నేషనల్ ఫ్రంటు మంత్రి వర్గములో మంచి శాస్త్రవేత్తలను తీసుకుందో, అదే సాంప్రదాయముతో మంచివ్యక్తులను, మేధావులను కౌన్సిల్‌లో నామినేట్ చేసుకొని తద్వారా రాష్ట్ర భవిష్యత్తును యినుమడింప జేయాలని ప్రభుత్వానికి సూచన చేస్తూ డెమొక్రటిక పీపుల్స్ ఫ్రంటు తరఫున యి రెజుల్యూషనుకు మద్దత్తు తెలుపుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

డాక్టర్ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):- అధ్యక్షా, శాసన సభా వ్యవహారాల మంత్రి రోశయ్యగారు శాసన పరిషత్తు పునరుద్ధరణకు పెట్టిన తీర్మానాన్ని, భారతీయ జనతా పార్టీ గతములో తీసుకున్న నిర్ణయం ప్రకారము సమర్థిస్తున్నాను. ఈ బిల్లును మేము ఒకరి సంతోషము కొరకో లేకపోతే ఒకరికి వ్యతిరేకంగనో సమర్థించడం లేదు. మా పార్టీ గతములో తీసుకున్న నిర్ణయం ప్రకారము సమర్థిస్తున్నాము. గతములో శాసన మండలి రెజూల్యూషనును కూడ వ్యతిరేకించాము. బై-కెమిరల్ లెజిస్లేచరు వుండాని మా పార్టీ భావించినందువల్ల యీ బిల్లును సమర్థిస్తున్నాము. ఒక పార్టీ సంతోషము కొరకు లేకపోతే ఒక పార్టీ విచారము కొరకు దీనిని సమర్థించడం లేదు. ఈ సందర్భంగా మేము కొన్ని సూచనలను యీ ప్రభుత్వమునకు చేయదలచుకున్నాము. ముఖ్యంగా కొద్ది రోజుల క్రితము మహారాష్ట్ర గవర్నరుగారు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. ఆ నిర్ణయాలు అన్ని పార్టీలకు విమర్శనాత్మకం అయినవి. ఆ రకమైనటువంటి నిర్ణయాలు కాకుండా, నామినేషను పద్ధతి అన్నప్పుడు శాస్త్రవేత్తలను, విజ్ఞానవంతులను లేకపోతే వారి వారి రంగాలలో ప్రవీణులైన వారిని నామినేట్ చేసే పద్ధతిని యీ ప్రభుత్వం ప్రవేశ పెట్టాలని, దీని విషయములో అనుమానాలకు, తావు లేకుండా, కామెంట్సుకు అవకాశం లేకుండా చూడాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. చాలా మంది యం.ఎల్.సి.లను, గతములో జిల్లా పరిషత్తుల డెజిల్యూషన్ విషయములో, పంచాయతీ సమితుల అవిశ్వాస తీర్మానాల విషయములో వినియోగించుకోవడం జరిగింది. అది మంచి పద్ధతి కాదు, అది దుష్ట సాంప్రదాయమని మనవి చేస్తున్నాను. దొడ్డి దారిన యం.ఎల్.సి.లను మళ్లీ పంచాయతీ మండలులలో, జిల్లా పరిషత్తుల్లో ప్రవేశపెట్టి వారి హక్కులను హరించి వారికి

యిబ్బంది కలగకుండా వుండేట్లు చూడాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా ఇప్పుడు 1. కొన్ని కానిస్టిట్యుయన్సీస్ చాలా విచిత్రంగా ఉన్నాయి. ముఖ్యంగా తెలంగాణా మ గ్రాడ్యుయేట్సు కానిస్టిట్యుయన్సీ. ఒక్కొక్క కానిస్టిట్యుయన్సీ పరిమితి 2 జిల్లాలు, 3 జిల్లాలు అయితే తెలంగాణా గ్రాడ్యుయేట్సు కానిస్టిట్యుయన్సీ – ఒక హైదరాబాద్ మినహా మొత్తం 8 జిల్లాలకు ఒక కానిస్టిట్యుయన్సీ ఉంది. ఈసారి మళ్ళీ కౌన్సిలు పునరుద్ధరణ చేసిన తరువాత దానిని రీఆర్గనైజు చేయడానికి ఈ ప్రభుత్వం ఆలోచించాలి. కొన్ని కానిస్టిట్యుయన్సీలలో డిస్పారిటీస్ ఉన్నాయి. ఆ డిస్పారిటీస్‌ను తొలగించుటకు ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. బై కెమెరెల్ లెజిస్లేచర్‌వల్ల గ్రాడుయేట్సు ప్రొబ్లమ్సు కాని టీచర్సు ప్రొబ్లమ్సు కాని లోకల్ బాడీస్ ప్రొబ్లమ్సు కాని పరిష్కారం అవుతాయని. రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. కనుక రాజ్యాంగంలో ఉన్న ఈ అవకాశాన్ని మనం కూడా వినియోగించుకోవాలని, మనకు కూడా ఆ అవకాశం ఉండేట్లు చూడాలని మా పార్టీ భావించడంవల్ల దీనిని సమర్థిస్తున్నాము. అధికార పార్టీవారికి నేను మరొకసారి మనవిచేస్తున్నాను. ఈ అవకాశాన్ని ఏ పరిస్థితులలోను దుర్వినియోగం చేసుకో వద్దని కోరుతున్నాను. రాజకీయాలకు, స్వార్థం కోసం వినియోగించుకోవడానకి ప్రయత్నం చేయవద్దని మనవిచేస్తూ. ఈ బిల్లును సమర్థిస్తూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందనములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. నరసయ్య (ఎల్లందు):– అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక శాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన ఈ బిల్లును ఇంతకుముందు గౌరవనీయులైన సభ్యులు కొంత మంది వ్యతిరేకిస్తూ కొంతమంది సమర్థిస్తూ మాట్లాడడంజరిగింది. దానిని సమర్థించాలా, వ్యతిరేకించాలా అనే విషయం వచ్చినప్పుడు ఇది ఒక తంతుగానే మేము భావిస్తున్నాము. రాజకీయ లబ్ధికోసం చేస్తున్నటువంటిదని మనవిచేస్తున్నాను. దానిని పురస్కరించుకొని ఆర్థిక భారం నెత్తిన పెట్టుకొనడం జరుగుతున్నది. అందుచేత దానిని ప్రభుత్వం పునరాలోచన చేయాలని గుర్తు చేస్తూ ఇటువంటి విషయాలను పూర్తిగా పరిశీలించకపోతే వచ్చే నష్టం కనిపించదు కాని మనలను గెలిపించిన అశేష ప్రజానీకంమీద ఆర్థిక భారాన్ని మోపినవారం అవుతాము. ఇప్పటికే గవర్నమెంటు ఆర్థికంగా చాలా లొసుగులలో ఉన్నది. ఈనాడు లోటు బడ్జెటు అనేది మనముందున్నటువంటి సమస్య. ఒక ప్రక్క ఈ లోటును పూర్తి చేయాలంటూ మరొక ప్రక్క దీనిని నెత్తిన పెట్టుకోవడమే అవుతుంది. కనుక ఈ కౌన్సిలు కోసం పునరాలోచన చేయడంకన్నా ఇంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వంవారు ఏ ఉద్దేశంతో అయితే రద్దు చేసారో దానినే అనుసరిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఒక గవర్నమెంటు వచ్చి ఉన్నదానిని రద్దు చేయడం తరువాత మరొక గవర్నమెంటు వచ్చి దానిని పునరుద్ధరించడం అనేది చాలా విశేషమైనది. మండలాలు అనే వ్యవస్థ అయితే ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఏర్పాటు చేస్తే ఇప్పుడు ఈ గవర్నమెంటు వచ్చి వాటిని రద్దు చేయాలి, రద్దు చేసిన కౌన్సిలును పునరుద్ధరించాలి అని అంటున్నారు. దానితోబాటు నీటి తీరువా సమస్య ఒకటి, కరంటు రేట్లు పెంచడం గురించి ఒకటి ఉన్నాయి. అందుచేత అవి కూడా పున:పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవిచేస్తున్నాను. తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పాటు చేసినవాటిని రద్దు చేస్తున్నారు కనుక నీటితీరువా, కరంటు ఛార్జీలను కూడా ఈ ప్రభుత్వం తగ్గించవలసిన అవసరం ఉంది. ప్రజలమీద, రైతుల మీద పడే భారాన్ని – నీటితీరువా రద్దు చేయవచ్చు కదా. ఇటువంటి కీలకమైన అంశాలను

దృష్టిలో పెట్టుకొని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మనవి చేస్తున్నాను. ఈనాడు మంత్రిగారు ప్రవేశపెట్టిన కౌన్సిలు పునరుద్ధరణ తీర్మానాన్ని మేము వ్యతిరేకిస్తూ, తమరు ఇచ్చిన అవకాశానికి అభినందనములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- అధ్యక్షా, గత తెలుగుదేశం ప్రభుత్వం ఈ కౌన్సిలు వ్యవస్థ ఇప్పుడు మారిన పరిస్థితులలో – చాలామంది చదువుకున్న వారు అసెంబ్లీ సభ్యులుగా ఎన్నికవుతున్నారు – అందుచేత అవసరం లేదనే ఉద్దేశంతో దానిని రద్దు చేయడం జరిగింది. ఈనాడు కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వారు దానిని పునరుద్ధరించాలని చేసే చర్య తిరోగమన చర్య అని మనవిచేస్తున్నాను. రాజ్యాంగం ఏర్పాటు చేసేప్పుడే అప్పుడున్నటువంటి మేధావులే రాష్ట్రాలకు అప్షను ఇచ్చారు. అవసరం అయితే పెట్టుకోవచ్చు అవసరం లేకపోతే తీసివేయవచ్చునని రాజ్యాంగంలో అప్షను ఇవ్వడం జరిగింది. ఆ రోజున వారు అవసరం అనుకుంటే రాజ్యసభ ఎలాగ పెట్టారో అదేవిధంగా కౌన్సిలు కూడా ఉంచుకోవాలనే నిబంధన పెట్టేవారు. అప్పుడు మేధావులు వస్తారో రారోననే కొంత అనుమానం ఉంది కనుక కౌన్సిలు ఉంటే అక్కడ మేధావులు ఉంటారు, అసెంబ్లీలో పాస్‌చేసే బిల్సు చెకప్ చేస్తారు, కొంతవరకు ఏమైనా లోటుపాట్లు ఉంటే సరిచేస్తారనే ఉద్దేశంతో ఆనాడు ఆవిధంగా వారు చేసారు. ఇప్పుడు ఎంతో చదువు కున్నవారు – డాక్టరేట్లు, ఇంజనీర్లు, డాక్టర్సు – ఎంతోమంది అసెంబ్లీకి ఎన్నిక అవుతున్నారు. ఈ రోజున భారతదేశంలో 24 రాష్ట్రాలు ఉంటే 6,7 రాష్ట్రాలలో ఈకౌన్సిలు ఏర్పడింది. మొన్న మహారాష్ట్రలో నామినేట్ చేస్తే – ఆ నామినేట్ చేయబడిన వ్యక్తులు రాజకీయ వ్యక్తులని కోర్టుకు వెళితే హైకోర్టు ఆ ప్రభుత్వం మీద స్ట్రిక్చర్సు ఇవ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని, దివాళా తీసిందని చెబుతూ ఈ రోజున కౌన్సిలు పునరుద్ధరణ కోసం తీర్మానం ప్రవేశపెట్టారు. దానికి దాదాపు కోటి రూపాయల ఖర్చు అవుతుంది. 294 మంది ఉండే ఈ సభకు దాదాపుగా 3 కోట్ల 80 లక్షల రూపాయలు అవుతున్నది. ఈ రోజున 96 మందితో కౌన్సిలు ఏర్పాటు అయితే కోటి రూపాయలకు పైగా ఖర్చు అవుతుంది. ఈ కోటి రూపాయలు ఉంటే కొన్ని గ్రామాలకు మంచినీటి సమస్య తీర్చడానికి వీలౌతుంది. ఈ కౌన్సిలు ఏర్పాటుకు అదనంగా ఖర్చు అవుతుంది. పైగా డూప్లికేషన్ ఆఫ్ వర్కు అవుతుంది. మంత్రులు ఇక్కడ జవాబు చెప్పడం, అక్కడ జవాబు చెప్పడం, అక్కడ బిల్సు పాస్ చేయించుకొనడం, ఇక్కడ పాస్ చేయించుకొనడం జరగాలి. ఇది మంత్రులకు కూడా భారం అవుతుంది. వారి సమయం వృధా చేయవలసి వస్తుందని కూడా మనవిచేస్తున్నాను. ఈ రోజున ఇక్కడ మనం బిల్సు పాస్‌చేసి పంపిస్తే గవర్నరు బిల్సు త్రొక్కి పెట్టడం జరిగింది. అక్కడ గవర్నరు చెక్‌అప్ చేస్తున్నారు ఆ బిల్సుమీద సంతకాలు పెట్టకుండా ఉంటున్నారు. ఇప్పుడు ఈ కౌన్సిలు ఏర్పాటు అయితే అసెంబ్లీ పాస్ చేసిన బిల్సు అక్కడకు పోవడం, వారు డిలే చేయడం, అర్జంటుగా [illegible] కావాలని అన్నా వీలుపడదు, చట్టాలు చేయాలని అన్నా వీలుపడదు, ప్రజలు ఇబ్బందులు [illegible] వస్తుందని మనవిచేస్తున్నాను. నేను ఒక విషయం సభాముఖంగా తెలియజేస్తున్నాను. రాజకీయ పునరావాసం కోసం, పదవులు లేనివారికి పదవులు కల్పించడం కోసం, ఎవరైతే ఎన్నికలలో ఓడిపోయారో వారిని బ్యాక్‌డోర్ మెథడ్సులో తీసుకొని రావడానికి ఇది ఉద్దేశింపబడింది. ఈరోజున కాంగ్రెస్ పార్టీలో

యువకులు శాసనసభ్యులుగా వచ్చారు. వారు మంత్రులు కావలసినవారు. వారు కౌన్సిలు రావడంవల్ల ఆ అవకాశం కోల్పోతున్నారు. కౌన్సిలుద్వారా బ్యాక్ డోర్ మెతడ్సులో వచ్చే వ్యక్తులు మంత్రులై ఇక్కడ ఎన్నుకోబడిన శాసనసభ్యులకు, ప్రజలద్వారా నేరుగా వచ్చిన శాసనసభ్యులకు, కష్టపడి గెలిచి వచ్చిన వారికి ఆ అవకాశాలు పోవడానికి వీలుపడుతుంది. కౌన్సిలు వస్తే కౌన్సిలునుంచి కూడా మంత్రులు రావడానికి అవకాశం ఉంటుంది కనుక ప్రజల ఇబ్బందులు తెలియని వ్యక్తులు మంత్రులై కూర్చుంటారు. వారికి ప్రజలయొక్క కష్టసుఖాలు తెలియవు. ఇది మంచి పద్ధతి కాదని కాంగ్రెస్ మిత్రులు యోచన చేసుకోవాలి. వారిలో కూడా కొంతవరకు అసంతృప్తి ఉన్నట్లు పత్రికలలో వచ్చింది. కౌన్సిలు రావడంవల్ల కొంతమంది ఛాన్సెస్ తీసివేయబడుతుంది కనుక ఆ విషయం ఆ పార్టీవారు గ్రహించుకోవలసిన అవసరం ఉంది. కౌన్సిలు అనేది ఈ రోజు భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో – ఒక్కొక్క రాష్ట్రంలో తొలగించుకొంటూ వస్తున్నారు. అటువంటప్పుడు మన రాష్ట్రంలో మనం పెట్టుకోవాలనడం దురదృష్టకరమైన విషయం. కౌన్సిలు ఏర్పాటును రాజకీయ పునరావాసం కోసం ఏర్పాటుచేసే ఒక సంస్థగా మేము కూడా భావిస్తున్నాము. దీనివల్ల ప్రజలకు మేలు జరుగుతుంది, వారు ప్రజలను ఉద్ధరిస్తారు అని మాపార్టీ బావించడంలేదు. మేము కౌన్సిలును రద్దు చేసినప్పటి సంగతి మీకు తెలుసు. ఆ కాంగ్రెస్ పక్షంలో ఉండే మిత్రులు దీనిని సెకండు చేసారు. కౌన్సిలు వద్దు అని చెప్పారు, వద్దు అని స్టేటుమెంట్సు ఇచ్చారు. కౌన్సిలు వద్దు అని సభాముఖంగా ప్రసంగాలు చేసిన వ్యక్తులు కూడా ఈ రోజు అక్కడ మంత్రులుగా ఉన్నారు. దీనిని వద్దు అని చెప్పి ఆ రోజున ఓటు చేసినవారు అక్కడ ఈనాడు ఎన్నిక అయినారు. వారు పెట్టుకోవాలని అంటే పెట్టుకోవచ్చు. కాని దానివల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని స్పష్టంగా తెలిసిన విషయం అది. కౌన్సిలు లేనంత మాత్రాన ఇక్కడ బిల్సు మొదలైనవి హారీబరీగా చేసుకోవడం లేదు, అన్ని విషయాలు క్షుణ్ణంగా చర్చించుకొంటున్నాము, బిల్సు మీద సుదీర్ఘమైన చర్చలు చేస్తున్నాము. కనుక ఈ పరిస్థితులలో కౌన్సిలు అవసరం లేదని మా పార్టీ అభిప్రాయం. ఈ ఉద్దేశంతోనే మేము మొదటినుంచి దీని విషయంలో వ్యతిరేకిస్తున్నామని చెబుతూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు శుభసంగనలు చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

-

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب - آج ہمارے عزت مآب شری کے - روشیا صاحب وزیر فینانس نے کونسل کو قائم کرنے کے تعلق سے جو بل پیش کیا ہے میں اسکی تائید کرتا ہوں - یہاں پر مختلف لوگ مختلف رائے رکھتے ہیں - ہم نے جب تلگو دیشم حکومت نے کونسل کو تحلیل کرنے کیلئے ایک بل لائی تھی اس وقت انکی تائید کی تھی - اس وقت این - ٹی راما راؤ صاحب نے بہت ہی بلند بانگ دعوے کئے تھے کہ یہ ایک سفید ہاتھی ہے - ہم نے دیکھا کہ گذشتہ ۷ سال سے ریاست میں کوئی ترقی نہیں ہوئی ہے - کانسٹیٹیوشن آف انڈیا کے تحت ہم کو آزادی دیگئی ہے کہ ایوان بالا بنائیں یا نہ بنائیں - اس رولس کے تحت ایوان بالا بنایا گیا تھا - نیشنل کانفرنس کو چاہئے کہ وہ استعفیٰ دیں کیونکہ خود مسٹر اوپیندرا صاحب کو منسٹر بنایا گیا ہے جو راجیہ سبھا کے ممبر ہیں - پھر یہ کہتے ہیں کہ یہ ایک سیاسی بیروزگاروں کو روزگار دلانے کا ذریعہ ہے - اس بل پر نیشنل کانفرنس کو پھر ایک بار غور کرنا چاہئے - ہمارے روشیا صاحب نے جو بل پیش کیا ہے میں اور میری پارٹی اسکی تائید کرتی ہے -

శ్రీ ఎ. ధర్మారావు (వేమూరు):- అధ్యక్షా, లెజిస్లేచర్ మినిస్టరుగారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. మోడ్రన్ డెమొక్రటిక్ యినిస్టిట్యూషన్స్‌కు పుట్టినిల్లు అయినటువంటి బ్రిటన్‌లో బైకేమరల్ లెజిస్లేషన్ అన్నది యీ నాటికీ వర్ధిల్లు తోంది. ఇంగ్లండు మన రాష్ట్రం కంటే పెద్దది కాదు. అటువంటి చోట కూడా యీ బైకేమరల్ లెజిస్లేచర్ పద్ధతి యిప్పటికీ ఆదర్శంగా ఉంది. భారతదేశంలో కూడా రాజ్యాంగంలో కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ అని అనగా రాజ్యసభ మరియు లోకసభ అని యీ రెండూ మొదటి నుంచి ఉంటూనే ఉన్నాయి. భారతదేశంలో యీ రెండూ ఉండవలసిన అవసరం ఉంది. ఈ రెండు సభలు ఉండవలసిన అవసరం ఉందని గుర్తించి ఆనాడు కానిస్టిట్యుంట్ అసెంబ్లీలో మేధావులు, త్యాగధనులు అయినటువంటి పెద్దలు దీనిని యిన్‌కార్పొరేట్ చేయడం జరిగింది; కాకపోతే చిన్న చిన్న రాష్ట్రాలుగా యేర్పడే పరిస్థితి ఉన్నప్పుడు వాటికి అవసరం లేదని, భావిస్తే వాటిని తీసివేయడానికి అవకాశం యిచ్చినది. కాని హెచ్చు రాష్ట్రాలకు అవసరం ఉంటుందనే ఉద్దేశ్యంతో దీనిని రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. దేశములో 3,4 పెద్ద రాష్ట్రాలలో మన రాష్ట్రం ఒకటి. ఇంత పెద్ద రాష్ట్రానికి రెండు సభలు ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని భావిస్తున్నాను. ఈ రెండు సభలు ఉండడం వల్ల ఆర్థికంగా చాలా భారం పడుతుందని యిప్పుడు మనము దివాళా స్థితిలో ఉన్నామని ప్రతిపక్షంలో ఉన్నవారే చెబుతున్నారు. వారు ఒక వాస్తవం ఒప్పుకున్నందుకు సంతోషంగా ఉంది. మన రాష్ట్రం దివాళా స్థితిలో వున్నదని కనుక యీ లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను పునరుద్ధరించకూడదని వారు వాదిస్తున్నారు. ఈ వాదన పెన్నీవైజ్ పౌండ్ ఫూలిష్‌గా ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. ఎందుచేతనంటే రూ.5000 కోట్లు నుండి రూ.6000 కోట్ల వరకు సంవత్సరానికి బడ్జెటు ఉన్నటువంటి యింతపెద్ద రాష్ట్రానికి సంవత్సరానికి రూ.1 కోటి ఖర్చు అవుతుందని లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉండడం యీ భారం రాష్ట్రం మోయలేనటువంటి భారం అవుతుందని చెప్పడం హాస్యాస్పదం అని మనవి చేస్తున్నాను. ఈ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఖర్చు బుద్ధ విగ్రహాన్ని ట్రాన్స్‌పోర్టుకు ఖర్చు పెట్టినంత కాదు. ఈ 5,6 సంవత్సరముల నుంచి వృధా చేసిన సొమ్ముమీద ఒకనెల వడ్డీ యంత లేదు యీ ఖర్చు. ఒక రోజు అడ్వర్‌టైజ్‌మెంటుకు పెట్టిన ఖర్చు యీ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఖర్చుకు సరిపోతుంది. ఆ విధంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది. ఈనాడు ఆర్థికంగా భారం అవుతుంది కౌన్సిల్ అవసరం లేదని అనడం హాస్యాస్పదం.

(యింటరప్షన్స్)

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎసెంబ్లీకి పోటీగా యేర్పడుతుందని, కాంపిటేటివ్‌గా ఉంటుందని, రాజకీయ వివాదాలు వస్తాయని అంటున్నారు. అది కాంపిటేటివ్ కాదు. లెజిస్లేటివ్ కౌన్సిల్ యీ సభకు సప్లిమెంటరీగా ఉంటుంది, ఉపయుక్తంగా ఉంటుంది. కనుక కౌన్సిల్ అవసరం అని భావిస్తున్నాను. మరో మాట అన్నారు. కాంగ్రెసు సభ్యులలోనే కౌన్సిల్ ఏర్పాటు పట్ల అయిష్టంగా ఉన్నారని, దీనిని వ్యతిరేకిస్తున్నారని అంటున్నారు. తెలుగు దేశంలో కొంతమంది అసంతృప్తితో ఉండి దీనిని వ్యతిరేకిస్తున్నారేమో కాని కాంగ్రెసు పార్టీలో మాత్రం అట్లా అసంతృప్తితో ఉండి, వ్యతిరేకించే వారు లేరు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను పునరుద్ధరించాలని అందరము కోరుకుంటున్నాము. మాజీ మంత్రులు

అయినటువంటి ముద్దుకృష్ణమనాయుడుగారు మరొక మాట సెలవిచ్చినారు. ఆనాడు లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను వద్దు అని కోరినవారే యీనాడు మంత్రులుగా ఉండి అది కావాలని కోరుతున్నారని దానిని బట్టి ఆ పార్టీ యొక్క సంస్కృతి తెలుస్తోందని అన్నారు. యినుప కర్టెన్స్ మధ్యన ఉంచి బలవంతంగా వీరి చేత ఎట్లా వ్యవహారం చేయించినారో, రాజకీయ ఆత్మహత్యలకు పాల్పడి ఆ పార్టీ వదిలి ఎట్లా వచ్చినారో, బలవంతంగా వారి చేత ఎట్లా తీర్మానం చేయించినారో దీనిని బట్టి తెలుస్తోంది. ఆనాటి సభ్యులు బయటకు వచ్చిన వారు యీనాడు మంత్రులుగా ఉండి వారి అభిప్రాయాన్ని యీ కౌన్సిల్ తీర్మానానికి అనుకూలంగా వ్యక్తం చేస్తున్నారని అటువంటి వారిని అభినందించాలి తప్ప విమర్శించ కూడదు. ఇది రాష్ట్ర ప్రజల శ్రేయస్సు రీత్యా దీనిని ఆలోచించాలి కాని వ్యక్తిగతంగా, రాజకీయంగా లబ్ధి కలుగుతుందా లేదా అనే దృష్టితో ఆలోచించకూడదు. వారు యింకొక మాట ప్రస్తావించినారు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను రాజకీయంగా పునరావాసానికి దుర్వినియోగం చేస్తున్నారని, ఓడిపోయిన వారిని తిరిగి పదవులలోకి తీసుకోవడానికి ఉప యోగిస్తున్నారనే వాదన ఉంది. గత 40 సంవత్సరాలుగా కర్నూలులో ఉన్న కొద్ది రోజులు తప్ప మద్రాసులో ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ యేర్పడినప్పటి నుంచి కూడా బైకెమరల్ లెజిస్లేషన్ ఉంది. కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నంతవరకు దీనిని యెప్పుడూ దుర్వినియోగం చేయలేదు. మేధావులు, పెద్దలకు దీనిలో అవకాశం కల్పించి సద్వినియోగం చేసింది తప్ప దుర్వినియోగం జరగలేదు. కాని దుర్వినియోగం అని, దీనికి వ్యతిరేకులమని చెప్పేటటు వంటి యీనాటి ప్రతిపక్ష సభ్యులు, ఆనాడు ఉపేంద్రగారు అసెంబ్లీ ఎన్నికలలో హైదరాబాదు సిటీలోనే ఓడిపోతే, ఆ ఓడిపోయిన పెద్ద మనిషిని వెంటనే రాజ్య సభకు సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈ అవకాశాన్ని దుర్వినియోగం చేసింది వారే తప్ప కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ అంత నగ్నంగా దుర్వినియోగం చేయలేదని, అంత పొరబాటు కాంగ్రెసు పార్టీ చేయలేదని మనవిచేస్తున్నాను.

(యింటరప్షన్స్)

Mr. Speaker:- Mr. Dharma Rao, please confine to the subject. Do not take the names of those who are not present in this House.

శ్రీ ఎ. ధర్మారావు:- మన రాష్ట్రంలోనే కాదు తమిళనాడు ప్రభుత్వం కూడా గతంలో రద్దు చేసి, తిరిగి కౌన్సిల్‌ను పునరుద్ధరించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన విషయం మనందరకూ తెలిసిన విషయమే. ఈనాడు తమిళనాడు ప్రభుత్వం నేషనల్ ఫ్రంటులో ఒక భాగమేనని మనందరికీ తెలిసినదే. నేషనల్ ఫ్రంట్ అధ్యక్షులుగా ఉన్నటువంటి యీనాటి ప్రతిపక్ష నాయకులు మన రాష్ట్రం కంటే చిన్నదైన తమిళనాడులో తమ పార్టీ వారు అక్కడ కౌన్సిల్‌ను పునరుద్ధరించాలని కోరుతూ యిక్కడ దీనిని వ్యతిరేకించడం చాలా విచిత్రమైన వాదనగా కనపడుతోంది.

(యింటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ధర్మారావుగారూ, మీరు కౌన్సిల్ గురించి చెప్పండి. వేరే ఉదాహరణలు అవసరం లేదు. You confine to the subject as to how do

you justify the Council - whether you are supporting the Resolution or not - come to that point ... please confine.

శ్రీ ఎ ధర్మారావు:- గత 5 సంవత్సరముల నుంచి కౌన్సిల్‌ను రద్దు చేసి ఆదాచేసినాము అంటున్నారు. ఈ చేసిన ఆదా అతిస్వల్పం అన్నది తెలిసిన విషయమే. కాని లెజిస్లేటివ్ కౌన్సిల్ వల్ల నష్టం అనుకుంటే ప్రజా సమస్యలు ప్రతిబింబించకపోవడమే కాకుండా యీ సభలో పాస్ చేసినటువంటి బిల్లులు యెన్నో హైకోర్టులో, సుప్రీం కోర్టులో కొట్టివేయబడడం, ఆ బిల్లులు పనికిరానివిగా ఉండి ఆ బిల్లులను రద్దు చేయడం, రద్దు చేసిన బిల్లులు మరల యిక్కడ పాస్ చేసుకోవడానికి అవస్థలుపడడం అన్నది ఆలోచించాలి. ఒక బిల్లు శాసనం అయిన తర్వాత ఆ శాసనాన్ని, ముఖ్యంగా మండల ప్రజాపరిషత్తు, ఆమోదించిన చట్టాన్ని యీ సభ పాస్ చేసిన దీనిని ఆచరణలో పెట్టకముందే మరో సవరణ యీ సభలోనే కావలసి వచ్చింది. ఒక బిల్లు కాదు — అట్లాగు అనేక బిల్లులు పాసు చేసుకోవడం — మరల మరల సవరణలు తీసుకొని రావడం — ఆ విధంగా సంవత్సరానికి అర డజను సార్లు చేయడం ఈ విధంగా ప్రతి సంవత్సరము వారి పరిపాలనలో చేయడం జరిగింది. అవకతవక చట్టాలు తీసుకొని రావడం, ఉన్నటువంటి చట్టాల పట్ల గౌరవం పోవడం ఈ విధంగా అనేక దుస్సంఘటనలు వారి పరిపాలనలో జరిగినవి. కౌన్సిల్‌లో మేధావులు ఉంటారు, అనుభవజ్ఞులు ఉంటారు. ఎటువంటి అవరోధాలుండవు. అన్ని విషయాలు కూలంకషంగా చర్చించడానికి, సవివరంగా చర్చించ డానికి అవకాశం ఉంటుంది. సెలక్టు కమిటీలను చాలా నిర్లక్ష్యం చేస్తున్నాం. కాని వాటి వలన ఎంతో ఉపయోగం ఉంది. మొత్తం బిల్లును సభలో దీనిని చర్చించకుండా కొంత మంది సభ్యులతో సెలక్టు కమిటీ వేసినట్లయితే చాలా లోతుగా చర్చించి అందరి నిర్ణయాలు తీసుకోవడానికి వీలు ఉంటుంది. అదేవిధంగా తక్కువ సంఖ్యతో వుండే లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉంటే అన్ని విషయాలు కూలంకషంగా చర్చించడానికి అవకాశం ఉంటుంది. అందులో మేధావులు రావడానికి అవకాశం ఉంటుంది. రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ రాష్ట్ర స్థాయిను బట్టి రాష్ట్ర అవసరాలను బట్టి ఉంటుంది కాబట్టి దాని వలన ఉపయోగం ఉంటుంది కాబట్టి రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగపడే విధంగా చర్చించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దయచేసి అందరూ ఒప్పుకోవాలని కోరుతున్నాను. దీనిని రాజకీయంగా వ్యతిరేకించడం రాష్ట్రశ్రేయస్సుకు మంచిదికాదని మనవిచేస్తూ దీనిని బలపరుస్తూ శలవుతీసుకుంటున్నాను.

Mr. Speaker:- Each Party will get one chance. I cannot call the remaining names. It is either supporting or opposing the resolution. In between there is no line. Please co-operate. It is already 1.30 P.M.

శ్రీ పి నాగేశ్వరరావు:- ఒక నిముషం మాట్లాడడానికి అవకాశం యివ్వండి

మిస్టర్ స్పీకర్:- వీరల్‌రెడ్డిగారి పేరు ఉంది. అట్లాగ ప్రతి పార్టీలో రెండవ వారి పేరు ఉంది. 1-30 గంటలకు అయిపోవాలి...

శ్రీ పి నాగేశ్వరరావు — లేకపోతే రేపటికి పోస్టుపోను చేయండి.

Mr. Speaker:- My duty is to stick on to the decisions taken in the Business Advisory Committee, other-wise it will be a failure on the part of the Chair. విఠల్‌రెడ్డి గారూ తమరు కూర్చోండి. మీకు యిస్తే అందరికి మాట్లాడడానికి అవకాశం యివ్వాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- అసలు సాంప్రదాయం అపొజిషను నాయకులు ముగించాలి. యిదెక్కడ సాంప్రదాయం.

మిస్టర్ స్పీకర్:- తమరు సహకరించాలి. రెండవ పేరు తీసుకోవాలంటే -

Sri K. Vidyadhara Rao:- It has been the precedent in this House on any Bill or Resolution, the last Speaker is always from the Opposition. అది యిక్కడ తీసుకోవడం లేదు.

మిస్టర్ స్పీకర్:- తమరు కూర్చోండి. టైము ఉంటే చూద్దాం.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- ఎంతవరకు పొడిగించారు. ఎంతవరకు టైము పొడిగించారనే విషయం మీరు యిక్కడ స్పష్టం చేయాలి.

మిస్టర్ స్పీకర్:- రెండు గంటలు దాటి పోదు. 15 నిముషాలలో ముగించేసుకోవచ్చు ..... విఠల్‌రెడ్డిగారూ మీరు మాట్లాడండి .....

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, న్యూ కౌన్సిల్ క్రియేట్ చేస్తున్నందుకు మా పార్టీ సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నది. యిది తిరోగమన విధానం అని నేను మనవి చేస్తున్నాను. యిది ప్రజాస్వామ్య విరుద్ధం. కొత్త శాసనసభకు ఎన్నికైన తరువాత యిందులో ఎంతోమంది మేధావులు, అనుభవజ్ఞులు, యువకులు ఉన్నారో వారికి యిప్పుడు మంత్రిపదవులు యివ్వకుండా తరువాత కౌన్సిల్ ఏర్పాటు చేసిన తరువాత మంత్రి పదవులు యివ్వాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రభుత్వం ఉందని మా దగ్గర రహస్య సమాచారం ఉంది. దీనిని దొడ్డి దారి విధానం అంటారు. దానికే పరిమితం అవుతుందా? యిది జిల్లా పరిషత్తుల చైర్మన్లు, యం.పీ. లను ఎన్నుకోవడం వరకు జరుగుతుందా? కాంగ్రెసు పార్టీ అధికారములోనికి వచ్చిన తరువాత యీ దొడ్డి దారి పద్ధతి మొదలుపెట్టారు. యిది ఎక్కడికి వెళ్ళుతుందో అర్థము చేసుకోవలసిన అవసరం ఉంది. ప్రజల చేత ఎన్నుకోబడలేని వారు, ప్రజలు అనర్హులని తీర్పు చెప్పిన వారిని తిరిగి దొడ్డి దారిన కౌన్సిల్‌లోకి తీసుకొని రావడానికి దీనివలన అవకాశం కల్పిస్తున్నారు. యిది చాలా యిబ్బందికరమైన విధానం. ప్రజలు మిమ్ములను ఎన్నుకొన్నారు. ప్రజలు సక్రమంగా ఎన్నుకోవడం జరిగింది. మీకు మెజారిటీ ఉన్నది కదా అని మీ యిష్టము వచ్చినట్లు చేస్తామనే విధానం సరియైన, సక్రమమైన విధానం కాదని మనవి చేస్తున్నాను. యువకులను, మేధావులను ప్రక్కకు పెట్టి వారికి కావలసినటువంటి వారికి మంత్రిపదవులు యిచ్చినట్లయితే యిది వింత ఘర్షణకు దారి తీస్తుందని మనవి చేస్తున్నాను. ఈ పద్ధతి ఆర్థికంగా దెబ్బ తీసే పద్ధతి.

మన రాష్ట్రములో ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితులు గురించి ఆర్థిక శాఖామాత్యులు శ్వేత పత్రము యిచ్చారు. ఆ శ్వేత పత్రము చూసినట్లయితే ఆర్థిక యిబ్బందులు ఉన్నాయి. కౌన్సిల్ ఏర్పాటు చేస్తే మూడు, నాలుగు కోట్ల రూపాయలు కేటాయించవలసి వస్తుంది. యిప్పటికైనా మంత్రిగారు ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కౌన్సిలు ఏర్పాటు ప్రతిపాదన విరమించుకోవలసిందిగా కోరుతున్నాను. దీనివలన ఎటువంటి ఉపయోగం లేదని ఈ ప్రతిపాదనను విరమించుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు (తునీ):- అధ్యక్షా, తమరు నాకు లెజిస్లేటివ్ కౌన్సిల్ తీర్మానంపై మాట్లాడడానికి అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను 49 రోజుల కాంగ్రెసు పరిపాలనలో మొట్టమొదటిగా రాష్ట్ర ప్రజలకు ఎటువంటి యిబ్బంది లేకుండా, కన్ఫ్యూజను లేకుండా నిర్ధిష్టంగా - ఎంట్రీ టాక్సు మొదలైన విషయాలు ప్రక్కకు పెట్టి - ముందుగా కౌన్సిల్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను తీసుకొని రావడం అనేది మనం అందరం విచారించవలసిన విషయం. లేజిస్లేటివ్ కౌన్సిల్ గురించి అయ్యే ఖర్చే కాకుండా - దీని ఫంక్షను విషయంలో చూసినట్లయితే దానివలన ఏ విధమైన ఉపయోగం లేదని తెలిసినది. మన రాష్ట్ర శాసనసభకు ప్రతి సంవత్సరము 3 కోట్ల 38 లక్షల రూపాయలు 294 మంది శాసనసభ్యులు ఉన్న శాసనసభకు ఖర్చు అవుతూ ఉంటే - 90, 98 మంది సభ్యులు ఉండే కౌన్సిల్‌కు సంవత్సరానికి ఒక కోటి రూపాయలు ఖర్చు అవుతుంది. దీనికి ఖర్చు పెట్టడం వలన ఏవిధమైన ఉపయోగం లేదని, ఈ ఖర్చును నిరుద్యోగం నిర్మూలించడానికి ఉపయోగించినట్లయితే కొంతవరకు నిరుద్యోగ సమస్య తీరడానికి అవకాశం ఉంటుందని, ఆ విధంగా చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని మా పార్టీ యొక్క సూచన. మొట్టమొదటగా మా పార్టీ తరఫున ఈ తీర్మానాన్ని వ్యతిరేకించవలసి వస్తున్నదని చెప్పవలసి వస్తున్నది. లెజిస్లేటివ్ కౌన్సిల్ - సెకండు ఛాంబరు పెట్టాలా వద్దా అనేది ఒక సమస్య. రాజ్యాంగాన్ని తయారు చేసినప్పుడు అందులో ఉన్న మెంబర్లు దీని గురించి పరిశీలించడం జరిగింది. పరిశీలించిన తరువాత రాజ్యాంగంలో పొందుపరచాలా లేదా అన్నది స్పష్టంగా నిర్ధిష్టంగా చెప్పలేదు. ఆర్టికల్స్ 168, 169 తమరికి తెలిసినవే. దీనిలో ఆప్షను యిచ్చారు. ఎక్సపరిమెంట్ చేయాలన్నారు. స్టేట్ గవర్నమెంటుకు దీని వలన ఉపయోగం లేదు. దీని వలన శాసనాలు చేయడానికి కాని, డిబేట్స్ పెట్టి దానివలన ఉపయోగం పొందడానికి గాని ఉపయోగం ఉన్నట్లయితే చేయవచ్చు. కాని అటువంటిది ఏమీ లేదు. ఎబాలిషను చేయడానికి 169 ఆర్టికల్‌లో మార్పు చేశారు. రెండు కొటేషన్లు చెప్ప వలసిన అవసరం ఉంది.

"The provisional Constitution Committee decided that as a general rule there should be only a single chamber in all the States, however the Committee agreed that two chambers might be constituted in States where special circumstances exist."

అంటే మనం సెకండు ఛాంబరు పెట్టుకోవడానికి నిర్ధిష్టమైన సర్క్యుమస్టెన్సస్ ఏమిటి? లేకపోతే దీనివలన ఉపయోగంఏమిటి అనే విషయం మంత్రిగారు చెప్పవలసిన అవసరం ఉన్నా

వారు చెప్పలేదు. వారు చెప్పవలసిన అవసరం ఉంది. యింకో కొటేషన్ చెప్పవలసిన అవసరం ఉంది. డాక్టరు బాబాసాహేబ్ అంబేద్కర్ రాజ్యాంగం తయారు చేయడంలో చాలా నిపుణులు అని మన అందరికి తెలుసు. వారి అబ్జర్వేషన్ను ఈ సభ ముందుంచవలసిన బాధ్యత నా ముందు ఉంది. Dr. B.R. Ambedkar clarified in the Constituent Assembly:

"All that we are doing by this Constitution is to introduce the Second Chamber purely as an experimental measure. We have not, by the draft Constitution, given the Second Chamber a permanent place. We have not made it a permanent part of our Constitution."

దీనిని బట్టి అర్థమవుతున్నది.

Mr. Speaker:- Please conclude with that best quotation.

Sri Y. Ramakrishnadu:- I have got lot of information. దీనిని బట్టి లెజిస్లేటివ్ కౌన్సిల్ వలన ఉపయోగం ఉండదని రాజ్యాంగవేత్తలు ఉపన్యాసంగా చెప్పడం జరిగింది. ఆప్షన్ యిచ్చారు. ఎక్స్పరిమెంట్ చేయమని చెప్పారు. దీని వలన డబ్బు వృథా అవుతున్నదే కాని ఏవిధమైన ప్రతిఫలము లభించలేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మిగతా విషయాలలో చాలామంది సభ్యులు చెప్పారు. లెజిస్లేటివ్ ఫంక్షను విషయం తీసుకుంటే దీని వలన ఆర్టికల్స్ 196, 197, 198 మరియు 207 లలో లెజిస్లేటివ్ కౌన్సిల్ వలన వారికి ఏ విధమైన అధికారం లేదనేది చాలా స్పష్టముగా తెలిసినదే. లెజిస్లేటివ్ కౌన్సిల్లో తీసుకునే విషయాలు నాలుగు విషయాలు. మనీ బిల్స్ పాసు చేయడం, అదర్ బిల్స్ తీసుకోవడం, జనరల్ ఇష్యూస్ మీద చర్చ, తీర్మానాలు ఏమైనా చేసి ప్రభుత్వానికి రికమెండు చేయడం వరకే – ఇంప్లిమెంటు చేయడానికి వీరికి పవరులేదు. మనీ బిల్స్ లెజిస్లేటివ్ కౌన్సిల్లో ఇంట్రొడ్యూస్ చేయడానికి ఏవిధమైన అధికారం లేదనే విషయం రాజ్యాంగపరంగా చాలా స్పష్టంగా తెలిసిన విషయమే. మిగతా బిల్స్ ఆర్డినేట్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఏదైనా ఎప్పుడైనా బిల్లు ఇంప్లిమెంటు చేయడానికి కొంత డిలే చేయడానికి మాత్రమే అవకాశం ఉంటుంది. డిలే చేయడానికి తప్ప ఈ బిల్ను ఇంప్లిమెంటు చేయడానికి వీలులేదని చెప్పడానికి అధికారం లేదనే విషయం ఆ ఆర్టికల్స్ను తెలిసినదే. డిమాండ్సు మీద చర్చ చేయవచ్చు. అనేక ఇష్యూస్ మీద, పవరు మీద చర్చ చేయడానికి మాత్రమే పరిమితం అయి ఉంది. వీరు చర్చలు చేయడమే వరకే గాని ఇంప్లిమెంటు చేయడానికి వీలు లేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఫంక్షను విషయంలో చూసినట్లయితే లెజిస్లేటివ్ కౌన్సిల్కో సరియైన ఫంక్షను అవకాశంలేదనే విషయం రాజ్యాంగపరంగా ఇన్డైరక్ట్గా తెలిసినదే. సభ్యులు చెప్పినట్లుగా ఎవరు అయితే ఓడిపోతారో రాజకీయంగా వారికి ప్రతిఫలం చేకూర్చ డానికి ఈ కౌన్సిల్లో వారికి పునరావాసం కల్పించడానికి ఉపయోగపడుతుందే తప్ప మరెందుకు ఉపయోగం లేదని అర్థము అవుతున్నది. రాజ్యసభ గురించి సభ్యులు శ్రీ ఎ. ధర్మారావుగారు మాట్లాడుతూ యిందాక చెప్పారు. దానికి పవరు లేదని చెప్పడం

జరిగింది. దానికి పవరు ఇన్‌డైరక్ట్‌గా యివ్వడం జరిగింది. భారతదేశంలో ఒక పద్ధతి ప్రకారం ఎగువ సభ ఉన్నట్లు తెలుసు. హౌస్ ఆఫ్ లార్డ్స్ విషయం మనకు తెలుసు. ఆ వ్యవస్థకు ప్రివిలేజెస్ ఉన్నాయి. ఎగువ సభ ఆ విధంగా వచ్చినదే. ఏదైనా రాజ్యసభలోను, లోక్‌సభలోను కాన్‌ఫ్లిక్ట్ వచ్చినట్లయితే ప్రెసిడెంట్ జాయంట్ సెషను కన్‌వెన్ చేసి ఫైనల్‌గా ఓటింగు పెట్టి పాసు చేసుకోవడం జరుగుతుంది. కౌన్సిల్‌లోను, అసెంబ్లీలోను అటువంటి పద్ధతి లేదు. ఏదైనా బిల్లును కౌన్సిల్ 5,6 మాసాలు ఇంప్లిమెంటు చేయకుండా డిలే చేయగలుగుతుందే కాని ఆఖరికి అసెంబ్లీ చెప్పినదే ఫైనల్‌గా తీసుకోవడం జరుగుతుంది. గవర్నమెంటు మెజారిటీ ప్రకారం జరుగుతుంది. కౌన్సిల్ కంపొజిషను విషయంలో పవరు మిస్‌యూజ్ చేయడానికి అవకాశం ఉంది. కంపొజిషను విషయం తీసుకున్నట్లయితే కొంత మందిని డైరెక్టు ఎలక్షనులో ద్వారా వారికి ఎన్నిక జరుగుతుంది. కొంతమంది ఇన్‌డైరక్టు ఎలక్షన్సు ద్వారా ఎన్నుకోబడతారు. కొన్ని గవర్నరు నామినేషన్సు పద్ధతి మీద ఎన్నుకొంటారు. డైరక్టు ఎలక్షనులో టీచరు, గ్రాడ్యుయేట్ కానిస్టిట్యూయన్సీల నుంచి డైరెక్టుగా ఎన్నుకుంటాము. లోకల్ బాడీస్, అసెంబ్లీ నుంచి కొంతమందిని ఇన్‌డైరక్ట్‌గా ఎన్నుకుంటాము. కొంతమందిని గవర్నమెంటు రికమెండు చేస్తే గవర్నరు నామినేట్ చేస్తారు. గవర్నరు నామినేట్ చేయడం కొన్ని స్పెంటిఫిక్‌గా యివ్వడం జరుగుతుంది. సైన్సు నుంచి, లిటరేచరు నుంచి, కొఆపరేటివ్ నుంచి అనుభవము ఉన్న వారిని నామినేట్ చేయాలి. పాత చరిత్ర చూసినట్లయితే ఆ విధంగా జరగకుండా ఏ పార్టీ అయితే అధికారంలో ఉందో ఆ పార్టీ మనష్యులను నియమించడం జరిగింది. అందుచేత మా పార్టీ వ్యతిరేకిస్తున్నది. నిన్న కాక మొన్న మహారాష్ట్రలో కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం మీద హైకోర్టు కొన్ని స్ట్రిక్చెస్ పాసు చేసిన సందర్భం ఉంది .....

Mr. Speaker:- It will not go on record. Court judgment cannot be discussed here. Please conclude.

Sri Y. Ramakrishnudu:- With this I want to conclude my speach by not supporting the Resolution brought forward by the Government.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇది చాలా చిన్న తీర్మానం అయినప్పటికీ కూడా చాలా మంది పెద్దలు చాలా అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, నేను పెద్ద వివరాలలోనికి రాజ్యాంగ సూత్రాలలోనికి పోయి ఈ ఉభయ సభల అవసరం ఏమిటి అనేటటువంటి చాదనకు పోయి చెప్పవలసిన అవసరం లేదు. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు చాలా క్లుప్తముగా రెండు మాటలలో మాట్లాడితె సరిపోతుందని అనుకుంటున్నాను. 1985 సెప్టెంబరు చివర వరకు కూడ ఈ రాష్ట్రంలో ఉభయ సభలు పని చేస్తూ వచ్చాయి. అప్పర్ హౌసులో ఉండే అవకాశము కలిగినటువంటి వారిలో నేను కూడా ఒకడిని నాకు తోడుగా ఇద్దరు మిత్రులు నాగేశ్వరరావుగారు, శివరామ రాజుగారు అనే మరొక గౌరవ సభ్యులు కూడ ఉన్నారు. ఇంకా కొందరు కూడ ఉన్నారు.

(ఇంటరప్షన్సు)

అధ్యక్షా, వాళ్లకు మంచి మాట చెప్పినా కూడ ఎలక్ట్రికల్ ఫేల్ అయితే నేనేమి చేసేది? వారు చాల అనుభవము గల వారని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- మీరు ఆ రాజుగారిని అక్కడ జాయిన్ చేసి ఇక్కడకు పంపినారు. పెద్ద హౌసులో .....

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, రెండు సభలు ఉన్నప్పుడు, తమకె కూడ మనవి చేస్తున్నాను. అధ్యక్షా, శాసన సభకంటే శాసన పరిషత్తు ఉన్నతమైనది అని నేను చెప్పడానికి సిద్ధముగా లేను గాని ఇక్కడ కొన్ని బిల్లు సమగ్రమైనటువంటి పరిశీలన జరిగిన తరువాత ఆమోదింపబడిన తరువాత కూడ మానవ సైజము, ఎక్కడైనా చిన్న పొరబాట్లు ఉండడానికి అస్కారం ఉంటుంది, ఇక్కడ నుంచి వచ్చినటువంటి బిల్లుని రెండు మూడు సందర్భాలలో అలాంటి సవరణలు చెప్పి మరల తిరిగి వెనక్కి పంపించినటువంటి సందర్భాలు ఉన్నాయి. పెద్దలు నాగేశ్వరరావుగారు, రాజుగారు వారికి అనుభవం ఉంది, అది కాదని చెప్పగలరేమో ఇప్పుడు శాసన పరిషత్తుని వ్యతిరేకించవచ్చు. అది వేరే విషయం గాని వాస్తవాలను మాత్రము ఎవరము కూడ కాదనలేము. అధ్యక్షా, అంతేకాకుండా శాసన పరిషత్తులో ఏయే కేటగిరీ నాకు ఉండాలి అని ఇక్కడ మాట్లాడిన గౌరవ సభ్యులు చాల సూచనలు చేశారు. వారి సూచనలకు వారికి ధన్యవాదాలు అర్పిస్తూ ఉన్నాను. కొద్ది కాలమే అయినా మీరు కూడ అధికారంలో ఉండి మీరు నామినేషన్సు వేశారు, మీ నామినేషన్సు ఏ బాపతో ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోండి. కాంగ్రెస్ వారు వేసిన నామినేషన్సు అన్నీ కూడ పొలిటికల్ రిహేబిలిటేషన్ అన్న మాట దయచేసి మీకు ఎవరూ కూడ కాదనలేదు అని మనవి చేస్తున్నాను. అంతేకాదు ప్రజాస్వామ్యంలో ఎన్నికలలో పోటీ చేస్తే ఓడిపోతే మరి ఎక్కడా పెట్టకూడదు అని చెబుతున్నారు. చాలా మంది పెద్దలు కూడ ఇప్పుడే గుర్తు చేశారు మొన్న భవిష్యత్తులో మీరు కూడ అలా అమలు చేయండి అనె మాట. ఇక్కడ శాసన సభకు పోటీ చేసినటువంటి ఒక గౌరవ మిత్రుడు చిత్తుచిత్తుగా ఓడిపోతే మూడు మాసాలు కూడ తిరగ కుండా మీరు రాజ్యసభలో సభ్యత్వం కలిగించినటువంటి సందర్భం తాత్కాలికంగా ఎవరైనా మరిచిపోవచ్చుగాని గుర్తు చేస్తే ఎలా మరిచిపోతారు అని మనవిచేస్తున్నాను. అందువల్ల అందరివైపున ఉన్నాయి. ఇది ఎవరో కాంగ్రెస్ వారు మాత్రమే ఇలాంటి పని చేశారు అనే మాట ఏమాత్రము కూడ సబబు కాదు. అంతేకాకుండా ముందు మేము ఈవేళ తీర్మానాన్ని తీసుకువచ్చే ముందు మేము నలుగురు కూర్చుని ఏదో ఆలోచించి తీసుకువచ్చిన తీర్మానం కాదు. మా పార్టీ అఖిల భారత రాజకీయ పార్టీ. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ రాష్ట్రములోనే కాకుండా మిగతా రాష్ట్రాలలో కూడ ఎన్నికల సందర్భంగా విడుదల చేసినటు వంటి ఎన్నికల ప్రణాళికలో మేము ఏ రాష్ట్రాలలో అధికారానికి వస్తే మేము ఆ రాష్ట్రాలలో అప్పర్ హౌసును పెడతాము అనే మాట ఇక్కడ చెప్పాము. తమిళనాడులో చెప్పాము, మిగిలినచోట కూడ చెప్పాము. ఈ రాష్ట్రాలలో ప్రజల ఆమోదంతో ప్రజలకు ఎన్నికల ప్రణాళికల ద్వారా మా కార్యక్రమం, మా ఆలోచన మేము ఇలాక్రియేట్ చేయబోతున్నాము అనే మాట చెప్పి ప్రజల ఆమోదం తీసుకున్న తరువాతనే ఈవేళ సభ ముందరికి వచ్చాము తప్ప గతంలో రద్దు చేసే సందర్భాలలో రద్దు చేస్తాము మేము అధికారంలోనికి వస్తే అని ఒక మాట కూడ వారు ఎన్నికల ప్రణాళికలో చెప్పకుండానే ప్రజలకు తెలియపరచకుండానే అధికారానికి వచ్చిన [illegible] చేశారు. అయినా కూడా మేము ప్రశ్నించలేదు. అది

మీ ఇష్టము. మీరు చేసుకునే పద్ధతి అది. మీరు ఏమి చేస్తున్నారో మేము కాదని అనడం లేదు. అధ్యక్షా, అప్పుడు కూడ చాలా మంది అనే వారు ఏమయ్యా మీ మూలంగా కౌన్సిల్ పోయింది అని. అది నాకు తెలిసి ఉంటే వారికి నేను చెప్పి ఉండే వాడిని, అయ్యా, నేను తప్పుకుంటాను కౌన్సిలుని మాత్రం రద్దు చేయకండి అని చెప్పి ఉండే వాడిని.

(ఇంటరప్షన్స్)

ఒక వ్యక్తి మీద కోపమా? అధ్యక్షా, ఒక వ్యక్తి మీద గాని లేకపోతే మరొక రకంగా గాని కోపముతోను లేకపోతే అనుగ్రహముతోను మనం నిర్ణయాలు చేయడం ఏ మాత్రము కూడ ఉచితము కాదు. మేము అలాంటి నిర్ణయం చేయడం లేదు. అధ్యక్షా, మా దగ్గర ఎవరో ఏదో రకముగా కౌన్సిలుకి వచ్చి మంత్రులు అయ్యారు ఏదో అయ్యారు అన్నారు. పాపము వారు ఇప్పుడు మా దగ్గర లేరు అధ్యక్షా. ఇప్పుడు వారే మోస్తున్నారు వారందరిని కూడ. వారి దగ్గరే ఉన్నారు. వారి కంపెనీలోనే ఉన్నారు. మా దగ్గర ఉంటే దుర్మార్గులు, దోషులు, పనికిరాని వారు. మీ దగ్గరికి వచ్చేప్పటికి తులసీ దళముతో నీళ్ళు చల్లితే తెల్లవారే సరికి పునీతులు అయిపోతారు. ఇది ఎక్కడి వాదనో నాకు అర్థము కావడం లేదు. అంతేకాకుండా మరొక మిత్రులు రెండు సభలు అక్కరలేదు ఒకటే చాలు అని చెబుతున్నారు. మరి జిల్లా పరిషత్తులలో ప్రజలచేత ఎన్నిక అయినటువంటి వారు ఉంటే వారిప్పైన జిల్లా సమీక్షా మండలులు అని పెట్టి వాటి అధికారాలు అన్నిటిని హరించి కాలి క్రింద వేసి రాసేస్తున్నారే అది ఏమి పద్ధతి. ఇది మంచిదేనా అని మీరు ఆలోచించారా ఎప్పుడైనా?

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- ఎంతో అనుభవం గల వ్యక్తి ఇంత అర్థము లేకుండా మాట్లాడుతున్నారు. అది వారి స్థాయికి తగినదేనా?

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, కొన్ని కొన్ని నిజాలు కటువుగానే ఉంటాయి.

శ్రీ ఎన్. యతిరాజారావు:- వారిని డిఫెండు చేసుకుంటూ చెప్పమనండి.

శ్రీ కె. రోశయ్య:- నేను ఎట్లా మాట్లాడాలో వారి దగ్గర నేర్చుకోనక్కరలేదు. నాకు కూడ ఏదో కొంత పరిజ్ఞానం ఉంది. అధ్యక్షా, ఒక మాట చెబుతున్నాను. మేము ఏమైనా కొన్ని సత్యాలు చెప్పే దానికి ప్రయత్నం చేస్తే కూడ ఇంత ఆగ్రహం కలిగితే ఎట్లా? మీకు మాట్లాడేప్పుడు ఏదో మట్టిలో బుర్ర అన్నారు, ఏదో గుజ్జు అన్నారు అన్ని అంటే నవ్వుతూ కూర్చున్నాను, గాని ఏమీ మాట్లాడలేదు. నేను పార్లమెంటరీ సాంప్రదాయాలకు విరుద్ధమైన ఒక్క మాట మాట్లాడితే నాది పొరబాటు. అట్లా మాట్లాడడం లేదు. వాస్తవాలు చెప్పే దానికి ప్రయత్నం చేస్తున్నాను. మరొక మాట కాదు. డబ్బు చాలా వ్యయం అవుతుంది అనే మాట కూడ చెబుతున్నారు._ నేను ఇది చివరి మాటగా చెప్పాలి అని అనుకున్నాను గాని మధ్యలోనే జవాబు చెప్పవలసిన అవసరం వచ్చింది అధ్యక్షా, లెజిస్లేటివ్ కౌన్సిల్ నిర్వహణ మీద, కొందరు మిత్రులు రు 4 కోట్లు ఖర్చు అవుతుంది అన్నారు ఇప్పుడే రికార్డులో ఉంది, మరి కొందరు మిత్రులు రెండుకోట్లు అన్నారు, ఒక మిత్రుడు

చాలా కన్నిడరేబుగా ఒక కోటి రూపాయలు ప్పైచిలుకు ఖర్చు అవుతుంది అన్నాడు, అన్నీ కూడ విన్నాము. అధ్యక్షా, నేను కౌన్సిలుకి శాసనసభకి సంబంధించినటువంటి, రికార్డులో ఉన్నటువంటి మాట నేను మనవిచేస్తాను. 1982-83 వ సంవత్సరములో నూతన ప్రభుత్వము ఈ రాష్ట్రములో ఏర్పడినటువంటి రోజులలో లెజిస్లేటివ్ కౌన్సిలు మీద ఖర్చు మొత్తం కూడ 20 లక్షల 66 వేల రూపాయలు మాత్రమే, దయచేసి ఒకసారి శాసనసభ పెద్దలు చూడమని కోరుతున్నాను. 1983-84 అధ్యక్షా, గతప్రభుత్వము అధికారములోనికి వచ్చిన తరువాత వారు ప్రవేశపెట్టినటువంటి పద్దుల క్రిందే శాసన పరిషత్తు నిర్వహణ కోసము ఏర్పాటు చేసిన డబ్బు 20 లక్షల 70 వేల రూపాయలు, అలాగే 1984-85వ సంవత్సరములో 22 లక్షల 20 వేల రూపాయలు. 1985-86లో అంటే 85 జూన్‌లో రద్దు అయిన కూడ బడ్జెట్ అంటే ఏన్యువల్ ఫైనాన్షియల్ ఇయర్ 1985-86 పూర్తి అయింది చివరి వరకు అంటే ఎంత ఖర్చు అవుతుంది అని అనుకున్నప్పుడు వారు ప్రొవైడు చేసినటు వంటి మొత్తము 32 లక్షల 5 వేల రూపాయలు. అంతేకాదు కౌన్సిలు రద్దు అయిపోయిన తరువాత కూడ నేను లెక్కలు జాగ్రత్తగా పరిశీలన చేశాను. ఖర్చులు పెరుగుతూ ఉన్నప్పటికి కూడ గౌరవనీయ సభ్యుల జీతభత్యాలు పెరుగుతూ ఉన్నప్పటికి కూడ డి.ఏ.లు పెరుగుతూ ఉన్నప్పటికి కూడ ఏ రకముగా ఎన్ని కోణాల నుంచి ఎందరు మేధావులు, ఆడిటర్ల చేత లెక్క వేయించినప్పటికి కౌన్సిలు నిర్వహణ కోసం ఇప్పుడు లెక్కల ప్రకారం చేసుకున్న రాబోయే 4, 5 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకున్న ఏ పరిస్థితిలో కూడ 50 లక్షలకు మించి ఖర్చు అయ్యేదానికి అస్కారము లేదు. ఇది ప్రభుత్వం దగ్గర ఉన్న లెక్కల ప్రకారం చెబుతున్న మాట. మాకు లెక్కలు అక్కరలేదు. కౌన్సిల్‌కు ఖర్చు కోటి రూపాయలు 2·00
అయింది, రెండు కోట్ల రూపాయలు అయినవి అంటే మేము చెప్పేది ఏమీ లేదు. ఇప్పుడు మ·
ప్రభుత్వంవద్ద డబ్బులేదని అంటున్నారు, యీ కౌన్సిల్ నిర్వహణకు డబ్బు ఎక్కడనుంచి తెస్తారని అంటున్నారు. ఈ రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతిని ప్రాధాన్యత గల కార్యక్రమాలకు డబ్బు కేటాయించలేకపోతున్నాము. అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని పదేపదే చెబుతూ వచ్చాము. అదే వైట్ పేపర్లో వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేసాము. డబ్బు కటకటగా ఉందంటే డబ్బు లేదని కాదు. కౌన్సిల్ నిర్వహణ కోసము డబ్బు ప్రొవైడ్ చేయలేనటువంటి దిక్కుమాలిన పరిస్థితిలో యీ రాష్ట్రప్రభుత్వం లేదనే మాట మనవిచేస్తున్నాను. అధ్యక్షా మనము పెడుతున్న ఖర్చులో యీ కౌన్సిల్ నిర్వహణకు డబ్బు ఏపాటిది? 40, 50 లక్షల రూపాయలు దుర్వినియోగము చేద్దామని కాదు. ఇది చిరకాలంగా చర్చిస్తున్న సమస్య. అంతిమ పరిష్కారం కుదరలేదు. ఈ కౌన్సిల్ ఏర్పాటు గురించి రెండు వాదనలు ఉన్నాయి. ఈ కౌన్సిల్‌ను కావాలనేవారు ఉన్నారు. తమిళనాడు ప్రభుత్వాన్ని తీసుకుంటే ఒకనాడు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉండినప్పుడు అన్నా డి.ఎం.కె. ప్రభుత్వం యీ కౌన్సిల్ మాకు అక్కరలేదు రద్దు చేస్తామని అన్నారు. ఈరోజు ఉన్న డి.ఎం.కె. ప్రభుత్వంవారు ఎన్నికల ప్రణాళికలో కూడా దీనిని పెట్టినారు. పెద్దలు గౌరవనీయులు ప్రతిపక్షనాయకులు కూడా వెళ్లి కరుణానిధిగారిని గెలిపించి దానికి ప్రయత్నం చేసి వచ్చారంటే పరోక్షంగా వారు కౌన్సిల్ కావాలని వారికి తెలియకుండానే మద్దతు ప్రకటించారన్నమాట. అఖిలభారత పార్టీకి ఒక పరపతి ఉంది. ఒక స్పష్టమైన భావం ఉంది. అట్లాగే ఆ పార్టీలో భాగమైన మా ప్రభుత్వం రాష్ట్రంలో కౌన్సిల్‌ను క్రియేట్ చేస్తున్నాము. ఈ రోజు భారత ప్రభుత్వంలో నేషనల్ ఫ్రంటు ఉంది. ఆ పార్టీయే

మాకు కౌన్సిలు అక్కరలేదు అంటే అది వేరే విషయం. మేము కూడా దానిని హర్షిస్తాము. అట్లాగే ఉంటే చెప్పమని కోరుతున్నాము. ఈ కౌన్సిల్ ఏర్పాటు విషయంలో ఒక రాష్ట్రానికి ఒక అభిప్రాయం, మరొక రాష్ట్రానికి ఒక అభిప్రాయం వేరువేరు అభిప్రాయాలు ఉన్నాయి. అందువల్ల దేశంలో భిన్నమైన అభిప్రాయాలు ఉండవచ్చును. ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పరిపాలనలో ఉన్నప్పుడు విపరీతంగా కార్పొరేషన్స్‌కు ఖర్చు అవుతోందని ఓడిపోయిన వారికి పునరావాసము కోసం యీ కార్పొరేషన్స్ పెట్టారని మమ్ములను విమర్శించారు. కాని యీ తెలుగుదేశం పరిపాలననుండి దిగినప్పుడు 39 కార్పొరేషన్స్ ఎక్కువ అని చెబుతూనే 78 కార్పొరేషన్స్‌ను చేసి పెట్టి వెళ్ళినారు. కాబట్టి అనుభవం రీత్యా ఆలోచించినప్పుడు వారు యీ కార్పొరేషన్స్ కావాలని చెప్పి ఎక్కువ చేసి ఉండవచ్చును.

(శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు నించి ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:- కాబట్టి ఖర్చు, ఖర్చు, ఖర్చు అనే భావంతో కాకుండా మనము దీని అవసరాన్ని గుర్తించి మీరు ఏదో సిద్ధాంత రీత్యావద్దని అనుకున్నా మీరు కూడా ఆ ఆలోచన మార్చుకొని యీ కౌన్సిల్‌ను ఏర్పాటుచేయడంలో మాతో సహకరించ వలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, యిప్పుడు కౌన్సిల్ పెట్టడంవల్ల ఖర్చు అవుతోందని అంటున్నారు. కాని ఇదివరకు తెలుగుదేశం ప్రభుత్వం హయాములో ముఖ్యమంత్రి పేషీ మీద, ముఖ్యమంత్రి వాహనాల మీద ఒక సంవత్సరం ఖర్చు పెట్టేది యిప్పుడు కౌన్సిల్‌కు, నిర్వహణకు సరిపోతుందని మనవిచేస్తున్నాను. కాబట్టి యీ కౌన్సిల్ పునరుద్ధరణకు సంబంధించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఇంతకుముందు ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారు కూడా వారి ఇంటి నిర్మాణాలకు చాలా ఖర్చు చేసారు.

(శ్రీ అశోకగజపతిరాజు, శ్రీ విద్యాధరరావు, శ్రీ చంద్రబాబునాయుడు, శ్రీ డి. శివరామ రాజుగారలు లేచి ఏదో మాట్లాడబోయారు)

మిస్టర్ స్పీకర్:- సభ్యులు అందరూ తమ తమ స్థానాలలో కూర్చోవలసిందిగా కోరుతున్నాను. నేను అనుమతి యివ్వని వారు మాట్లాడిన మాటలు రికార్డులలోనికి పోవు.

It will not go on record. Unless I permit, all this will not go in records. Please, Please. I have not permitted you. It will not go on record. Please resume your seats.

(Interruptions)

Please sit down. Please resume your seats. It will not go into records. Yes, now Sri Ashok Gajapathi Raju.

Sri P. Ashok Gajapathi Raju (Vijayanagaram):- Sir, this is nothing short of character assassination. If the Government wants let them place what all the Chief Ministers have

spent and what all the Minister have spent. Let them publish in a white paper and let us discuss all these. This is not the way. This is complete character assassination. From the time they came into power, the main aim is character assassination of one person, Mr. N.T. Rama Rao. This is the direction of the Ministers and this is the policy which is unbecoming of an elected Government. And these remarks should be expunged from the records of the House.

(Many members stoodup) (Interruptions)

Mr. Speaker:- Silence, please. Your names are not there. Members are requested to sit in their respective seats because the next item will be voting. Members sitting in other's seats, please go to their respective seats.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, we gave notice of a privilege motion.

Mr. Speaker:- After I retire from here, I will go and pass orders.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, you promised to pass orders by 12 O' clock.

Mr. Speaker:- I cannot function in two places. The notice was given at 8 O'clock in the office and from 9 O'clock I am here. I will look into that and pass appropriate orders. I will look into it. Now the question is .....

"That this Assembly resolves that the Legislative 2·10
Council may be created in the State of Andhra Pradesh and మ·
that necessary Legislation may be passed under clause (1) of Article 169 of the Constitution of India containing such provisions for the amendment of the Constitution as may be necessary to give effect to the provisions of the law and also such supplemental, incidental and consequential provisions as the Parliament may deem necessary."

(Pause)

Mr. Speaker:- I would announce the result of division.

The House divided thus

| AYES | NOES | NEUTRALS. |
|---|---|---|
| 195 | 80 | Nil. |

Now, 275 Members are present in the House, of whom 195 (one hundred and ninty-five) Members have voted in favour of the Resolution, and 80 (eighty) members have voted against the Resolution. There are no Neutrals.

Whereas, two-thirds of the Members present and voting is 184 (One hundred and eighty-four), therefore the Resolution is adopted by a majority of the total membership of the Assembly and by a majority of NOT less than two thirds of the Members present and voting."

The Resolution was adopted.

Now, the House stands adjourned to meet again tomorrow at 9.00 a.m.

(The House then adjourned at 2.36 p.m. to meet again at 9.00 a.m. on Tuesday, the 23rd January, 1990.)